11-2Pg1fBV.qxd:11-2Pg1fBV.qxd 1/1/02 9:26 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం  fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-2-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 11 పేజీలు: 12 వెల: 8.00

పార్లమెంటు ఉభయసభలు నిరవధిక వాయిదా 2లో

తిరుమలలో ఓ మఠం అక్రమ నిర్మాణాలపై విచారణ! 3లో




## సవాళ్లను ఛేదించి.. అభివృద్ధిని సాధించి..



### సాహస నిర్ణయాలతో సాగిన 17వ లోక్‌సభ

### 18వ లోక్‌సభలోనూ మరిన్ని కీలక నిర్ణయాలు

### బడ్జెట్ సమావేశాల చివరిరోజు ప్రధాని మోడీ ప్రసంగం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** పదేళ్లపాలనలో ఎన్నో సవాళ్లు ఎదురయినా ప్రజాభీష్టమైన పాలన అందించామని, గడచిన ఐదేళ్లలో అద్భుత ఫలితాలు సాధించామని కరోనా వంటి అనేక ఆటంకాలు వచ్చినా దేశంలో అభివృద్ధి మాత్రం ఆగలేదని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. 17వ లోక్‌సభ బడ్జెట్‌సమావేశాల చివరిరోజున మోడీ కీలక ఉపన్యాసం చేసారు. ట్రిపుల్ తలాక్, అధికరణం 370 రద్దు వంటి అతిపెద్ద సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోగలిగామని గుర్తుచేసారు. 17వ లోక్‌సభలో తమ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో సంస్కరించు, పనితనం పెంచు, పరివర్తనం చూపించు అన్న మూడు సూత్రాల ఆధారంగానే నడిచిందని అనేక సంస్కరణలు చేసామని, ఎన్నో గేమ్‌ఛేంజర్స్ వంటి నిర్ణయాలు అమలుచేసామని మోడీ అన్నారు. 17వ లోక్‌సభలో నేటితరం కోరుకున్నవన్నీ అమలుకు వచ్చాయని, భావితరం కూడా 17వ లోకసభ చరిత్రాత్మక నిర్ణయాలను విస్మరించబోదని అన్నారు. దేశం ఒక మార్పుదిశగా పయనిస్తోందని, ట్రిపుల్ తలాక్‌రద్దుతోపాటు 370వ అధికరణం రద్దు, ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ జి20 సదస్సు నిర్వహణ వంటివి చేపట్టి దేశప్రతిష్టను మరింతపెంచామని అన్నారు. డేటా పరిరక్షణ బిల్లు, ఉగ్రవాదం నిర్మూలనకు కఠిన చట్టాలు, బ్రిటిష్ కాలం నాటి కాలం చెల్లిన బూజుపట్టిన చట్టాలరద్దు, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటివి ఎన్నో సాధించుకోగలిగామని అన్నారు. అలాగే 17వ లోక్‌సభ కాలంలోనే కొత్తపార్లమెంటుభవనం నిర్మించుకున్నామని, పార్లమెంటు లైబ్రరీని ప్రజల >>2

## అసంఘటిత మహిళా శ్రామిక భద్రతకు ప్రాధాన్యం



### • వారి ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి • 36 నెలలలోపు చిన్నారులకు 'బాలామృతం' • యేటా రూ. 1861.11 కోట్లతో పౌష్టికాహారం: సిఎం జగన్

**విజయవాడ, ఫిబ్రవరి10. ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవసాయరంగం,.ఇతర అసంఘటిత కార్మిక రంగాల్లో పనిచేసే మహిళా శ్రామికుల ఆరోగ్యానికి, భద్రతకు.ఇతర ప్రయోజనాలనికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వారికి నిర్దేశిత కాలవ్యవధిలో అన్ని వైద్యపరీక్షల నిర్వహణతో పాటు,వ్యక్తిగత బీమా వంటి సదుపాయాలు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. శ్రామిక రంగాల్లో ఉండే మహిళలకు ఎటువంటి భద్రత కల్పిస్తున్నారనే అంశంపై నిరంతర పర్యవేక్షణ ఉంటుం దన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ,అర్బన్ ప్రాంత పేద వర్గాలకు చెందిన స్త్రీల్లో రక్తహీనత్తో పాటుగా సర్వేకల్ క్యాన్సర్ ఎక్కువగా కన్పిస్తోంది.ఈ ఆరోగ్యసమస్యలను నియంత్రణకు సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అన్ని విధాలుగా వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ అధికార యంత్రాంగం, కార్మికశాఖలు చర్యలు చేపట్టాయి. ఆరోగ్యశాఖ కీలకంగా పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. వ్యవసాయమహిళా కార్మికులు గర్భిణీలుగా ఉన్నప్పుడు వారికి ఆరోగ్యసంరక్షణ, ఇతరంశాలపై ఆరోగ్య కార్యకర్తలు,ఆశావర్కర్లు తగిన పరీక్షలు, మార్గనిర్దేశనంతో పాటు మందులు అందిస్తారు. ఐసిడిఎస్ నుంచి పౌష్టికాహారం అందుతుంది. వారికి మంచి కాన్పుతో పాటు ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టే విధంగా చర్యలు తీసుకుంటారు. వారిలో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా వున్న పౌష్టికాహారలోపాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది.వైద య్యఆరోగ్యశాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు అధికారులతో ఇంట్రాక్ట్ అవుతున్నారు. పిపి-1.,పిపి-2 ప్రారంభిస్తూ ఇంగ్లీష మీడియంలో గట్టి పునాదివేసే విధంగా అంగన్‌వాడీల్లో మార్పు తీసుకుని వచ్చామన్నారు.

వైఎస్సార్ సంపూర్ణపోషణ పథకం,వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ది అన్నారు. మొత్తంగా ఏటా రూ.1863.11కోట్లు వ్యయంతో పౌష్టికాహారం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రూ.500కోట్లు కూడా వ్యయం చేయలేదని పునరుద్ఘాటించారు. గతంలో బాలింతలు, చూలింతల విషయంలోగాని, నవజాత శిశువుల ఆరోగ్య విషయంలోగాని ఎటువంటి ప్రమాణాలు పాటించలేదన్నారు.ఆ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా బాలింతలు, చూలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. తమ ప్రభుత్వం పిల్లలకు,తల్లులకు పౌష్టికాహారాన్ని అందించడాన్ని కీలక లక్ష్యంగా తీసుకుందన్నారు. రక్తహీనత, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారాం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల పాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్‌ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36 లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 5.80 లక్షల >>2

## హామీల అమలులో జగన్ సర్కార్ విఫలం



శనివారం నాతవరం మండలం ములగపూడిలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

### ప్రత్యేక హోదాకోసం ఎంపిలు ఎందుకు రాజీనామా చేయరు?

### జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులకు మోసం: పిసిసి చీఫ్ షర్మిల

**నర్సీపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైఎస్సార్సీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని కాం గ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఘాటుగా విమర్శించారు. శనివారం నాతవరం మండలం ములగ పూడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన షర్మిల మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం ఎంపీలు ఎందుకు రాజీనామాలు చేయలేదని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా తీసుకురాకుండా ఐదేళ్లుగా రాష్ట్రంలోని 25 మంది ఎంపీలు గాడిదలు కాసారా అని మాట తప్పను... మడం తప్పను అంటూ అధికారంలోకి వచ్చిన మీరు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నాక ఇచ్చిన హామీని గాలి కొదిలేశారని విమర్శించారు. ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. మెగా డిఎస్సీ అని దగా డిఎస్సీ చేశారని ఆమె ఆరోపించారు. డిఎస్సీ నోటిఫికేషన్ రెండునెలల్లో ఎన్నికలు ఉండగా ఇప్పుడిస్తారాఅని ప్రశ్నించారు. మధ్యం అనేది లేకుండా చేసి ఓట్లు అడుగుతా అన్న జగన్మోహన్ రెడ్డి సర్కారీ మద్యం అమ్ముతుందన్నారు. వాళ్లు పెట్టిన రేటుకే మందు కొనాలి.. వాళ్లు బూమ్ బూమ్ అమ్మితే అదే కొనాలి... స్పెషల్ స్టేటస్ అమ్మితే అదే కొనాలి అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అమ్ముతున్న బ్రాండ్లు తాగి 25 శాతం మంది లివర్ చెడిపోయి చనిపోతున్నారన్నారు. నా పుట్టింటికి అన్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్‌లో అడుగు పెట్టానన్నారు. భూములు కబ్జా చేస్తున్నారని విమరి ్శంచారు. కాంగ్రెస్ పార్టీ రెండు సార్లు వైఎస్సార్ కు సీఎం పదవి ఇచ్చిందని గుర్తుచేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు బిజెపికి లొంగిపోయాయని ఎద్దేవా చేశారు. ఒక ఎంపీ, ఎమ్మెల్యే లేకపోయినా ఎపిలో బిజెపి రాజ్యం చలాయిస్తుందన్నారు. టిడిపి, వైఎస్సార్సీ పార్టీలతో బిజెపి ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుపుతుందన్నారు. చంద్రబాబు జగన్ బిజెపి కాళ్లు పట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

పోలవరం కావాలన్న, కాంగ్రెస్ గెలిపించాలన్నారు. ఇది మా రాజధాని అని చెప్పుకోవడానికి ఒక ఊరుఉందన్నారు. ఎన్నికల్లో పంచే డబ్బులు తీసుకోండి అది మీడబ్బే... కానీ రాష్ట్రభవిష్యత్తును కోరుకునే కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. మనం చేయి చేయి కలిపితే ఇదంతా సాధ్యం చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ కేంద్ర మంత్రులు జెడి సేలం, ఎం.పల్లంరాజు, అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్, పిసిసి రాష్ట్ర కార్యదర్శి రుత్తల శ్రీరామూర్తి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యాక్షులు మీసాల సుబ్బన్న, వేగి దివాకర్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పొత్తులపై ఇంకా ఆలోచిస్తున్నాం..

### దక్షిణాదిలో నిర్ణయాత్మక శక్తిగా మారిన బిజెపి: అమిత్‌షా

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపితో సహా దక్షిణాది రాష్ట్రాల్లో పొత్తులపై భారతీయ జనతపార్టీ ఒక అవగాహనకు రాలేదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా స్పష్టం చేసారు. ఆ రాష్ట్రాల్లో నమ్మదగిన విశ్వసనీయమైన మిత్రుల కోసం తమ పార్టీ ఎదురు చూస్తుందన్నారు.

ఆంధ్ర వంటి రాష్ట్రాలో ఇప్పుడు కొన్ని పార్టీలు తమతో పొత్తు కోరుతు న్నాయన్నారు.గత అనుభవాల దృష్ట్యా తమ పార్టీ ఆయా పార్టీలతో పొత్తు గురించి ఆలో చిస్తుందన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాది రాష్ట్రాల్లో అత్యధికంగా తమపార్టీ బలీయంగా ఉందని తెలిపారు. తాము ఈ రాష్ట్రాలో ఒంటరిగా >>2

## లేపాక్షి శిల్పకళ అద్భుతం.. అమోఘం!

### - సుప్రీం కోర్టు న్యాయమూర్తులు



లేపాక్షి ఆలయ విశిష్టతను తెలుసుకుంటున్న న్యాయమూర్తులు

**అనంతపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త బ్యూరో :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శిల్పకళ మహా అద్భుతం అని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు వెంకటనారాయణభట్టి, అసనుద్దీన్ అమానుల్లా పేర్కొన్నారు. శనివారం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అనంతపురం నగర సమీపంలోని లేపాక్షి దుర్గా ఆలయాన్ని వారు సందర్శించారు. లేపాక్షికి విచ్చేసిన సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు పర్యాటక గెస్ట్ హౌస్‌లో ఎస్పి మాధవరెడ్డితోపాటు పోలీసులు ఘనస్వాగతం పలికారు. ఆ తర్వాత ఆలయానికి విచ్చేసిన సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్‌కుమార్, రఘులు వారికి పూర్ణకుంభం స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని చవిత వినాయకుడు, అసంపూర్తి కళ్యాణమండపం, నాట్యమండపంలోని శిల్పాలు, తైల వర్ణ చిత్రాలు చరిత్ర వేలాడే స్తంభం గర్భగుడిలోని ఉత్తమ జాతి పురుషుడు, స్త్రీచరిత్రను తెలుసుకున్నారు. అనంతరం >>2



శనివారం కావలి జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో దెబ్బతిన్న ట్రావెల్స్ బస్సు

## కావలి జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

### రెండు లారీలు నుజ్జునుజ్జు

### ఓ ట్రావెల్ బస్సు ధ్వంసం

### ఏడుగురు మృతి, 30 మందికి తీవ్ర గాయాలు

**కావలి (నెల్లూరు) ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** కావలి సమీపంలోని ముసునూరు జాతీయరహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 7 మంది మృతి చెందారు. 30 మంది ప్రయాణీకులు తీవ్రగాయాలపాలయ్యారు. జాతీయరహదారి రక్తసిక్తమైంది. గాఢనిద్రలోఉన్న ప్రయాణీకులు కొంతమంది తిరిగిరాని లోకాలకు తరలివెళ్లారు. ఈ ఘోర రోడ్డుప్రమాద సంఘటనవివరాలిలా ఉన్నాయి. నెల్లూరు జిల్లాలోని కావలి జాతీయ >>2

## ప్రభుత్వ వ్యతిరేక ఓటులో చీలిక రానివ్వం

### జనసేన నేతలు సంయమనంతో ఉండాలి: పార్టీ అధినేత పవన్



**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగానే తన అడుగులు ముందుకు పడతాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.ఈ విషయంలో పార్టీ క్యాడర్ ఆలోచన విధానాలను పరిగణనలోకి తీసుకుంటానన్నారు.జనసేన కార్యాలయం నుంచి పవన్ మీడియాకు విడుదల చేసిన సమాచార పత్రంలో కీలక వ్యాఖ్యలు చేసారు.రాష్ట్రంలో అధికార పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఈ వ్యతిరేక ఓటులో చీలిక రాకూడదనే విపక్షాలన్ని కలిసి ఎన్నికల్లో ముందుకు వెళ్తున్నాయన్నారు. ఇందులో లక్ష్యం ఒక్కటే జగన్ ప్రభుత్వాన్ని, వైకాంగ్రెస్‌ను రాష్ట్రంలో కనుచూపు మేరలో లేకుండా తరమికొట్టడమన్నారు. జనహితం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికే జనసేన ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.

రాష్ట్ర ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకొని పొత్తుల దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు.ప్రస్తుతం పొత్తులకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయన్నారు. ఈ దశలో పార్టీ నాయకులు భావోద్వేగాలతో ఎలాంటి వ్యాఖ్యలు చెయవద్దని హితవు పలికారు. జనసేన విధానాలకు భిన్నమైన అభిప్రాయాలు ప్రచారం చేయవద్దన్నారు.

ఇటు వంటి ప్రకటనలతో రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించవద్దన్నారు. >>2



## జనసేన పార్టీకి సిద్ధాంతాలు లేవు

### - మంత్రి వేణుగోపాల్

**విజయవాడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి :** పవన్ కల్యాణ్ ఆశంయం ఎవరికీ తెలియదని మంత్రి వేణుగోపాలకృష్ణ ఆరోపించారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కాసేపు బిజెపితో పొత్తు అంటారు అది నికరమో కాదో తెలియదన్నారు. ఆయన మాత్రం నిరంతరం టిడిపితో కలిసి తిరుగుతారు. పవన్‌పెట్టిన పార్టీలో ఆశయం ఎక్కడా కనిపించడంలేదని ఫైర్ అయ్యారు మంత్రి వేణుగోపాలకృష్ణ. కాపు నేత ముద్రగడ కుటుంబాన్ని తీవ్రంగా హింసించిన చంద్రబాబుతోనే ఇప్పుడు పవన్ కలిసి వెళ్తున్నారు. >>2

11-2pg2exHMNWJQE.qxd:11-2pg2exHMNWJQE.qxd 1/1/02 9:17 AM Page 1




శనివారం పార్లమెంటు ప్రాంగణంలోని గురుద్వారా వద్ద మొక్క నాటుతున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

# భద్రతకు ప్రాధాన్యం

>> మంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం,పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగుడ్లు సరఫరా చేస్తారు. టేకేహోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జ పిండి అందిస్తారు. దీనికొరకు ప్రభుత్వం ఒక్కొక్కరిపై నెలకు రు.850 చొప్పున మొత్తం రు.591.60కోట్లు ఖర్చుచేయనుంది.ఈ అంశాల న్నింటి సిఎం జగన్ తన ప్రసంగంలో వివరిస్తూ సంపూర్ణ పోషణ పథకంలో మెరుగురంగా ఇంకా ఏమైనా మార్పులు తీసుకుని రావాలంటే అధికా రులు సూచించాలన్నారు. ఎక్కు వ ఖర్చయినా పర్వాలేదు, తినడానికి ఆసక్తికరంగా మెను ఉండా లన్నారు.ప్రతి లబ్ధిదారునికి గతంలో రూ.రెండు వందలు కూడా ఖర్చుచేసిన పరిస్థితులేదన్నారు. అయితే తమ ప్రభుత్వం రూ.1100 ఖర్చు చేస్తోం దన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడాలంటే తల్లులు,పిల్లల ఆరోగ్యం బాగుండాలన్నారు. తల్లులకు,పిల్లలకు పౌష్టికాహారం అందించే సంక్షేమ కార్యక్రమాల అలసత్వం ఉండకూడదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో న్ని బాలింతలు, చూలింతలు, నవజాత శిశువుల్లో రక్తహీనత ప్రధాన సమస్యగా ఉందన్నారు.ఈ నేపథ్యంలో వారికి మంచి పౌష్టి కాహారం అందచేయాల్సిన బాధ్యతను అధికారులు కచ్చితంగా గుర్తించాలన్నారు. వైఎస్సార్ సంపూర్ణపోషణప్లస్,వైఎస్సార్‌సంపూర్ణ పోషణ పథకాలను ద్వారా వారికి ప్రయోజనాన్ని కల్పించడంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. వారికి నిర్దేశించిన పౌష్టికాహారం, గుడ్లు అన్నీ వారి చేతికి అందాలన్నారు.బాలింతలు,బాలికల్లో రక్తహీనత కీలక సమస్యగా ఉందన్నారు.ఈ సమస్యలను అధిగమించడానికే మనం ఈ పథకాలను తీసుకుని వచ్చామన్నారు.ఈ పథకాల నిర్వాహణ విషయంలో జిల్లా కలెక్టరు,జాయింట్ కలెక్టర్లు,స్త్రీ,శిశుసంక్షేమ శాఖాధికారులు నిరంతర పర్యవేక్షణను కలిగివుండాలన్నారు.గ్రామ సచివా లయ ఉద్యోగులు,వాలంటీర్లు పథకం అమలు తీరుపై నిత్య నివేదికలను ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు పంపించాలన్నారు. రా ష్ట్రంలో తగిన పోషకాహారలేక అనేకమంది పిల్లలు,తల్లులు అనారోగ్యం పాలవుతున్నారని అనే విషయంలో పలు నివేదికలను మనం పరిశీలించామని సీఎం


శనివారం రాజ్యసభలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# అద్భుతం.. అమోఘం!

>> దుర్గాదేవి, వీరభద్ర స్వాములు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు మెమెంటోలను అందజేసి సత్కరించారు. వీరితోపాటు హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తి దుర్గా ప్రసాదరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ఎస్పీ మాధవరెడ్డి, అదనపు జిల్లా జడ్జి శైలజ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జ్ రాజ్యలక్ష్మి, అడ్వకేట్లు రాజశేఖర్, ప్రసాద్‌రెడ్డి, సదాశివరెడ్డి, ఫణిభూషణ్, డిఎస్‌పి కన్జక్షన్, సిఐ ఈరన్న, ఎస్పై గోపి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని సాధించి..

>> సందర్భాన్నారం అనుమతించామన్నారు. ప్రతి ఒక్కరూ కొత్తభవనం కావాలనే చెప్పారని, అయితే నిర్ణయాలు తీసుకోలేదన్నారు. అందువల్లనే ధైర్యంగా నిర్ణయం తీసుకుని పూర్తిగా అమలుచేయడంవల్లనే కొత్తపార్లమెంటు భవనం వచ్చిందని మోడీ అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హిజ్రాల్లో 17వేల మందికి ప్రత్యేక గుర్తింపుకార్డులు ఇచ్చామని,అంతేకాకుండా పద్మ అవార్డులతో గౌరవించామని అన్నారు. కోవిడ్ మహమ్మారిని ఉదహరిస్తూ మోడీ గడచిన ఐదేళ్లలో ఈశతాబ్దంలోనే అతిపెద్ద సంక్షోభం కోవిడ్‌రూపంలో వచ్చిందని, అయినా కూడా సంక్షోభంనుంచి అధిగమించామన్నారు. జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేకహోదా ఇచ్చే అధికరణం రద్దుతోనేడు ఆరాష్ట్రప్రజలు స్వేచ్ఛగాజీవిస్తున్నా న్నారు.
కాశ్మీర్‌ప్రజలు సామాజిక న్యాయానికి దూరం అయిపోయారని, మా ప్రభుత్వం తీసు కున్న నిర్ణయాలవల్ల వారికి సైతం సామాజిక న్యాయం అందుతున్నదన్నారు. 17వ లోక్‌సభలో 97శాతం ఉత్పాదకత చేకూరిందని ఇపుడు లోక్‌సభ ముగింపుదశకు వచ్చామని, 18వ లోక్‌సభలో కూడా నూటికి నూరుశాతం ఉత్పాదకత సాధించుకోగలమని మోడీ ధీమా ప్రకటించారు. కోవిడ్ సంక్షోభంలో మన ఎంపీలు తమ భత్యాల్లో 30శాతం కోత విధించుకుని సంఘీభావం ప్రకటించా రని, శతాబ్దంలోనే వచ్చిన సంక్షోభం నుంచి బయటపడేందుకు మన ఎంపిలు సమిష్టి కృషి చేసారన్నారు. సభా కార్యక్రమాల్లో నిరసనలు ఎదురయినా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఎంతో సంయమనంతో అధిగమించారని అన్నారు. పార్లమెంటు క్యాంటీన్‌లో కూడా ప్రతినిధులందరికీ సబ్సిడీ ఆహారాన్ని అందించగలిగామన్నారు. అంతకుముందు బిజెపి ఎంపి సత్యపాల్‌సింగ్ రామ్ మందిర నిర్మాణం, ప్రాణప్రతిష్ఠలకు సంబంధించి చర్చకు తీర్మానాన్నిప్రవేశపెట్టారు. రాముడు ఉన్నచోటే హిందూమతం ఉందని, ధర్మాన్నిరక్షించే వారిని దేవుడు రక్షిస్తారని, దుష్టబుద్ధితో వ్యవహారించేవారికి ఆభగవంతుడి శిక్ష తప్పదని అన్నారు. శతాధిక వర్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి నేటి దుస్థితి దయనీయంగా మారిందని సత్యపాల్ అన్నారు. నిరంతరం శ్రీరాముని విగ్రహప్రతిష్టాపనను వ్యతిరేకించారని ఆయన గుర్తుచేసారు.

# తెలంగాణ బడ్జెట్‌లో 6 గ్యారెంటీలకు ప్రాధాన్యం

## రూ. 2,75, 891 కోట్లతో ఓటాన్ అకౌంట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** భారీ ఆర్థిక వృద్ధి క్షీణత నమోదైనప్పటికీ వెరువకుండా ఆరు గ్యారంటీల అమలే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ కొత్త ప్రభుత్వ తొలి బడ్జెట్ రూ. 2,75,891కోట్ల అంచనాలకు పరిమితమైంది. సంపూర్ణ ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఆరు గ్యారెంటీలను అనుసరిస్తూ ప్రాధాన్యతతో నిధులను కేటాయించింది, శనివారం శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క 2024 24 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంచనాలను అందకుండా చరిత్రలో ఏ ప్రభుత్వం గత బడ్జెట్లకంటే ఊహకందని రీతిలో బడ్జెట్ సైజ్ భారీగా తగ్గించుకుని రియలిస్టిక్ పంథాలో ప్రవేశ పెట్టింది. రెవెన్యూ వ్యయం రూ. 2,01,178 కోట్లుగా, మూలధన వ్యయం రూ. 29,669 కోట్లతో ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రస్తుత ఏడాది బడ్జెట్‌కంటే రూ. 15వేలకోట్ల తగ్గుదల సంతరించుకున్నది. ఈ బడ్జెట్‌లో కాంగ్రెస్ ఎన్నికల హామీగా ఇచ్చిన ఆరు గ్యారెం టీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. మొత్తం రూ. 2.75 లక్షలకోట్లలో 19శాతం అంటే నిధులుగా రూ. 53196 కోట్లను ఆరు గ్యారెం టీలకే ప్రతిపాదించింది. ఇక పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ. 40,080కోట్లతో, వ్యవసాయానికి రూ. 19746 కోట్లతో ప్రాధాన్య తనివ్వగా, నీటి పారుదల శాఖకు రూ. 28024 కోట్లు కేటాయించింది. ఈ బడ్జెట్ రూ. 4424 కోట్ల మిగులను ప్రతిఫలిస్తుండగా, ద్రవ్యలోటు రూ. 53227కోట్లను సంతరించుకుంది. ఎన్నటి వలెనే అప్పులు, సొంత వనరులు, పన్నుల రాబడులు, పన్నేతర ఆదాయాలపై భారీ ఆశలు పెట్టుకుని ఓటాన్ బడ్జెట్‌పై ప్రభుత్వం ఆశలు పెట్టుకుంది. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, యువ వికాసం, గృహ జ్యోతి, రూ.500లకు సిలిండర్అందజేత పథకా లకు నిధులను కేటాయించి చిత్తశుద్ధిని చాటుకున్నది.

**తగ్గిన ఆర్థిక వృద్ధి..**

2023 24 ఆర్థిక ఏడాదిలో తెలంగాణ రాష్ట్ర స్థూల ఉత్పత్తి ప్రస్తుత ధరలతో పోలిస్తే రూ. 13,02,371 కోట్ల నుంచి రూ. 14,49,708 కోట్లకు పెరిగిందని అంచనావేశారు. దీంతో రాష్ట్ర ఆర్థిక వృద్ధి 14.7శాతంనుంచి 11.3శాతానికి తగ్గింది. ఈ నేపథ్యంలో రియలిస్టిక్ బడ్జెట్‌కు ప్రభుత్వం పెద్దపీట వేసింది.

**రాబడ...పోకడ...**

ఆర్థిక వృద్ధిరేటు తగ్గినప్పటికీ రెవెన్యూ రాబడు లను రూ. 2,05,601కోట్లుగా ప్రతిపాదించింది. అయితే గత ప్రభుత్వ తరహాలో ఇబ్బడి ముబ్బ డిగా కాగితాలపై అసాధ్యమైన కేంద్ర పన్నుల వాటా నిధులను ఆశించలేదు. గత ప్రభుత్వం ఏడాదిలో రూ. 41వేల కోట్లను ప్రతిపాదించిన కేంద్ర పన్నుల వాటాను తాజా బడ్జెట్‌లో కేవలం రూ. 25,639కోట్లకు ప్రతిపాదించారు. దీంతో ప్రస్తుత ఏడాది రూ. 2.90 లక్షల కోట్లలో ఈ ఒక్క పద్దులోనే రూ. 20వేల కోట్ల మేర తగ్గదల నమోదు చేశారు. ఇక తాజా బడ్జెట్‌లో పన్నుల ఆదాయం రూ. 1,38,228కోట్లలో ఎంత మేర పన్నుల పెంపు అనేది పూర్తిస్థాయి బడ్జెట్‌లో వెల్లడికానుంది.

# సిద్ధాంతాలు లేవు

>> చంద్రబాబు ఏనాడు రాష్ట్రంలో సంపద సృష్టించలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజల కొనగోలు శక్తి పెరిగిందని రిజర్వ్ బ్యాంకు మాజీ గవర్నర్ సుబ్బారావు చెప్పారని గుర్తుచేశారు. ఇక పవన్ కల్యాణ్ ఆశతో పార్టీ పెట్టారో ఆశయం కోసం పెట్టారో తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. ఆశయాలతో వచ్చిన పార్టీలనే ప్రజలు నమ్ముతారని హితవుపలికారు. మంచి ఆశయాలతో ప్రారంభమైన ఎన్టీఆర్ పార్టీని చంద్రబాబు నాశనం చేశారని ఫైర్ అయిన ఆయన కాపు సామాజిక వర్గాన్ని ఆదుకోవాలనే ఆశయంతో చిరంజీవి పార్టీ ప్రారంభించారు. రాజ్యసభ దక్కించుకోవాలని ఆశతో పార్టీని కాంగ్రెస్‌లో కలిపేశారని దుయ్య బట్టారు. ఇక తండ్రి ఆశయాల కోసం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ ప్రారంభిం చారు. ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్‌మెంట్ పెన్షన్ తండ్రి ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని విస్తృతం చేసి చూపించారు సిఎం జగన్అని ప్రశంసలుకురిపించారు. రాష్ట్రంలో పేద రికం 16శాతంనుండి 4 శాతానికి తగ్గిందన్నారు.

# చీలిక రానివ్వం

>> అభిప్రాయాలు, సందేహాలు ఐమైనా ఉంటే జనసేన పార్టీ రాజకీయ కార్యదర్శి పి,హరిప్రసాద్ దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. తద్వారా కార్యకర్తలు ఆలోచనలు పార్టీకి చేరుతాయన్నారు. పొత్తులపై ప్రకటనలు చేసే వారి నుంచి వివరణ తీసుకోవాలని పార్టీ నాయకులను ఆదేశించాన న్నారు. పార్టీలో ప్రతి కార్యకర్త మనోభావాన్ని అంతర్గత సమావేశాల్లో చెప్పండి.గౌరవిస్తాం, బయట మాట్లాడితే చర్యలుంటాయ న్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:10/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 472381
2nd Prize Rs.7000/- 02158
3rd Prize Rs.3500/-
00939 07094 13404 29878 37459
47280 69462 72218 72428 80042
4th Prize Rs.200/-
1031 1219 2227 2462 2622 3357 6843
7355 7484 9051
5th Prize Rs.100/-
0189 0313 2343 4188 4711 5739 5883
7726 8627 9160
6th Prize Rs.50/-
0090 2026 3215 4747 6230 7562 8695
0151 2062 3329 4864 6259 7723 8797
0327 2214 3345 4960 6478 7930 8921
0601 2247 3385 5089 6525 7956 8954
0647 2259 3457 5183 6556 8004 9105
0950 2277 3785 5223 6582 8086 9152
1093 2350 3880 5456 6694 8093 9271
1158 2410 3888 5493 6729 8160 9667
1376 2422 4058 5561 6773 8244 9742
1524 2553 4130 5591 6897 8300 9778
1613 2625 4158 5688 6919 8364
1619 2678 4175 5793 6972 8374
1632 3084 4195 6121 7150 8437
1830 3085 4566 6126 7313 8484
1977 3135 4685 6134 7536 8599

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 687242
2nd Prize Rs.7000/- 05064
3rd Prize Rs.3500/-
09853 18733 27456 31697 38404
42143 73165 82214 89246 89588
4th Prize Rs.200/-
0423 1339 2157 2649 4090 4328 5581
5682 8234 9380
5th Prize Rs.100/-
0333 1083 4078 4277 5847 6267 6892
7447 9560 9821
6th Prize Rs.50/-
0003 1566 3187 4652 5610 7155 9015
0288 1695 3240 4658 5674 7200 9080
0731 1751 3309 4688 6007 7331 9161
0753 1925 3465 4800 6015 7486 9198
0754 1941 3475 4947 6057 7526 9311
0816 2036 3498 5259 6077 7565 9333
0887 2203 3546 5272 6166 7676 9530
1116 2295 3801 5295 6233 8269 9603
1156 2567 4051 5319 6242 8295 9822
1161 2815 4137 5335 6360 8410 9842
1172 2890 4151 5366 6513 8459
1285 2932 4212 5408 6663 8556
1350 2939 4219 5463 6698 8572
1395 2990 4615 5476 6838 8956
1401 3002 4645 5553 7099 9002

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:10/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 995143
2nd Prize Rs.7000/- 09475
3rd Prize Rs.3500/-
06654 23612 30071 39130 43222
46883 54382 62075 79280 84208
4th Prize Rs.200/-
1971 2017 5729 7197 7227 7658 8532
9214 9477 9668
5th Prize Rs.100/-
2642 4300 4736 5770 5912 5962 6142
6645 8654 8979
6th Prize Rs.50/-
0042 1603 3031 4495 6104 7586 8874
0073 1695 3121 4518 6154 7671 8983
0194 1874 3129 4703 6174 7792 9125
0233 1922 3248 5005 6359 7919 9131
0245 2004 3497 5055 6376 7981 9224
0262 2045 3620 5127 6438 8040 9291
0567 2119 3895 5165 6489 8066 9367
0626 2525 3901 5370 6529 8121 9413
0641 2531 3918 5546 6559 8312 9415
0747 2564 3993 5568 6728 8332 9541
0879 2593 4330 5632 6806 8350
1008 2647 4360 5643 6940 8635
1345 2679 4422 5849 7004 8688
1420 2854 4457 5895 7007 8827
1497 2953 4484 6065 7246 8831

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 568268
2nd Prize Rs.7000/- 66320
3rd Prize Rs.3500/-
00304 07543 08957 09622 11710
26137 35173 39269 57725 78356
4th Prize Rs.200/-
0118 0300 0764 2556 2562 3327 7064
7127 8939 8993
5th Prize Rs.100/-
0701 1381 2240 2455 4502 4630 7176
8203 8991 9241
6th Prize Rs.50/-
0061 1320 2767 4325 5707 7010 9163
0149 1396 2926 4350 5879 7019 9237
0232 1595 2940 4364 5926 7143 9332
0351 1714 2951 4429 5945 7274 9341
0390 1780 3045 4571 6069 7600 9447
0487 1998 3137 4656 6108 7654 9542
0536 2075 3329 4725 6277 7669 9640
0713 2301 3334 4753 6561 7878 9772
0733 2337 3403 4935 6595 8122 9886
0754 2358 3543 4949 6614 8402 9927
0793 2489 3654 5319 6641 8557
0866 2542 3950 5325 6713 8607
1065 2589 3957 5447 6812 8869
1109 2652 4011 5587 6869 9097
1112 2758 4203 5670 6954 9102

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:10/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 229300
2nd Prize Rs.7000/- 75218
3rd Prize Rs.3500/-
04986 05007 05493 11926 34823
42594 84689 92280 92833 98628
4th Prize Rs.200/-
0721 1528 1720 1795 1848 3643 5625
6797 7937 8865
5th Prize Rs.100/-
2338 3262 4198 4934 5047 5632 6561
6600 7662 8131
6th Prize Rs.50/-
0003 1731 2822 4678 6275 7449 8781
0235 1872 2916 4759 6385 7455 8784
0371 1931 3138 4889 6437 7473 8792
0452 1964 3344 4945 6489 7567 9061
0515 2005 3516 5022 6496 7644 9111
0523 2183 3537 5036 6685 7840 9164
0552 2245 3662 5077 6748 8013 9175
0649 2288 3673 5252 6819 8142 9351
0810 2398 4052 5310 6952 8301 9501
0961 2434 4092 5427 6960 8349 9617
1092 2531 4193 5457 7161 8396
1132 2540 4271 5565 7235 8521
1567 2680 4403 5633 7250 8570
1628 2686 4507 5817 7399 8601
1693 2726 4562 6234 7442 8726

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 315893
2nd Prize Rs.7000/- 29710
3rd Prize Rs.3500/-
11243 18419 21587 52505 53131
54955 65147 69834 71029 80147
4th Prize Rs.200/-
0761 1703 1907 2520 3043 4027 4505
5200 5974 7386
5th Prize Rs.100/-
0514 2659 4271 4797 6965 7591 7695
9179 9221 9492
6th Prize Rs.50/-
0008 0854 2319 3451 5583 7319 8805
0044 0904 2381 3586 5783 7396 9099
0136 0955 2426 3780 5998 7438 9132
0150 0992 2465 3783 6393 7496 9202
0165 1066 2496 4010 6476 7669 9388
0223 1227 2547 4100 6619 7687 9609
0288 1357 2791 4346 6627 7704 9720
0295 1412 2855 4964 6659 7922 9756
0296 1531 2869 4976 6717 8044 9822
0313 1702 3077 5088 6768 8104 9978
0332 1926 3205 5169 6770 8329
0354 1939 3251 5265 6928 8360
0642 2041 3262 5297 6963 8375
0668 2042 3321 5448 7002 8517
0719 2178 3387 5459 7241 8547

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:10/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 157262
2nd Prize Rs.7000/- 02530
3rd Prize Rs.3500/-
00090 24237 27100 35410 43738
60455 65824 71399 87830 98008
4th Prize Rs.200/-
0541 1726 1995 3408 4029 5861 5951
7428 7898 9161
5th Prize Rs.100/-
2082 2200 2368 2573 2980 3805 4745
5304 6783 7279
6th Prize Rs.50/-
0096 1490 3122 4341 5119 7220 8535
0171 1579 3214 4401 5193 7341 8602
0261 1675 3257 4403 5225 7363 8792
0276 1724 3277 4445 5314 7471 8938
0354 1766 3460 4465 5554 7564 9322
0376 1839 3478 4487 5818 7618 9362
0406 2176 3649 4669 6092 7772 9478
0412 2275 3803 4791 6156 7783 9547
0482 2345 3826 4816 6570 7880 9695
0587 2439 3948 4830 6617 7920 9944
0714 2447 4144 4867 6672 7928
0931 2751 4264 4919 6726 8095
1055 2928 4292 4955 6769 8130
1248 3076 4316 5001 6810 8172
1249 3115 4324 5007 6887 8492

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 761945
2nd Prize Rs.7000/- 92238
3rd Prize Rs.3500/-
09360 16182 16288 17439 31705
77603 77628 80498 88443 96892
4th Prize Rs.200/-
0004 1372 1542 2196 3539 4442 6083
7870 8206 9428
5th Prize Rs.100/-
0701 0775 2935 3436 4312 4935 5853
7178 7516 7656
6th Prize Rs.50/-
0008 1155 3328 4439 5959 7674 8522
0072 1178 3382 4533 6077 7730 8585
0138 1269 3546 4829 6270 7794 8662
0232 1572 3636 4838 6310 7817 8871
0242 1747 3674 4848 6338 7857 9153
0254 1773 3800 5203 6436 8003 9159
0361 1818 3868 5273 6519 8036 9304
0484 2329 3969 5343 6804 8043 9338
0495 2627 4143 5522 6845 8178 9476
0613 2728 4181 5624 6972 8212 9933
0863 2970 4242 5629 7148 8242
0978 3050 4273 5691 7173 8266
0990 3092 4315 5721 7277 8321
1037 3197 4318 5730 7333 8329
1045 3285 4372 5903 7664 8508

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:10/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 824436
2nd Prize Rs.7000/- 42575
3rd Prize Rs.3500/-
05901 24181 26538 48383 66182
74457 79927 80201 88170 89455
4th Prize Rs.200/-
0436 1816 2153 2617 3166 3697 4913
6589 9308 9758
5th Prize Rs.100/-
0661 1037 1156 3209 4604 5423 7530
8109 8358 9815
6th Prize Rs.50/-
0034 1493 3546 4402 5640 7710 9148
0045 1497 3551 4423 5959 7735 9436
0120 1507 3637 4432 6140 8003 9468
0121 1654 3644 4463 6463 8008 9469
0431 1673 3652 4519 6475 8074 9561
0517 1964 3683 4521 6604 8474 9616
0523 1966 3710 4595 6613 8520 9707
0556 2208 3752 4647 6759 8526 9772
0652 2360 3919 4706 6912 8571 9879
1067 2802 3960 4851 7126 8585 9914
1194 2967 4118 4906 7147 8678
1205 3171 4205 4999 7153 8907
1232 3281 4223 5093 7391 9075
1286 3299 4243 5612 7394 9085
1464 3334 4348 5621 7576 9087

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 763407
2nd Prize Rs.7000/- 52956
3rd Prize Rs.3500/-
28523 47989 53122 55124 55180
65081 76083 80866 96695 97376
4th Prize Rs.200/-
0478 0651 1643 2372 2434 2588 2926
4146 4171 9771
5th Prize Rs.100/-
2033 2381 2443 3221 3670 4900 6176
7393 8464 9221
6th Prize Rs.50/-
0069 1042 2521 4284 5640 7276 9041
0084 1097 2621 4328 5976 7548 9130
0338 1248 2844 4571 5995 7627 9279
0355 1339 2943 4584 6198 7660 9296
0450 1357 3252 4666 6277 7817 9428
0562 1363 3416 4735 6418 7839 9495
0563 1520 3423 4874 6599 7979 9713
0602 1547 3433 4952 6649 7995 9766
0613 1684 3471 5174 6704 8119 9791
0755 1901 3476 5254 6950 8127 9799
0783 1969 3644 5290 6970 8138
0788 1973 3870 5414 6995 8450
0873 2170 3936 5441 7018 8512
0929 2377 4073 5450 7074 8758
0950 2513 4139 5608 7238 8946

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:10/02/24

SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 351433
2nd Prize Rs.7000/- 62738
3rd Prize Rs.3500/-
16334 27537 38641 49290 51613
62350 73210 73794 84969 95389
4th Prize Rs.200/-
1221 1632 3447 3617 4429 4933 5284
7884 8021 8291
5th Prize Rs.100/-
0619 1048 1318 3150 3521 4392 5796
5875 6457 8284
6th Prize Rs.50/-
0010 1320 2769 3868 5639 7833 9531
0020 1468 3090 3894 5643 7957 9570
0372 1600 3119 3948 5956 8093 9597
0387 1662 3179 3979 5998 8123 9618
0431 1681 3250 4011 6169 8184 9662
0599 1688 3256 4048 6264 8525 9709
0683 1986 3329 4237 6275 8613 9743
0735 1999 3348 4806 6386 8663 9804
0823 2064 3365 4814 6687 9049 9805
0848 2094 3385 4902 6718 9087 9862
0871 2171 3470 5038 6892 9094
0990 2220 3547 5046 6893 9303
1015 2366 3693 5175 7013 9371
1034 2397 3708 5562 7104 9478
1170 2442 3825 5567 7513 9522

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 859137
2nd Prize Rs.7000/- 72639
3rd Prize Rs.3500/-
15612 26359 37479 48732 59853
61621 72812 83823 94291 94878
4th Prize Rs.200/-
2595 3374 4492 4744 4749 5682 6806
6983 7428 9796
5th Prize Rs.100/-
0007 1661 1753 2286 2387 4013 5258
5638 8474 9468
6th Prize Rs.50/-
0182 2192 3651 5371 6537 7891 9694
0217 2215 3679 5541 6671 7925 9772
0226 2247 3708 5559 6673 7934 9784
0317 2327 3726 5652 6759 8044 9800
0766 2634 4002 5804 7000 8046 9812
0855 2731 4127 5993 7019 8117 9836
0986 2890 4224 6115 7173 8875 9926
1011 2994 4295 6262 7189 8907 9927
1063 3029 4706 6352 7353 8951 9987
1427 3080 4739 6374 7383 9052 9991
1776 3140 4941 6437 7583 9114
1958 3450 4976 6443 7711 9407
1999 3460 5064 6489 7762 9451
2173 3536 5160 6521 7788 9493
2188 3559 5360 6534 7870 9691

# పార్లమెంటు ఉభయ సభలు
# నిరవధిక వాయిదా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసాయి. లోక్‌సభ రాజ్య సభలను నిరవధిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి సమావేశం అనంతరం మీడియాతోమాట్లాడుతూ ఈ సమావేశాల్లో 221 బిల్లులు ఆమోదం పొందాయని, స్వల్ప అంతరా యాలు మినహా సభలు సజావుగా ముగి సాయన్నారు. ప్రధానిమోడీ నేతృత్వంలోఈఐదేళ్ల కాలం ఎంతో సజావుగా నడిచిందని, చరిత్రాత్మక బిల్లులు ఆమోదించామన్నారు. 17వ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఈసభలో కొనసాగడం చరిత్రలో మరిచిపోలేని కాలమని పేర్కొన్నారు. కొత్తపార్లమెంటు భవనం ప్రారంభించుకో గలిగామని, కొత్త సభ్యులంతా కూడా కొత్త పార్లమెంటు భవనానికి వచ్చారని, పాతతరం నేతలందరూ పాతభవనంలోనే గడిపారని గుర్తుచేసారు. కీలకమైన ప్రతిష్టాత్మక బిల్లులు ఆమోదించామని, మరో వెయ్యేళ్లకాలం పాటు చరిత్రలో స్మరించుకునేవిధంగా అయోధ్య రామ మందిరం గుర్తుండిపోతుందని మోడీ హయాంలోనే సాధించుకోగలిగామని ప్రహ్లాద్ జోషి చెప్పారు. మరికొద్దిరోజుల్లో లోక్‌సభ ఎన్ని కలకు నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఈ ఐదేళ్లకాలంలో ఎన్నో విశిష్ట కార్యక్రమాలు కీలకనిర్ణయాలు తీసుకోగలిగామని, ఈ ఐదేళ్ల కాలంలో ఇదే చివరి లోక్‌సభ అవుతుందని, వచ్చే 18వ లోక్‌సభలో కూడా ఎన్డీయే కూటమిని ప్రజలు ఆశీర్వదిస్తారని కేంద్రమంత్రి ధీమా వ్యక్తంచేసారు.

# ఆలోచిస్తున్నాం..

>>పోటీ చేస్తామన్నారు.అక్కడ కొన్ని రాష్ట్రాలో తమ పార్టీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి అత్యంత సామర్థ్యవంతంగా ఎదురులేని స్థితిలో ఉందన్నారు. అక్కడ తమ కూటమి ఎప్పటి మాదిరిగానే విజయం దిశలో ఉంటుందన్నారు.దక్షిణాది రాష్ట్రా ల్లోను ప్రధాని మోడీ సమ్మోహిత శక్తి గణనీయంగా ఉందన్నారు.ఆ రాష్ట్రాలో ఇప్పుడు తమ పార్టీ నిర్ణయాత్మక శక్తిగా ఉందన్నారు.ఈ రాష్ట్రాలో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేసిన గణనీయ విజయాన్ని సాధించే అవకాశాలు లేకపోలేదన్నారు. టిడిపితో ఆంధ్రాలో పొత్తు, చంద్రబాబు ఇటీవల ఆయనతో కలిసిన అంశాలను మీడియా దగ్గర ప్రత్యేకించి ప్రస్తావించలేదు.
ఈ క్రమంలో టిడిపి బిజెపితో పొత్తుపై ఆశలు పెట్టుకునే ఉందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నా, అమిత్‌షా వ్యాఖ్యలు మరో ఉన్నాయి.

# ఘోర ప్రమాదం

>> రహదారిపై శనివారం తెల్లవారుజామున 2.30 గంటల సమీపంలో మూడు వాహనాలు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు డ్రైవర్లు, నలుగురు ప్యాసింజర్లు మృత్యువాత పడ్డారు. 30 మంది పైచిలుకు ప్రయాణీకులు క్షతగాత్రులయ్యారు. కావలి సమీపంలోని ముసునూరు జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి కాళహస్తికి వెళుతున్న పశువుల లారీని వెనుకనుంచి వస్తున్న ఐరన్‌తీగల లోడు లారి ఢీకొట్టింది. దీంతో లారీ అదుపు తప్పి డివైడర్‌ను దాటి చెన్నయ్ నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న కావేరి ట్రావెల్ బస్సును ఢీకొట్టింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో 7 మంది చనిపోయారు. రెండు లారీలు, బస్సు నుజ్జునుజ్జు అయ్యాయి. హాహాకారాలతో ఆ ప్రాంతం శోక సముద్రమైంది. ట్రాఫిక్ జామ్ అయ్యింది. పశువుల లోడులారి తిరగబడిపోయింది. పశువులు కూడా కొన్ని మృత్యువాతపడ్డాయి. ఐరన్ తీగల చుట్టలు రోడ్డుమీద పడిపోయాయి. చిమ్మచీకట్లో కొంత మంది ట్రావెల్‌బస్సు అద్దాలుపగలగొట్టుకుని బయ టపడి ప్రాణాలను కాపాడుకున్నారు. కొంత మంది అక్కడినుంచే మెరుగైనచికిత్స కోసం వెళ్లిపోయారు. కావలి, నెల్లూరు, ఒంగోలు వైద్య శాలలకు మెరు గైన వైద్యం కోసం ప్రయాణీకులను తరలించారు.

**రోడ్డు ప్రమాదంలోని మృతులు వీరే...**

ఈ ప్రమాదంలో చెన్నయ్ కాంచీపురానికి చెందిన బస్సుడ్రైవర్ మునుస్వామి తంబిరాన్ (36), పశువుల లారీ క్లీనర్ పోలీసు పటేల్ దీపక్ (29), ఐరన్ తీగలలోడు లారీ డ్రైవర్ సోంటి వేణు (23), కృష్ణాజిల్లా ఏసుపురం నాగాయలంక గ్రామానికి చెందిన ప్రయాణీకుడు కొప్పోడి తమ్మిస్వామి (30), హైదరాబాద్‌కు చెందిన అటల్ రూప (30), నర్సాపురంకు చెందిన అంజు సురేష్ (33), గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. వీరిలో ఇద్దరు అక్కడికక్కడే చనిపోయారు. మరో ఐదు మంది వైద్యశాలలకు తరలిస్తుండగా చనిపోయారు. కావేరి ట్రావెల్ బస్సులో ఇద్దరు డ్రైవర్లు క్లీనర్‌తో సహా 45 మంది ప్రయాణిస్తు న్నారు. పశువుల లారీలో ముగ్గురు, ఐరన్ తీగలలోడులారీలో ఇద్దరు ప్రయా ణిస్తున్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు డ్రైవర్లు, నలుగురు ప్యాసింజర్లు మృతిచెందారు. బంధువుల రాకపోకలతో కావలి వైద్యశాలలో రోదనలమయ మైంది. సంఘటన ప్రదేశానికి జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి, అడిషనల్ ఎస్పీ సౌజన్య, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ శీనానాయక్, కావలి డిఎస్పీ వెంకటరమణ, ట్రాన్స్‌పోర్ట్ అధికారులు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కావ్య క్రిష్ణారెడ్డి, రూరల్ సిఐ శ్రీనివాస గౌడ్, పోలీసు సిబ్బంది సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి చర్యలు చేపట్టారు.

**మూడు గంటల పాటు స్తంభించిన ట్రాఫిక్....**

కావలి సమీపంలోని ముసునూరు జాతీయ రహ దారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దాదాపు మూడు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించిపోయింది. జాతీయ రహదారికి ఇరువైపులా వాహనాలు రోడ్డు మీద నిలబడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. అధికారులు భారీ క్రేన్ల సహాయంతో ప్రమాదంలో చిక్కుకున్న మూడు వాహనాలను పక్కన పెట్టించారు. దీంతో వాహనాల రాకపోకలకు సుగమమైంది.

## వారం - వర్జ్యం

తేది : 11-02-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
శు.విదియ రా.9.09, శతభిష సా.5.38
వ.రా.11.19-12.44
దు.సా.4.39-5.25 ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.7.00-8.00
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వారఫలం

**మేషం :** సంఘంలో హోదా, పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు పెంచుకుంటారు.

**వృషభం :** దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలకు గాను పరిష్కార మార్గం లభిస్తుంది. ఋణాలను తీరుస్తారు.

**మిథునం :** సహోదర వర్గంతో స్వల్పమైన స్పర్ధలు చోటు చేసుకుంటాయి.

**కర్కాటకం :** మిత్రుల ద్వారా ఉపయుక్తమైన సమాచారం తెలుసుకుంటారు.

**సింహం :** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కన్య :** విద్యాపరంగా నూతన కోర్సులను అభ్యసించే విషయంపై దృష్టిని కేంద్రీకరిస్తారు.

**తుల :** సిద్ధాంతాలకు కట్టుబడే వ్యక్తిగా మంచి పేరును సంపాదిస్తారు.

**వృశ్చికం :** రాజకీయ పారిశ్రామిక రంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. నూతన అవకాశాలు.

**ధనుస్సు :** ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మకరం :** షేర్లు భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. వాహన యోగం.

**కుంభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. కళాకారులను ప్రోత్సహిస్తారు

**మీనం :** వీసా పాస్‌పోర్ట్ వంటి అంశాలు ఒకింత పురోభివృద్ధిలో ఉంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

11-2pg3exHMNWJQEC.qxd:11-2pg3exHMNWJQEC.qxd 1/1/02 9:37 AM Page 1





## ఎన్నికల్లో సిఎం జగన్‌ను ఎదుర్కొనే దమ్ము టిడిపికి లేదు

### - మాజీ మంత్రి పేర్నినాని

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో సీఎం జగన్‌ను ఎదుర్కొనే దమ్ము, దౌర్యం టీడీపీకి లేదని మాజీ మంత్రి.వైకాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పేర్నినాని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు ప్రధాని నరేంద్రమోడీ దోసెడుమట్టి,చెంబుడు నీరు ఇచ్చి ఏపీని మోసం చేసారని టీడీపీ ఆరోపంచిందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల్లో ఒంటిరిగా నిలబడేశక్తి లేక పవన్‌ను,బీజేపీని తీసుకొస్తున్నారని ఎద్దేవా చేశారు.ఏపీకి బిజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రత్యేక హోదా ఇచ్చిందా, పోలవరం పూర్తి చేసిందా,కడప సీల్ట్ ప్లాంట్ కట్టిందా,రైల్వే జోన్ ఇచ్చిందా?అని ప్రశ్నించారు. అమరావతి కోసం దోసెడుమట్టి, చెంబుడునీరు ఇచ్చారని కేంద్రప్రభుత్వంపై టీడీపీనే చేసిన విమర్శలు గుర్తున్నాయన్నారు. .రాష్ట్రానికి చేసిన పాపాలకు చంద్రబాబు,బీజేపీ క్షమాపణలు చెపుతారా అని ప్రశ్నించారు.లేదా సిగ్గు,ఎగ్గు లేకుండా జనం మధ్యకు వస్తారా అని అన్నారు.అధికారం కోసం చంద్రబాబు ఏ గడ్డైనా కరుస్తారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భార్యాపిల్లలు లేని వ్యక్తి మోదీ అని చంద్రబాబు తిట్టారన్నారు. ఇప్పుడు ఆయనతో కలిసి పోటీ చేయడపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.చంద్రబాబు ప్రజలను నమ్మించడానికి ఢిల్లీ వెళ్ళి ఫెక్ సర్వే చేయించుకున్నారన్నారు.



## పద్మావతిఅమ్మవారికి లక్ష్మీకాసుల హారం

**తిరుపతి,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారికి విదేశీ భక్తులు లక్ష్మీకాసుల హారాన్ని బహుకరించారు. శనివారం మధ్యాహ్నం యుఎస్‌లో స్థిరపడిన హైదరాబాద్‌కు చెందిన అశ్వినీపుప్పాల కుటుంబం తిరుచానూరుకు చేరుకున్నారు. పద్మావతి అమ్మవారికి తయారుచేయించిన 120 గ్రాముల బంగారు లక్ష్మీకాసుల హారం 9.22 లక్షల రూపాయలు విలువైనది అమ్మ వారికి సమర్పించారు. ఆలయంలో డిప్యూటీ ఇఒ రాజ గోపాల్, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ అధికారులకు దాతలు ఈ కాసుల హారం అంద జేసి అమ్మవారి కుంకుమార్చనలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే ప్రజారోగ్యం

## సమాజ ఆరోగ్య ప్రాథమిక సూత్రాలను గుర్తించాలి

### వైద్యఆరోగ్యప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు



**విజయవాడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి :** పర్యావరణ పరిరక్షణతోనే ప్రజారోగ్యం ముడిపడి వుందని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముప్వాతిరుమల కృష్ణబాబు స్పష్టం చేశారు. విజయవాడలోని సమావేశ మందిరంలో నిర్వహించిన మల్టీ స్టేక్ హోల్డర్స్ సెన్సిటైజేషన్ వర్క్ షాప్ ఫర్ ఒన్ హెల్త్ యాక్షన్ ప్లాన్ ఫర్ ఆంధ్రప్రదేశ్ వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కీలక ప్రసంగాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్క్ షాప్ కు హాజరైన వారి ఆలోచనా విధానాలు, నైపుణ్యాల కలయిక, సహకార బహుళ రంగాల విధానం ద్వారా మనం ఎదుర్కొంటున్న సంక్లిష్ట ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడంలో భాగస్వాయనయ నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు. సమాజ ఆరోగ్య యొక్క ప్రాథమిక సూత్రాలను గుర్తించడం చాలా అవసరమన్నారు. ఈ విధానం మానవ, జంతువు ఆరోగ్య మరియు పర్యావరణం యొక్క పరస్పర అనుసంధానాన్ని నొక్కి చెబుతోందన్నారు. విభాగాలు మరియు ఆయా రంగాలలో సమన్వయంతో కూడిన చర్య యొక్క అవసరాన్ని నొక్కి చెబుతుందన్నారు. ఒన్ హెల్త్‌ని అవగాహన చేసుకోవటం ద్వారా మన జనాభా యొక్క ఆరోగ్య మన పర్యావరణ వ్యవస్థలు మరియు వాటిలో నివసించే జంతువుల శ్రేయస్సు తో ముడిపడి ఉందన్న విషయం మనకు అర్థమవుతుందన్నారు. అనేక ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ కూడా సాంప్రదాయ సరిహద్దులను దాటి అనేక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. జంతు సంబంధిత వ్యాధుల నుండి యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ వరకు మరియు పర్యావరణ కాలుష్యం నుండి ఆహార భద్రత వరకూ మన సవాళ్ల పరిధి చాలా విస్తృతమైనదని ఆయన స్పష్టం చేశారు. ఒన్ హెల్త్ ద్వారా ఈ సవాళ్లను అర్థం చేసుకోవడం మరియు పరిష్కరించడం ద్వారా నివారణ గుర్తించడం మరియు ప్రతి స్పందన కోసం మరింత ప్రభావ వంతమైన వ్యూహాలను అభివృద్ధి చేయవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. సహకార మరియు సమన్వయం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయి జూనోసిస్ కమిటీలను ఏరానపటు చేయడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటోందని ఆయన చెప్పారు. ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం పశుసంవర్థక పర్యావరణం మరియు వాతావరణ మార్పులు అటవీ మరియు వన్యప్రాణులు, మత్స్య మరియు ఆక్వాకల్చర్ పంచాయితీ రాజ్ మరియు మున్సిపల్ కార్పొరేషన్‌తో సహా కీలక శాఖల ప్రతినిధులతో కూడిన ఈ కమిటీలు ఒన్ హెల్త్ విధానానికి మూలస్తంభంగా పనిచేస్తాయన్నారు. విభిన్న దృక్కోణాలు మరియు నూపుణ్యాన్ని ఒకచోట చేర్చడం ద్వారా, విస్తరిస్తున్న ఆరోగ్య ప్రమాదాలను బాగా గుర్తించగలమని నివారణా విధానాలకు ప్రాధాన్యతనిచ్చి వాటిని పరిష్కరించుకోగలమని అన్నారు. ఆరోగ్య ప్రమాదాల యొక్క డైనమిక్ స్వభావం చురకైన మరియు అనుకూల ప్రతిస్పందనను కోరుతుందని ఆయన గుర్తు చేశారు.

ఇటీవలి కాలంలో నిపా వైరస్ మరియు గ్లాండర్స్ వంటి జంతు సంబంధిత వ్యాధుల వ్యాపినత ఇతర ఆరోగ్య ప్రమాదాల పట్ల అప్రమత్తంగా వుండటం మరియు ప్రతిస్పందించడం యొక్క ప్రాముఖ్యతను మనకు గుర్తు చేస్తోందన్నారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ యొక్క సిఫార్సులను ప్రభావితం చేయడం ద్వారా మరియు తమ ప్రాధాన్యతలను నిరంతరం తిరిగి అంచనా వేయడం ద్వారా తమ ప్రతిస్పందన ప్రయత్నాలు బలంగా మరియు ప్రభావవంతంగా ఉన్నాయనే విషయన్ని తాము నిర్ధారించుకోగలుగుతున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఒన్ హెల్త్ యాక్షన్ ప్లాన్ కేవలం డాక్యుమెంట్ మాత్రమే కాదని ఆయన స్పష్టం చేశారు. ఇది పరిస్థితిని మరింత మెరుగుపర్చటానికి మరియు తమ సమూహాల శ్రేయస్సు ను మెరుగుపరచడానికి ఒక బ్లూప్రింట్ గా ఉపయోగపడుతుందని ఆయన స్పష్టం చేశారు.

# తిరుమల సమాచారం

## నగరసంకీర్తనంతో పురందరదాసు

### ఆరాధన మహోత్సవాల ముగింపు



**తిరుమల,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు శ్రీవేంక టేశ్వరస్వామి ప్రియభక్తుడు పురందరదాసు ఆరాధన మహోత్సవాలు నగరసంకీర్తనతో శని వారం ముగిశాయి. మూడురోజులపాటు జరి గిన పుర ందరదాసు ఆరాధనమహోత్సవాల్లో శనివారం ఉదయం ఆస్థానమండపంలో సుప్ర భాతం, సామూహిక భజన, నగం సంకీర్తనం, హరిదాస రంజని కళాకారులతో సంగీత కార్య క్రమం నిర్వహించారు. టిటిడి దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనంద తీర్థా చార్యులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక, తమిళనాడుకు చెందిన దాస సాహిత్య భజన మండళ్ళ సభ్యులు పాల్గొన్నారు.

## టిటిడిలో పనిచేయడం పూర్వజన్మసుకృతం

### - బదలీ అయిన జెఇఒ సదాభార్గవి




**తిరుమల,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేయడం పూర్వజన్మ సుకృతమని టిటిడి జెఇఒగా సుదీర్ఘకాలం పనిచేసి బదలీఅయిన సదాభార్గవి తెలిపారు. దాదాపు నాలుగేళ్ళపాటు సమర్థవంతంగా విదులు నిర్వహించానన్నారు. టిటిడిలో ఆరోగ్యం,విద్య విభాగాలతో బాటు ఇతర విభాగాలను ఆమె చక్కగా నిర్వహించారు. టిటిడిలో మొదటి మహిళ ఐఏఎస్ అధికారిణిగా సదాభార్గవి తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. ఇంతకాలం తనకు అన్ని విధాలా సహకరించిన ఉన్నతాధికారులు, ఉద్యోగులు, వివిధ విభాగాల అధికారులకు ఆమె దన్యవాదాలు తెలిపారు. విద్యాసంస్థలను, ఆస్పత్రులను చక్కగా అభివృద్ధిలోకి తీసుకెళ్ళారని పలువురు కొనియాడారు. టిటిడి నుండి బదిలీపై వెళ్ళిన సదాభార్గవికి తిరుపతిలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సంక్షేమ విభాగం డిప్యూటీ ఇఒ స్నేహాలత, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ తదితరులు జెఈఒ సదాభార్గవి సేవలను, టిటిడికి అందించిన సమర్థవంతమైన బాధ్యతలు గురించి కొనియాడారు. సదాభార్గవిని ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

## తిరుమలలో మఠం అక్రమనిర్మాణాలపై విచారణ !

### - హైకోర్టుఅడ్వకేట్ కమిషనర్ తనిఖీలు

### - అయిదంతస్తులు నిర్మిస్తుండటంపై హైకోర్టులో ఫిర్యాదు



**తిరుపతి,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలకొండపై నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులు,మఠాల నిర్వాహకులు భవనాలను నిర్మించడం నిషేధం, అలాంటిది ఓ మఠానికి తిరుమలతిరుపతి దేవస్థానం గత పాలకమండలి, అధికారులు ఏకంగా నిబంధనలకు విరుద్ధంగా స్థలాన్ని కేటాయించి, ఇదివరకు ఉన్న మఠం భవనానికి అనుబంధంగా ఐదంతస్తులభవన నిర్మాణానికి అనుమతివ్వడం ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు భగ్గుమాన్నాయి. అధికారపార్టీకి చెందిన స్వామిగా చలామణి అవుతున్న ఆయనకు చెందిన ఈ మఠం విస్తరణకు టిటిడి స్థలాన్ని ఇవ్వడం, ఆపై చట్టవిరుద్ధంగా అనుమతులివ్వడంపై గతంలోనే ఈ విషయంపై ఆందోళన వ్యక్తమయ్యాయి. అయితే ఇప్పటివరకు ఐదంతస్తుల భవనం నిర్మాణం కూడా చకచకా పూర్తయ్యింది. టిటిడి దీనిపై చూసీచూడనట్లు ఉండటంతో కొందరు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాలతో నిర్మాణపనులు కూడా ఆగాయి. ఈ నేపథ్యంలో తిరుమలలో ఉన్న ఇతర మఠాల కంటే ఏకంగా ఓ మఠానికి ప్రాధాన్యతనిస్తూ నిబంధనలు ఉల్లంఘించడంపై శనివారం హైకోర్టు అడ్వకేట్ కమిషనర్ వివేకానందవిరూపాక్షి తిరుమలకు చేరుకున్నారు. ఆ మఠం అక్రమనిర్మాణాలపై టిటిడి రెవెన్యూవిభాగం అధికారులతో కలసి మఠం పరిసరాల్లో ఉన్న స్థలాన్ని, మరో మఠానికి చెందిన స్థలం కూడా ఆక్రమించుకున్నారనే ఆరోపణలపై ఆ స్థలాన్ని తనిఖీ చేశారు. పూర్తిగా మఠంకు సంబంధించిన వివరాలు సేకరించారు. ఈ వివరాలన్నీ హైకోర్టు అడ్వకేట్‌కు నివేదించనున్నారు. ఓ మఠం అక్రమనిర్మాణాలపై హైకోర్టులో 14వతేదీ విచారణ జరగనున్న నేపథ్యంలో శనివారం కమిషనర్ రావడం, ఇక్కడ పరిశీలించడం ఇప్పుడు సంచలనంగా మారింది. తిరుమలలో ప్రతిపక్షపార్టీలతో బాటు అమ్‌ఆద్మీకి చెందిన పార్టీ నేతలు కూడా అడ్వకేట్ కమిషనర్‌ను కలసి వివరాలు వెల్లడించారు. ఇప్పుడు తిరుమలలో ఏ మఠానికి లేనంత ప్రాధాన్యత ఓ మఠంకు కేటాయించడం, అందులోనూ అధికారపార్టీ నేతలకు ఆ స్వామి అంటకాగుతుండటం మరీ చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై తిరుమలలోని మఠం నిర్వాహకులు మాత్రం ఈ స్థలం కొనుగోలుచేశామని ,అందులోనే నిర్మాణాలు చేపట్టామని చెబుతున్నారు. మరీ 14వతేదీ హైకోర్టులో ఈ కేసు విషయంగా ఏమి తేలనుందనేది వేచిచూడాల్సిందేనని అమ్‌ ఆద్మీపార్టీ నేతలు చెబుతున్నారు.

## తిరుపతి లోక్‌సభ ఉపఎన్నికల దొంగ ఓట్ల వ్యవహారంలో మరొకరు సస్పెన్షన్

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:**రుపతి లోక్‌సభ ఉప ఎన్నికల సందర్భంగా దొంగ ఓట్ల వ్యవహారం ఇప్పటికి అధికారులను టెన్షన్‌కు గురిచేస్తోంది.ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా పలువురు అధికారు సస్పెండ్ అయ్యారు.మరొకరు తాజా సస్పెండ్ అయ్యారు. బయటి వ్యక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి తిరుపతిలో ఓటేశారంటూ విపక్షాలు ఆరోపించాయి. ఈవ్యవహారంలో ఇప్పటికే అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషాను సస్పెండ్ చేశారు. తాజాగా మరో అధికారిపై వేటు పడింది. విజయవాడ మెప్మా అసిస్టెంట్ డైరెక్టర్ చంద్ర మౌళీశ్వరరెడ్డి నేడు సస్పెండ్ అయ్యారు. 2021లో తిరుపతి ఉప ఎన్నికలు జరిగిన సమయంలో చంద్రమౌళీశ్వరరెడ్డి తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ గా ఉన్నారు. ఆతర్వాత ఆయన విజయవాడ మెప్మా అసిస్టెంట్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణపై శిక్షణ

**విజయవాడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణపై రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ఇవీఎంల నోడల్ అధికారులకు సాంకేతిక సహాయకులకు రాష్ట్ర సచివాలయంలో శిక్షణా కార్యక్రమం జరిగింది.బీహార్ గోవా రాష్ట్రాలతో పాటు లడక్ లక్షద్వీప్ పుదుచ్చేరి చండీఘర్ కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన నోడల్ అధికారులు సాంకేతిక సహాయకులు ఆన్ లైన్ ద్వారా ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిచబడిన ఈ శిక్షణా కార్యక్రమంలో ఆద్వర్యంలో నిర్వహించబడిన ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు సి ఇ ఓ ఎమ్ ఎన్ అధికారుల బృందం పాల్గొని ఇ వి ఎం ల నిర్వహణపై నోడల్ అధికారులకు సాంకేతిక సహాయకులకు సమగ్రమైన అవగాహన కల్పించారు. ఇ వి ఎం ల నిర్వహణలో ఎటువంటి సాధారణ సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనా వాటిని తక్షణమే ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశాలను ఈ శిక్షణా కార్యక్రమంలో వివరించారు. ఎన్నికలకు ముందు, తదుపరి ఇ వి ఎం లను ఏ విధంగా భద్రపర్చాలి ఎన్నికల సమయంలో వాటిని ఏ విధంగా తరలించాలి, ఇ వి ఎం ల మొదటి స్థాయి తనిఖా కమిషనింగ్ తోపాటు మొదటి, రెండవ రాండమైజేషన్ ఏ విధంగా చేయాలి, పనిచేయని ఇ వి ఎం లను ఏ విధంగా మరమ్మత్తు చేయాలి ఎన్నికల రోజు ఓట్ల లెక్కింపు రోజు వాటిని ఏ విధంగా వినియోగించాలి అనే పలు అంశాలపై శిక్షణ నివ్వడం జరిగింది. హైద్రాబాదు ఇ సి ఐ ఎల్ కు చెందిన సీనియర్ డి జి ఎం ఎ పి రాజు టెక్నికల్ మేనేజర్ ఎం శంకర్ ఇంజనీరు సి జి ఆధిత్య తదితరులతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయపు పలువురు అధికారులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఢిల్లీలో చంద్రబాబు అమిత్‌షాను కలువలేదు

### నందమూరి లక్ష్మీపార్వతి



**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలవలేదని ఆంధ్రప్రదేశ్ తెలుగు,సంస్కృతి అకాడమి చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి ఆరోపించారు. ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ..టీడీపీ నుంచి చంద్రబాబు కార్యకర్తలే తరిమేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ,జనసేన పార్టీల మధ్య ఇప్పటికీ సయోధ్య లేదని వ్యాఖ్యానించారు.పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల దారి తప్పిన బాణం అంటూ విమర్శించారు.చంద్రబాబు అంటేనే అవినీతి, అక్రమాలకు చిరునామా.ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ ఇప్పుడు ఎలా ఉంది?చంద్రబాబు దుర్మార్గాలను టీడీపీ కార్యకర్తలు గ్రహించాలి.టీడీపీలో నుండి కార్యకర్తలే చంద్రబాబును తరిమేయాలి.బీజేపీ అధికారంలోకి వస్తుందని మోదీ పార్లమెంట్‌లో చెప్పగానే చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు.గంటసేపు ఢిల్లీలో చంద్రబాబు కనపడలేదు.వెంటనే ఒకఫేక్ సర్వే బయటకు వచ్చింది.అలాంటి వ్యవహారాలు చేయటంలో చంద్రబాబు దిట్ట.ఎన్టీఆర్‌కీ,ఆయన పిల్లలకీ మధ్య చిచ్చు పెట్టిన వ్యక్తి చంద్రబాబు.ఇప్పుడు జగన్ కుటుంబంలోనూ చిచ్చు పెట్టాడు.జగన్ లాంటి వ్యక్తిని మళ్ళీ సీఎం చేసుకోవాలి.ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు అమిత్‌షాను కలవలేదు.. కలిస్తే ఆఫోటో చూపించాలి.

చంద్రబాబు అందరికీ ఒంగి ఒంగి నమస్కారాలు పెడుతున్నారు. చంద్రబాబుకు గెలుపు మీద ఆశలు లేవు.అందుకే అన్ని సీట్లనూ బీజేపీకి ఇచ్చేందుకు సిద్ధపడ్డారు.టీడీపీకి ఈఎన్నికలతో ఎండింగ్ కార్డు పడుతుంది.షర్మిల దారి తప్పిన బాణం..చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్ చదవటమే షర్మిల పని అన్నారు.

## తిరుపతిలో ఓటరు ఎఫిక్ కార్డుల తయారీలో రాజకీయనేతల పేర్లు బయటకు రావాలి



తెలుగు యువత నిరసన

**తిరుపతి,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి** దేశంలోనే ఎక్కడా,ఎన్నడూ జరగని విధంగా తిరుపతినగరంలో 2021లో జరిగిన ఎంపి ఉప ఎన్నికల్లో ఎఫిక్ కార్డులు తయారు చేసి దొంగ ఓటర్లు సృష్టించి ఓట్లు వేయించడంలో ఉన్న రాజకీయ నేతల పేర్లు బయటకు రావాలని తెలుగుయువత నాయకులు డిమాండ్ చేశారు. ఉప ఎన్నికల్లో విధులు నిర్వహించిన అప్పటి కమిషనర్ ఐడి లాగిన్‌తో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి ఎఫిక్‌కార్డులు బోగస్‌వి సృష్టించి దొంగ ఓటర్లు నమోదు చేయించారన్నారు. ఈ ఆరోపణలతో ఎన్నికల కమిషన్ ఇప్పటికే అప్పటి ఈఆర్ఒ ,కమిషనర్ గిరీషాను, తాజాగా ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డిని సస్పెండ్ చేయడంతో రాజకీయ నాయకుల పేర్లు బయటకు రావాలని తెలుగుయువత నాయకులు గగ్గోలుపెట్టారు. శనివారం ఈ వ్యవహారంపై పాత నగరపాలకసంస్థ కార్యాలయం వద్ద తెలుగుయువత రాష్ట్ర అధికారప్రతినిధి కంకణా ల రజినీకాంత్‌నాయుడు, తెలుగుయువత కార్యదర్శి ఆర్‌పి శ్రీనివాసులు, సందీప్,ఖాజాషేక్, గాలిపవన్, ప్రశాంత్, ప్రసన్న,గోపి తదితరులు ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. దొంగ ఓటర్లను తయారుచేసి ఓట్లు వేయించిన వైసిపి నేతలు ఎవరనేది ఎన్నికల కమిషన్ వెలుగులోకి తేవాలని కోరారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై సస్పెండ్‌కు గురైన గిరీషా, చంద్రమౌళీశ్వర్‌రెడ్డిలను కేంద్రఎన్నికలసంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌లను విచారణ చేయాలన్నారు.

# న్యాయ వాద వృత్తిని నైతిక విలువలతో కొనసాగించాలి

## న్యాయమూర్తులు, న్యాయవాదులు కలిసి పని చేయాలి

### సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ఆశానుద్దీన్ అమానుల్లా

**అనంతపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త బ్యూరో** న్యాయవాద వృత్తిని నైతిక విలువలతో కొనసాగించాలి. కక్షిదారులకు న్యాయం అందించే విషయంలో న్యాయవాదులకు, న్యాయమూర్లకు సమాన పాత్ర ఉంటుంది. న్యాయ వాదులు, న్యాయమూర్తులు వేరువేరు క ఆదని ఇద్దరూ కలిసి పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ఆశానుద్దీన్ అమానుల్లా పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని జెఎన్టఇయు ఎన్టీఆర్ ఆడిటోరియంలో శనివారం వర్క్‌షాప్ ఫర్ యంగ్ అడ్వకేట్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ అశానుద్దీన్ అమానుల్లా, గౌరవ అతిథులుగా న్యూఢిల్లీ, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, న్యూఢిల్లీ సుప్రీం కోర్టు ఆప్ ఇండియా జడ్జి జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా హై కోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జడ్జిలు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, జస్టిస్ వి.దుర్గా ప్రసాద్‌రావు, జస్టిస్ కె.సురేష్‌రెడ్డి, జస్టిస్ డాక్టర్ కె.మన్మథరావు, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి, జస్టిస్ బి.శ్యామసుందర్, చెన్నై బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్ అండ్ అడ్వకేట్ ఎస్.ప్రభాకర్, ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు, ఏపి స్టేట్ బార్‌కౌన్సిల్ వైస్ చైర్మన్ కె.రామజగదీశ్వరరావు, అనంతపురం జిల్లా అండ్ సెషన్స్ జడ్జి జి.శ్రీనివాస్, బార్ అసోషియేషన్ ప్రెసిడెంట్ కె.విశ్వనాథ్‌రెడ్డి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఏ.రామిరెడ్డి, సీనియర్ అడ్వకేట్ గురు ప్రసాద్, సీనియర్, యువ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ అశానుద్దీన్ అమానుల్లా ఇంపార్టెన్స్ ఆఫ్ ఎథిక్స్ ఇన్ లీగల్ ప్రొఫెషన్ అనే అంశంపై ప్రసంగించారు. గత రెండు, మూడు దశాబ్దాల కిందట న్యాయవాదులే ప్రజా ప్రతినిధులుగా, కీలకమైన రంగాల్లో రాణించేవారని, కారణం న్యాయవాద వృత్తిపట్ల ప్రజలకు ఉన్న గౌరవం, నమ్మకం అలాంటిదని, తాజాగా యువ న్యాయవాదులు ఆ తరహా నైతిక విలువలు పెంపొందించుకోవాలని కోరారు. సామాజిక స్పృహతో పాటు నైతిక విలువలు పెంపొందించుకుంటేనే న్యాయవాదులు వృత్తిలో రాణిస్తారన్నారు. సమాజంలో అత్యంత విలువైన, సమాజ సేవకు దోహదపడే న్యాయవాద వృత్తిలో నైతిక విలువలు పాటించడం ముఖ్యమన్నారు. వృత్తిలో అత్యున్నతంగా ఎదగడానికి ఎలాంటి సత్వర మార్గాలు లేవని, అవి కేవలం తాత్కాలికంగా మాత్రమే ఉపశమనం కలుగుతుందని, సుదీర్ఘకాలం పాటు అంకితభావంతో కృషి చేస్తేనే విజయం సాద్దిస్తుందన్నారు. అంతిమంగా ఉత్తమ న్యావాదిగా గుర్తింపు దక్కితేనే వృత్తిలో సఫలీకృతమైనట్లు భావించాలన్నారు. మనకు కక్షిదారుడు (క్లైయింట్) ముఖ్యం కావచ్చు, కానీ మనం వాదిస్తున్న కేసు కచ్చితమైనదా..? కాదా..? అనే అంశం మనకు మాత్రమే తెలుస్తుందన్నారు. న్యాయవాద వృత్తి సవాళ్లతో కూడుకున్న పని అని, కేసులోతుల్లోని వివరాలు తెలుసుకునేందుకు న్యాయమూర్తులు, న్యాయవాదులకు పలు ప్రశ్నలు వేస్తుంటారని, ప్రశ్నలు వేసిన కారణంగా కోర్టు తమకు వ్యతిరేకంగా ఉందని న్యాయవాదులు భావించకూడదన్నారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తులు, తీర్పులిచ్చే విషయంలో తీవ్ర ఒత్తిడికి గురువుతుంటారని పేర్కొన్నారు. తమ తీర్పుల ద్వారా కక్షిదారులకు అన్యాయం జరగకూడదని భావిస్తుంటారని తెలిపారు. తీర్పు చెప్పడం తేలికైన విషయం కాదని వ్యాఖ్యానించారు.



సదస్సులో మాట్లాడుతున్న సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ఆశానుద్దీన్ అమానుల్లా

**న్యాయవాదులకు కట్-కాఫీ-పేస్ట్ వద్దు-జస్టిస్ ప్రశాంత్‌కుమార్ :**

న్యూఢిల్లీ, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ఎఫెక్టివ్ కోర్టురూమ్ అడ్వొకసీ అనే అంశంపై మాట్లాడుతూ.. సమర్థవంతమైన న్యాయవాదం దక్కాలంటే చట్టం దృష్టిలో అందరూ సమానమేనని భావనతో న్యాయవాదులు వృత్తిని ఆరంభించాల న్నారు. కేసు గురించి న్యాయమూర్తిని కేవలం 4 నుంచి 5 నిమిషాల్లోనే ఒప్పించగలన్నారు. ప్రస్తుత కాలంలో న్యాయవాదులు కట్, కాపీ, పేస్ట్ విధానం వినియోగిస్తున్నారని, ఈ విధానంతో సబ్జెక్టు పట్ల నిష్ణాతులు కాలేరని, కృత్రిమ మేదస్సు వినియోగించకుండా అంకితభావంతో కృషి చేయాలన్నారు.

## భార్యా బిడ్డలను చంపిన రామకృష్ణ ఆత్మహత్య

### యాడికిలో జరిగిన ఘటన

**యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** 'నేను కూడా శాశ్వతంగా లేకుండా పోతున్నాను. నన్ను క్షమించు చంద్రావత్మి' అంటూ చేతిపై చివరి రాతలు రాసుకొని రైలు కిందపడి బలవన్మరణం పొందాడు యాడికిలో భార్య, బిడ్డలను చంపిన హంతకుడు రామకృష్ణ. అంతర్జాల జూదమనే వ్యసనానికి బానిసై, ఆర్థిక ఒత్తిళ్లు తాళలేక భార్య, బిడ్డను చంపి తాను కూడా బలవన్మరణానికి పాల్పడటంతో వారి పెద్దకూతురు శానిత కృష్ణ సర్వం కోల్పోయి అనాథలా మిగిలింది. చరవాణిలో ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడుతూ చేసిన కష్టమంతా అందులోనే కోల్పోతుంటే చూడలేక ఆవేదన వ్యక్తం చేసిన భార్య చంద్రావతిని చంపి, అభం శుభం తెలియని 9 నెలల చైత్రిక కృష్ణపై 10 కిలోల బియ్యం బస్తా ఉంచి ఊపిరి తీసిన రామకృష్ణ మానసిక స్థితి ఎంత దౌర్భల్యంగా మారిందోనని బంధువులు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. హతులు చంద్రావతి, చైత్రిక కృష్ణల మృతదేహాలను చూసిన తర్వాత రామకృష్ణ బంధువుల్లో ఒకరు అతను కూడా ఎక్కడో చోట చనిపోయి ఉంటాడని శుక్రవారమే వ్యాఖ్యానించడం గమనార్హం. భార్య, బిడ్డల మృతదేహాలకు శవపరీక్ష కూడా పూర్తి కాకనే రామ కృష్ణ కూడా తాడిపత్రి మండలం పెద్దపొలమడ వద్ద రైలుకింద పడి బలవన్మరణం పొందాడు. ఆత్మహత్యకు పాల్పడుతూ చేతిపై "నేను కూడా శాశ్వతంగా లేకుండా పోతున్నాను. నిన్ను కాపాడుకోలేక పోయాను. నన్ను క్షమించు చంద్రావత్మి' అంటూ రాసుకొని రైలుకింద పడ్డాడు. సమా చారం అందుకున్న రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నారు. తల్లి, చెల్లి ఎందుకు చని పో యారో తెలి యని అయోమయంలో ఉన్న పెద్దకూతురు శానిత కృష్ణ ఇప్పుడు తండ్రిని కూడా కోల్పోయి అనాథగా మిగిలింది. ఒక వ్యక్తి వ్యసనానికి మూడు ప్రాణాలు బలయ్యాయని స్థానికులు చర్చించుకోవడం కనిపించింది.



రామకృష్ణ (ఫైల్‌ఫొటో)

## జైల్లో ఉన్న ఇమ్రాన్ ఖాన్‌కు
# భారీ ఊరట
### 12 కేసుల్లో బెయిల్..
### అయినా జైల్లోనే!



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 10:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు భారీ ఊరట లభించింది. గతేడాది మే 9 నాటి అల్లర్ల కేసులో తీవ్రవాద నిరోధకకోర్టు శనివారం బెయిల్ మంజూరు చేసింది. ఇమ్రాన్‌ఖాన్ అరెస్ట్‌కు నిరసనగా ఆయన మద్దతుదారులు సైనిక కార్యాలయాలపై దాడికి తెగబడి ఆస్తుల ధ్వంసం చేశారు. దీంతో ఇమ్రాన్‌తోపాటు పాక్ మాజీ మంత్రి షా మెహమూద్ ఖురేషీలపై డజనుకు పైగా కేసులు నమోదైనాయి. ఈ కేసులో అరెస్టయిన పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ అధినేతకు రూ.5 లక్షల పూచీకత్తుపై ఎటిసి జడ్జి మాలిక్ ఇజాన్ అసిఫ్ బెయిల్ మంజూరు చేశారు.

పాక్ సైనిక జనరల్ ప్రధాన కార్యాల యాలు, ఆర్మీ మ్యూజియంపై దాడి సహా 12 కేసుల్లో మాజీ ప్రధానికి బెయిల్ లభించినట్లు పాక్ మీడియా పేర్కొంది. ఈ కేసుల్లో ఇమ్రాన్‌కు బెయిల్ లభించినా ఆయనకు జైల్లో ఉండాల్సిన పరిస్థితి ఎందుకంటే ఇప్పటికే తోషఖానా, అధికారిక రహస్యాల లీక్ కేసుల్లో దోషిగా తేలిన ఆయనకు 20 యేళ్ల జైలుశిక్షపడింది. పాక్ సార్వత్రిక ఎన్నికల్లో ఇమ్రాన్‌ఖాన్ పార్టీ బలపరిచిన స్వతంత్రులు సత్తా చాటిన విషయం తెలిసిందే. పిటిఐ మద్దతుతో దాదాపు 100 మంది ఇండిపెండెంట్లు విజయం సాధించారు. ఫలితాలు వెలువడిన మర్నాడే ఇమ్రాన్‌కు ఊరట దక్కడం విశేషం.

ఇక, ఇదే కేసులో షా మొహమూద్ ఖురేషికి కూడా బెయిల్ లభించింది. ఇద్దరినీ కోర్టు ముందు హాజరు పరచగా మాజీ ప్రధాని తనను మే 9న ఇస్లామాబాద్ హైకోర్టు ప్రాంగణంలో అక్రమంగా అరెస్టు చేశారని న్యాయమూర్తికి తెలియజేశారు. అవినీతి కేసులో అరెస్టయిన తర్వాత చెలరేగిన మే 9 నాటి హింసాకాండకు సంబంధించి ఖాన్‌పై పలుకేసులు నమోదయ్యాయి. రావల్పిండిలో నమోదైన కేసుల్లో జనరల్ హెడ్‌క్వార్టర్స్ గేటుపై దాడి, కార్యాలయంలోఅల్లర్లు, ఇతర కేసులు ఉన్నాయి. ఎఫ్ఐఆర్‌లో తనపై చేసిన ఆరోపణలను ఖాన్ ఖండించారు. అంతకుముందు, అడియాలా జైలు నుంచి విడుదలైన తర్వాత ఈ దాడికి సంబంధించిన కేసులో ఖురేషిని పంజాబ్ పోలీసులు అరెస్ట్ చేశారు.

# పాకిస్థాన్‌లో నవాజ్ సంకీర్ణమే!

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 10:** రెండు రోజుల నుంచి ప్రక్రియ జరుగుతున్నప్పటికీ పాకిస్థాన్ ఇప్పటికీ ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. ఈ క్రమంలో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇటు పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ (పీటీఐ) ..అటు పాకిస్థాన్ ముస్లిం లీగ్ వేటికవే విజయాన్ని ప్రకటించుకున్నాయి. ప్రస్తుతానికి ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. దేశంలో రాజకీయ, ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకువచ్చేందుకు మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పీఎంఎల్-ఎన్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ కలిసి పనిచేయాలని అంగీకారానికి వచ్చాయి. దీనిలో భాగంగా ఇరు పక్షాలకు చెందిన నేతలు లాహోర్‌లో సమావేశమయ్యారు. ఈ మేరకు స్థానిక మీడియా వెల్లడించింది. ప్రభుత్వ ఏర్పాటుపై తమ అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపింది. ఇదిలా ఉండగా.. తమ పార్టీ అగ్రనేత ఇమ్రాన్ ఖాన్ ఏఐ జనరిలేటెడ్ ప్రసంగాన్ని పిటిఐ పార్టీ విడుదల చేసింది. దేశప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించినట్లుగా ఆ వీడియోలో ఉంది. మీ

## పొత్తుకు భుట్టో పార్టీ ఓకే!



ఓట్ల వల్ల లండన్ ప్లాన్ విఫలమైంది. పాకిస్థానీ ప్రజలు ఆయన్ను విశ్వసించడంలేదు. మీ ఓటు శక్తి ప్రతి ఒక్కరూ చూశారు. ఇప్పుడు ఇప్పుడు పోలింగ్ ఫలితాన్ని రక్షించుకోవాల్సి ఉంది. భారీగా నమోదైన పోలింగ్ ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరిచింది. ఆయన 30 సీట్లు వెనుకబడినప్పటికీ విక్టరీ ప్రసంగాన్ని చేసిన తెలివితక్కువ నాయకుడు షరీఫ్‌అని ఇమ్రాన్ అన్నారు. ఎన్నికల నిర్వహణ విజయవంతమైందంటూ ఆర్మీచీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలు, ప్రజాస్వామ్యం ప్రజలకు సేవ చేయడానికేనని అన్నారు. 'స్వప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. 25కోట్లమంది ప్రజల కోసం ఆరాచక పాలనకు దూరంగా స్థిరమైన ప్రభుత్వం ఏర్పడాలి' అని వ్యాఖ్యలు చేశారు. మరోవైపు, కేంద్రం, రాష్ట్రాల్లో ప్రభుత్వ ఏర్పాటుకు ఇమ్రాన్ పార్టీ కూడా మిత్రపక్షాలతో చర్చలు జరుపుతోంది. ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం.. ఇమ్రాన్ బలపరిచిన అభ్యర్థులు 99 సీట్లలో విజయం సాధించారు.

పీఎంఎల్-ఎన్ 71, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ 53, ఇతర చిన్న పార్టీలు 27 స్థానాలను దక్కించుకున్నాయి. ఇంకా 15సీట్లలో ఫలితం వెల్లడికావాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. ఓటింగ్ ముగిసి 40 గంటలు గడుస్తున్నా ఇంత వరకు ఎన్నికల ఫలితాలపై స్పష్టమైన ప్రకటన రాలేదు. దీనిపై అంతర్జాతీయ సంస్థలు, ప్రపంచ దేశాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.

## అన్నిస్థానాల్లోను ఆమ్ ఆద్మీ అభ్యర్థులే పోటీ
### పంజాబ్‌లో స్పష్టం చేసిన సిఎం అరవింద్ కేజ్రీవాల్



**ఖన్నా, ఫిబ్రవరి 10:** పంజాబ్‌లోని 13 లోక్‌సభ స్థానాల్లోను ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులే పోటీచేస్తారని ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ స్పష్టంచేసారు. ఛండీఘర్‌లో ఉన్న ఒక పార్లమెంటరీ స్థానంలో కూడా ఆప్ అభ్యర్థి పోటీలో ఉంటారని స్పష్టంచేసారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో ఇంటికే రేషన్ కార్యక్రమంలో పాలొనగన్న ఆప్ జాతీయ కార్యదర్శి కేజ్రీవాల్‌మాట్లాడుతూ రెండేళ్ల క్రితమే మీరు మమ్మల్ని ఆశీర్వదించారని, 117 స్థానాలకు 92 స్థానాలల్లో ఆప్ అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారని అన్నారు. మళ్లీ ఈరోజు కూడా లోక్‌సభ ఎన్నికల్లో మమ్మల్ని ఆశీర్వదిస్తే ప్రజల అభీష్టాలకు అనుగుణంగా మా అభనయర్థులు నడుచుకుంటారని స్పష్టంచేసారు. పదినుంచి 15 రోజుల్లో ఆప్ తమ అభ్యర్థులను ప్రకటిస్తుందని, మొత్తం 14 స్థానాల్లోను పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. పంజాబ్ లోని భగవంత్‌మాన్ ప్రభుత్వం గడచిన రెండేళ్లలో ఎంతో అభివృద్ధిచేసిందని గుర్తుచేసారు. గడచిన 75 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక మంచిపని చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అకాలిదళ్‌కూడా అనేక ఏళ్లుపాలించిందని, వారు కూడా చేసిన మంచి పని ఒక్కటి చెప్పాలని ప్రశ్నించారు. అందుకోసమే ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ మెజార్టీ ఇచ్చి ఆశీర్వదించారని, మళ్లీ లోక్‌సభ ఎన్నికల్లోకూడా ఆప్‌ను ఆశీర్వదించాలని మరిన్ని ప్రజోపయోగ పనులుచేపట్టే వీలుంటుందని చెప్పారు.

# జీవిత ఖైదు శిక్షకు జీవితాంతం జైలేనా?
## సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** జీవిత ఖైదు శిక్షకు సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. అయితే జీవిత ఖైదు లేదా యావజ్జీవ కారాగార శిక్ష అంటే జీవితాంతం శిక్ష అనుభవించాలా చనిపోయే వరకు జైలులోనే ఉండాలా లేదా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సిఆర్పిసి సెక్షన్ 432 కింద ఆ శిక్షను రద్దు చేయడంగానీ, ఆ శిక్షపై రెమిషన్ ఇవ్వవచ్చా అనే విషయంపై స్పష్టతకోరుతూ జీవిత ఖైదు శిక్షపడిన చంద్రకాంత్‌ఝా అనే వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలోనే దీనిపై స్పందన తెలియజేయాలని ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈ క్రమంలోనే యావజ్జీవ శిక్షకు సరైన నిర్వచనం కోరుతూ దాఖలైన పిటిషన్ పరిశీలనకు సుప్రీంకోర్టు అంగీకరించింది. 2006, 2007లలో తీహార్ జైలు బయట ముగ్గురిని హత్య చేసిన కేసులో చంద్రకాంత్ ఝా అనే వ్యక్తి దోషిగా తేలడంతో అతనికి కోర్టు యావజ్జీవ శిక్ష విధించింది. ఈ క్రమంలోనే జీవితఖైదు గురించి సుప్రీంకోర్టును ఆశ్రయించిన చంద్రకాంత్ ఝా ఈ యావజ్జీవ కారాగార శిక్ష గురించి ప్రశ్నించారు. ఈ జీవితఖైదు అంటే జీవితాంతం శిక్ష అనుభవించాలా లేక సిఆర్‌పిసి సెక్షన్ 432ని ఉపయోగించుకుని ఆ శిక్షను తగ్గించడం లేదా రెమిషన్ మంజూరు చేయడం చేయవచ్చా అనే విషయాన్ని స్పష్టం చేయాలంటూ సుప్రీంకోర్టులో చంద్రకాంత్ ఝా పిటిషన్ దాఖలు చేశారు. చంద్రకాంత్ ఝా పిటిషన్‌పై స్పందన కోరుతూ జస్టిస్ హృషికేశ్‌రాయ్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లాయర్ రిషి మల్హోత్రా ద్వారా దాఖలు చేసిన ఈ పిటిషన్‌లో ఐపిసి సెక్షన్లు 302, 201 కింద తనకు శిక్ష విధించినట్లు చంద్రకాంత్ ఝా తెలిపారు. మూడు హత్యలకు సంబంధించిన కేసుల్లో తనకు ట్రయల్ కోర్టు విధించిన మరణశిక్షను ఢిల్లీ హైకోర్టు గతంలో యావజ్జీవ కారాగార శిక్షకు తగ్గించిందని పిటిషనర్ పేర్కొన్నారు. ఐపిసిలోని సెక్షన్ 302, 2 శిక్షలను స్పష్టంగా పేర్కొందని, ఒకటి మరణశిక్ష, రెండోది యాజవజ్జీవ కారాగార శిక్ష అని చంద్రకాంత్ ఝా తెలిపారు. ఈ 2 మినహా మరే ఇతర శిక్షను ఇందులో పేర్కొనలేదన్నారు. ఈ క్రమంలోనే యావజ్జీవ కారాగార శిక్షను జీవితాంతం వరకు అని పేర్కొంటే అది దోషిగా ఆ వ్యక్తి ప్రాథమిక హక్కును ఉల్లంఘించినట్లేనని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు రెమిషన్ కింద అందించే శిక్ష తగ్గింపు అవకాశాలను వారికి దక్కకుండా చేయడమేనని పేర్కొన్నారు. దీనిపై స్పందన తెలియజేయాలంటూ ధర్మాసనం ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసు ఇచ్చింది.

### 'ఆర్యన్‌ఖాన్ కేసు'లో
## లంచం ఆరోపణలు
### సమీర్‌వాంఖడేపై ఇడి కేసు

**ముంబయి, ఫిబ్రవరి 10:** బాలీవుడ్ నటుడు షారుక్‌ఖాన్ కుమారుడు అర్యన్‌ఖాన్‌ను డ్రగ్స్ కేసులో నిందితుడిగా చేర్చకుండా ఉండేందుకు లంచం అడిగారంటూ ఎన్‌సిబి మాజీ జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడేపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఇప్పటికే సిబిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఆ వివరాల ఆధారంగా ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా కేసు నమోదు చేసింది. వాంఖడేపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎఫ్ఆర్ఐ నమోదు చేసినట్లు అధికారిక వర్గాలు శనివారం వెల్లడించాయి. అంతేగాక, పలువురు ఎన్‌సిబి మాజీ అధికారులకు సమన్లు జారీ చేసినట్లు తెలిపాయి. వాంఖడే ఎన్‌సిబి ముంబయి జోనల్ డైరెక్టర్‌గా ఉన్నప్పుడు 2021 అక్టోబరులో డ్రగ్స్ పార్టీకి సంబంధించిన కేసులో ఆర్యన్‌ఖాన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అది అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆ కేసులో ఆర్యన్ ఖాన్‌కు ఎన్‌సిబి క్లీన్‌చిట్ ఇచ్చింది. ఆ తర్వాత వాంఖడేపై పలు ఆరోపణలు రావడంతో జోనల్ డైరెక్టర్ పదవి నుంచి బదిలీచేసి, విచారణ చేపట్టారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆర్యన్‌ఖాన్‌ను డ్రగ్స్ కేసులో నిందితుడిగా చేర్చకుండా ఉండేందుకు వాంఖడేతో పాటు మరో నలుగురు షారుక్ నుంచి రూ.25 కోట్లు లంచం డిమాండ్ చేశారని సాక్షిగా ఉన్న వ్యక్తులు బయటపెట్టారు. దీంతో అంతర్గత దర్యాప్తుచేపట్టిన ఎన్‌సిబి ఆ వివరాలను సిబిఐకి అందించింది. అనంతరం వాంఖడేపై కేంద్ర దర్యాప్తు సంస్థ కేసు నమోదు చేసింది. అతడికి ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని దర్యాప్తులో తేలింది.




## కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంటిపై ఇడి దాడులు

**బెంగళూరు, ఫిబ్రవరి 10:** మనీలాండరింగ్ కేసులో భాగంగా బళ్లారి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే భరత్ రెడ్డితో పాటు మరికొందరిపైనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేపట్టింది. కర్ణాటకలోని ఆరు ప్రాంతాల్లో ఏకకాలంలో శనివారం ఇడి ఈ దాడులు జరిపినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. మనీలాండరింగ్ కేసులో ఎమ్మెల్యేపై కర్ణాటక పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భరత్‌రెడ్డి నివాసం, కార్యాలయంతో పాటు కర్ణాటక, తెలంగాణలోని ఆయన సన్నిహితుల ఇళ్లల్లోను సోదాలు జరుగుతున్నాయన్నారు. బళ్లారి, బెంగళూరులోని ఆయన నివాసాల్లో దర్యాప్తు సంస్థ అధికారులు సోదాలు చేశారు. భూ ఒప్పందాలకు సంబంధించి అవకతవకలు జరిగాయని నిరూపించడానికి తగిన ఆధారాలు ప్రస్తుతం ఇడి వద్దఉన్నాయి. ఆయనతో సంబంధమున్న పలు మైనింగ్, క్వారీ సంస్థలపైనా ఏజెన్సీ విచారణ జరుపుతోంది. గతంలో ఆయన తన పుట్టినరోజు సందర్భంగా బళ్లారి నగరమంతా కుక్కర్‌లను పంపిణీ చేసిన విషయం తెలిసిందే.

## సల్మాన్‌కుర్షీద్ సతీమణికి ఇడి నోటీసులు!

**లక్నో, ఫిబ్రవరి 10:** కాంగ్రెస్ నాయకుడు సల్మాన్ కుర్షీద్ భార్య లూయిస్ కుర్షీద్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మనీలాండరింగ్ అభియోగాలునమోదుచేసారు. ఆమెస్థాపించిన ట్రస్టు ద్వారా ఇచ్చిన కృత్రిమ అవయవాల పంపిణీకింద ఇచ్చిన ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసారన్న ఆరోపణలు ఆమెపై వచ్చాయి. ఇందుకోసం ఆమె ఈనెల 15వ తేదీ లక్నోలోని ఇడి కార్యాలయానికివచ్చి వాంగ్మూలం ఇవ్వాలని ఇడి అధికారులు సమన్లు జారీచేసారు. అవినీతి నిరోధకచట్టం, మనీలాండరింగ్ నిరోధక చట్టం సెక్షన్లకింద కేసులు నమోదుచేసారు. ఇందుకు సంబంధించి తమ వివరణ ఇవ్వాలని ఇడి నోటీసులు జారీచేసింది. రెండురోజుల క్రితమే ఉత్తర ప్రదేశ్‌లోని బరేలిలో ఉన్న ఎంపి ఎమ్మెల్యే కోర్టు లూయిస్ కుర్షీద్‌పై అరెస్టు వారంట్ జారీచేసింది. ఆమెతోపాటు మరో నిందితుడికి కూడా సమన్లు జారీచేసారు. అంతేకాకుండా ఈనెల 16వ తేదీకి విచారణను వాయిదా వేసింది. యుపిఎ హయాంలో సల్మాన్ కుర్షీద్ కేంద్రమంత్రిగా పనిచేసారు. ఇడి కొత్త కేసును 2017లో రాష్ట్ర పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా నమోదుచేసారు. ప్రత్యేక పబ్లిక్‌ప్రాసిక్యూటర్ అచింత్య ద్వివేది మాట్లాడుతూ 2009-10 సంవత్సరంలో వికలాంగులకు డా.జకీర్ హుస్సేన్ ఛారిటబుల్ ట్రస్టు కృత్రిమ అవయవాలు ఇతర ఉపకరణాలను పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేసింది.

భోజిపుర ప్రాంతంలో ఈట్రస్టు లూయిస్ కుర్షీద్ ఛైర్మన్‌గా నిర్వహిస్తున్నారు. ట్రస్టుపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. నకలీ ముద్రలు, సంతకాలను ఉపయోగించి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసారన్న ఆరోపణలు నమోదయ్యాయి.

## కళ్లికోట రాణి సుగుణకుమారిదేవ్ కన్నుమూత
### పదిపర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన రాజకుటుంబీకురాలు



**చెన్నై, ఫిబ్రవరి 10:** ఒడిశా రాజకీయాల్లో సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా పనిచేసిన వి.సుగుణ కుమారి దేవ్ శనివారం తుదిశ్వాస విడిచారు. 1936 సంవత్సరంలో జన్మించిన సుగుణ కుమారి ఒడిశా బిజెడి రాజకీయాల్లోకీలకంగా వ్యవహరించారు. కబిసూర్యనగర్ నియోజకవర్గంనుంచే అమె అత్యధిక పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారు. కళ్లికోట రాజవంశానికి చెందిన సుగుణకుమారి రాజా రామచంద్ర మర్దాజా దేవ్ కోడలుగా వచ్చారు. 15వ ఒడిశా అసెంబ్లీలో ఆమె ప్రొటెమ్ స్పీకర్‌గా కూడా పనిచేసారు. 87ఏళ్ల వయసులో ఆమె వృధ్ధాప్యసమస్యలతోనే అస్వస్థతకు లోనయినట్లు చెపుతున్నారు. మొట్ట మొదటిసారిగా ఒడిశా అసెంబ్లీకి 1963లో ఎన్నికయిన ఆమె అప్పటినుంచి నిరంతరం ఎన్నికవుతూనే వచ్చారు. గంజామ్ రాజకీయాల్లో రాజకుటుంబాలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. అర్ధశతాబ్దానికిపైగా ఆమె బిజెడి రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారు. గంజామ్, గజపతినగరం జిల్లాల్లో అత్యంత రాజకీయ ప్రాధాన్యత ఉన్నందున ముగ్గురు రాజకుంబీకులమధ్యనే పోటీ నడిచింది. కళ్లికోట, కబిసూర్యనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుగుణకుమారిదేవ్ పరపతి పలుకుబడి ప్రతిష్ట ఎంతోకీలకంగా పనిచేసాయి. అందువల్లనే ఎనిమిది సార్లు కళ్లికోటనుంచి రెండుపర్యాయాలు కబిసూర్యనగర్ అసెంబ్లీ నియోజకవర్గాలనుంచి పోటీచేసి గెలిచారు. ఆరోగ్యం క్షీణిస్తుండటంతో ఆమె చెన్నైలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శనివారం కన్నుమూసారు.

ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ మరో ఇద్దరు సీనియర్ మంత్రులు చెన్నైకు బయలుదేరి వెళ్లారు. ఆమె ఆరోగ్యంపై ఆసుపత్రి వర్గాలను వాకబుచేసారు. మంత్రిగా ఆఫర్ వచ్చినప్పటికీ ఆమె నిరాకరించారు. పార్టీరహితంగా ఆమెకు ప్రజానీకంలో ఎంతో గౌరవం ఉంది. కళ్లికోట రాణిగా ఆమెను పేర్కొంటుంటారు. అసెంబ్లీలోని స్పీకర్ ఆసనాన్ని ఈ రాజకుటుంబమే బహూకరించిందని చెపుతారు. సుగుణ కుమారి మద్రాస్ వర్సిటీనుంచి మాస్టర్స్ డిగ్రీ పొందారు. స్టాంపుల సేకరణ, ఇంటీరియర్ డెకొరేషన్, డ్రైవింగ్, పుస్తకపఠనం, రచనా వ్యాసంగం అంటే ఎక్కువ మక్కువ చూపుతారు. టెన్నిస్, సైక్లింగ్, టేబుల్‌టెన్నిస్ క్రికెట్‌పట్ల ఎక్కువ ఆసక్తిచూపించేవారు. ఆమె మృతిపట్ల పార్టీరహితంగా ప్రముఖులు ఘననివాళి అర్పించారు.

## కలుషిత ఆహారంతిని ఇద్దరుకార్మికులు మృతి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామంలోని ఎంఎస్ఆర్ ఇటుక బట్టీ, రంగాపూర్‌లో ఎస్‌విసి ఇటుక బట్టీలో పని చేస్తున్న కార్మికులు కలుషిత ఆహారం తిని 35 మంది కార్మికులు అస్వస్తతకు గురి కావడంతో ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు కార్మికులు మృతి చెందగా, 33 మందికి అస్వస్థత కాగా పలువురు కార్మికుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో కరీంనగర్, పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కరీంనగర్ ఆసుపత్రిలో ఇద్దరు కార్మికులు చంద్రశేఖర్ భారీహా (60) సంవత్సరాలు, లలితా మాజీ (26)లు మృతి చెందారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో 16 మంది చికిత్స పొందుతుండగా వారిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. అస్వస్థతకు గురైన మరో నలుగురు కార్మికులు పెద్దపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న వారిలో చంద్రకాంతి, పింగల్ ముండా, పోర్తంబిరియా, చెంచోరా ఉన్నారు. సమాచారం అందుకున్న బసంతనగర్ ఎస్ఐ ఆసుపత్రికి చేరుకొని బాధితులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు. శుక్రవారం చనిపోయిన మృతురాలు చంద్రశేఖర బారీహా మృతదేహాన్ని గుట్టు చప్పుడు కాకుండా ఇటుక బట్టి యాజమానులు అంత్యక్రియలు నిర్వహించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్ రాఘవాపూర్ లోని కార్మికులు నివసిస్తున్న ఇటుకబట్టి స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. వారి నుంచి ఎప్పుడెప్పుడు ఏ ఆహార పదార్థాలు తిన్నారు అని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## 'ఆయన్ను అవమానిస్తే సహించన్ను: ఖర్గేపై ధన్‌ఖడ్ ఫైర్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 10:** ఆర్ఎల్‌డీ అధినేత జయంత్ చౌదరి మాట్లాడడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేయడం రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆగ్రహానికి కారణమైంది. అసలేం జరిగిదంటే.. భారత మాజీ ప్రధాని చౌధరి చరణ్‌సింగ్‌కి కేంద్ర ప్రభుత్వం 'భారత రత్న' ప్రకటించిన విషయం తెలిసిందే. తన తాను పురస్కారంతో గౌరవించిన కేంద్రానికి ఆయన మనవడు జయంత్ చౌధరి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు నేటితో ముగియనున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతుండగా మధ్యలో మల్లికార్జున ఖర్గే అడ్డుకున్నారు. 'భారతరత్నతో నాయకులను సత్కరించడంపై ప్రస్తుతం చర్చ జరగడం లేదు. సభలో సభ్యుడు ఒక అంశంపై మాట్లాడులనుకుంటే. దినికి ముందు మీరు ఏ నియమం ప్రకారం మాట్లాడుకుంటున్నారు అని అడుగుతారు. ఇప్పుడు జయంత్ ఏ నియమం ప్రకారం అనుమతి పొందారో నేను తెలుసుకోవాలనుకుంటున్నారు. అలాంటి అనుమతి మాకు ఇవ్వండి. మేమూ వినియోగించుకుంటాము, రూల్స్ అనేవి న్యాయబద్ధంగా ఉండాలి. మీకు నచ్చినట్లు అమలు చేయడం కాదు. ఆయన వ్యాఖ్యలపై జగదీప్ అగ్గిమీద గుగ్గిలమయ్యారు.

'మీరు చరణ్‌సింగ్‌ను అవమానించారు. ఆయన వారసత్వాన్ని కూడా అవహేళనచేశారు. ఆయన్ను అవమానిస్తే నేనుసహించను. సభలో ఇలాంటి భాషను వినియోగించడం ఆమోదయోగ్యం కాదు. చరణ్‌సింగ్ కోసం మీ వద్ద కాస్తసమయంకూడాలేదా. మీ ప్రవర్తనతో సభలో ఇటువంటి గందరగోళ వాతావరణం సృష్టించి దేశంలోని ప్రతి రైతును బాధపెడుతున్నారు. ఈ చర్యతో మనమంతా సిగ్గుతో తలదించుకోవాల న్నారు. అనంతరం ఖర్గే మాట్లాడుతూ.. దేశ మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చరణ్‌సింగ్ సహా శాస్త్రవేత్త ఎమ్ఎస్ స్వామినాథ్‌లను 'భారత రత్న' వరించడం గర్వించదగ్గ విషయమంటూ ముగ్గురికీ సెల్యూట్ చేశారు.

## నికిల్‌వాగ్లేపై దాడికేసులో పుణే పోలీసుల ఎఫ్ఐఆర్

**పుణే, ఫిబ్రవరి 10:** జర్నలిస్టు నిఖిల్ వాగ్లే కారుపై దాడికేసులో పోలీసులు బిజెపి కార్యకర్తలపై కేసునమోదుచేసారు. నిషేధపుటు త్తర్వులు ఉల్లంఘించారని కేసులోపేర్కొన్నారు. ప్రధాని మోడీ, ఎల్‌కె అద్వానిలపై నిఖిల్ వాగ్లే చేసిన వ్యాఖ్యలకు నిరసన తెలుపుతూ బిజెపి కార్యకర్తలు ఉద్రిక్తతలను రెచ్చగొట్టారు. అద్వానికి భారతరత్న పురస్కారం నేపథ్యంలో వాగ్లే చేసిన వ్యాఖ్యలపై కార్యకర్తలు రెచ్చిపోయారు. కారుపై ఇంకును జల్లారు. కారులో వాగ్లేతోపాటు అసీమ్ సరోద్, విశ్వంభర్ చౌదరి ఉన్నారని, పోలీస్ రక్షణతో నిర్భయ్‌భానో కార్యక్రమానికి హాజరవుతుండగా బిజెపికార్యకర్తలు అడ్డుకుని దౌర్జన్యంచేసినట్లు పోలీసులు ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. పార్వతి పోలీస్ స్టేషన్‌పరిధిలో జరిగినందున ఐపిసి 147, 336 సెక్షన్లకింద కేసులునమోదుచేసినట్లు అధికారులు తెలిపారు.

## అమీర్‌పేట్ దారిదోపిడీపై వీడిన మిస్టరీ
### ఆరుగురు నిందితుల అరెస్టు...చోరీ సొత్తు జప్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** నగరంలోని అమీర్‌పేట్‌లో ఈ నెల నాలుగవ తేదీ రాత్రి జరిగిన దారిదోపిడీ కేసుపై మిస్టరీ వీడింది. ఈ దోపిడికి పాల్పడిన ఆ రుగురు నేరగాళ్లను పోలీసులు అరెస్టు చేయడంతో పాటు నిందితుల వద్దనుంచి చోరీసొత్తును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను పంజాగుట్ట ఎపిపి మోహ న్ కుమార్ శనివారం మీడియాకు వెల్లడించారు. సంజీవరెడ్డి నగర్‌లో ఓ హాస్టల్‌లో చిన్నపాటి ఉద్యోగం చేసుకుంటున్న నేపాల్‌కు చెందిన రాజ్గీర్‌కుమార్, బీహార్‌కు చెందిన దీపక్, శ్రీబచ్చన్‌లు ఈనెల నాలుగవ తేదీన రాత్రి 11 గంటల సమయంలో పది వేల రూపాయలను తమ మిత్రుడికి ఇచ్చేందుకు వెళుతుండగా కారులో వచ్చిన ఆ రుగురు నిందితులు వారిపై దాడిచేసి గాయపరిచి నగదుతో పాటు సెల్ ఫోన్లను దోచుకుని పారిపోయారు. దీనిపై బాధితుల ఫిర్యాదుమేరకు పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి విచారణచేబట్టారు. పోలీసుల విచారణలో పంజాగుట్ట ప్రాంతానికి చెందిన మహమ్మద్ జుబేర్, సయ్యద్ అఫ్రోజ్, సయ్యద్ ఆదిల్, మహమ్మద్ సమీర్, అ బ్దుల్ నదీం, షేక్ నవాజ్‌లు నిందితులుగా తేలింది. నిందితులు ఒక పథకంప్రకారం తప్పతాగి కారులో ప్రయాణిస్తూ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ముగ్గురిపై దాడికి పాల్పడి వారి వద్ద నుంచి పది వేల రూపాయల నగదును, సెల్‌పోన్లను దోచుకునిఉడాయించారు. పదివేలరూపాయల నగదులో తలాకొంత తీసుకున్నారు. నిందితులపై దారిదోపిడీ కేసు కింద కేసు నమోదు చేసి వారి వద్దనుంచి ఏడు వేల రూపాయల నగదుతో పాటు బాధితుల సెల్‌ఫోన్లను జప్తు చేశారు.

# బాండ్ల రూపంలోనే బిజెపికి రూ.1300 కోట్లు
### మొత్తం విరాళాలరూపంలో 2120 కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి ఎన్నికల బాండ్లరూపంలో 1300 కోట్లరూపాయలు సమకూరాయి. 2022-23 సంవత్సరంలో అన్ని రాజకీయ పార్టీలకంటే ఎక్కువ నిధులు సమకూరాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన నిధులకంటే ఏడురెట్లు ఎక్కువ వచ్చినట్లు తేలింది. బిజెపికి మొత్తం విరాళాల రూపంలో 2022-23 సంవత్సరంలో 2120 కోట్ల రూపాయలు వచ్చాయి. ఈ మొత్తంలో 61 శాతం ఎలక్టోరల్ బాండ్ల రూపంలోనే అందినట్లు తేలింది. పార్టీ వార్షిక ఆడిట్ నివేదికను ఎన్నికల సంఘానికి నివేదించింది. అంతకుముందు ఏడాది పార్టీకి 1775 కోట్లరూపాయలు విరాళంగా వచ్చాయి. పార్టీ మొత్తం ఆదాయవనరులు 2022-23లో 2360.8 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది 1917 కోట్లతోపోలిస్తే రెట్టింపు మొత్తం అందినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీపరంగాచూస్తే ఎన్నికల బాండ్లరూపంలో 171కోట్ల రూపాయలు సాధించింది. అంతకు ముందు ఏడాది వచ్చిన 236 కోట్లకంటే తక్కువ మొత్తం వచ్చింది. బిజెపి కాంగ్రెస్ పార్టీలు రెండూ కూడా గుర్తింపు పొందిన జాతీయ పార్టీలే. ఇక సమాజ్‌వాదిపార్టీ 3.2కోట్లు ఎన్నికలబాండ్లరూపంలో సాధించింది. గత ఏడాది అయితే ఎలాంటి విరాళాలు రాలేదు. ఇక రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన పార్టీ టిడిపికి 34 కోట్లరూపాయలు ఎన్నికల బాండ్లరూపంలో అందాయి. అంతకుముందు ఏడాదికంటే పదిరెట్లు ఎక్కువ నిధులు వచ్చినట్లు తేలింది. ఇక బిజెపికి వడ్డీరూపంలోనే 237 కోట్లరూపాయలు అందాయి. ఎన్నికలు, సాధారణ ప్రచారాలకు బిజెపి 78.2 కోట్ల రూపాయలు చెల్లించింది. ఈ మొత్తంలో విమానాలు, హెలికాప్టర్లకు చేసిన చెల్లింపులే ఎక్కువ ఉన్నాయి. అంతకుముందు ఏడాది 117.4 కోట్లు చెల్లిస్తే 20న22-23లో మాత్రం మరింత ఖర్చును తగ్గించింది. అభ్యర్థులకు 76.5 కోట్లరూపాయలు ఆర్థికసాయం అందించింది.

## అన్నవరం చెరువుగుంపు వాసులకు తీరిన నీటి కష్టాలు



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

అన్నవరం చెరువుగుంపు గ్రామ గిరిజనుల నీటి కష్టాలు స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని చొరవతో తీరాయి. శనివారం సర్పంచ్ సరోజిని మరమ్మత్తుల కు గురైన గ్రామంలోని నీటి పథకం మోటార్ను యుద్ధప్రాతిపదికన మరమత్తులు చేపించి, గ్రామస్తులకు నీరందించారు. గ్రామంలోని నీటి పథకం మోటార్ కొన్ని రోజుల క్రితం మరమ్మత్తులకు గురైంది. దీంతో స్థానిక గిరిజనులు నీళ్ళ కోసం నానా అవస్థలు పడ్డారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ వెనువెంటనే మోటార్ రిపేరు చేపించి, నీటి పథకాన్ని పునరుద్ధరించడంతో, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుడు సూర్యచంద్ర హౌస్ అరెస్టు



నర్సీపట్నం(నాతవరం), ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

జిల్లాలోని ప్రధాన రిజర్వాయర్ అయిన తాండవ జలాశయ ప్రధాన గేట్ల మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం శాంతియూత దీక్షకు జనసేన నాయకులు సిద్ధమయ్యారు. ఈ నేపధ్యంలో శనివారం తెల్లవారు జామున 4గం.ల సమయంలో మాకూరపాలెం ఎస్సై రామకృష్ణారావు ఆధ్వర్యంలో పోలీసులు జనసేన నాయకులను హౌస్ అరెస్టు చేశారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్రను ఆయన స్వగ్రామం మండలంలోని చెర్లోపాలెంలో హౌస్ అరెస్టు చేశారు. ఆయనతో పాటు పార్టీ సీనియర్ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణను కూడా హౌస్ అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ రైతుల పక్షాన శాంతియుతంగా నిరసన దీక్ష చేపట్టేందుకు సిద్ధమైన తమను ఈ విధంగా హౌస్ అరెస్టులు చేయడం ప్రభుత్వ నీచమైన చర్య అన్నారు. గేట్ల మరమ్మత్తులు చేపట్టాలని ఎన్నో సార్లు ప్రభుత్వ దృష్టికి వివిధ రూపాల్లో తెలిపామన్నారు. ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో ఇటీవల వర్షాభావ పరిస్థితుల్లో సుమారు 30 వేల ఎకరాల వరకు పంట పొట్ట దశలో ఎండిపోయిన పరిస్థితి ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు కనీసం గేట్ల మరమ్మత్తులపై ఎటువంటి దృష్టిసారించకపోవడం దారుణమన్నారు. తాము సమస్యలపై ఆందోళనకు సిద్ధమైతే అక్రమ అరెస్టులు చేయడం సరైంది కాదన్నారు. తాండవ గేట్ల మరమ్మత్తులు చేపట్టేందుకు రైతుల పక్షాన జనసేన ఎప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో జనసేన, టిడిపి కూటమి ప్రభుత్వం రాబోతుందని, వెంటనే గేట్ల మరమ్మత్తులు చేయించే బాధ్యత తీసుకుంటామని ఆయన తెలిపారు.

## ప్రశాంతంగా ఉపాధి హామీ సామాజిక తనిఖీ వేదిక -పలు పనులు విషయంపై సుదీర్ఘంగా చర్చ..

నక్కపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని 2022–23 సంవత్సరానికి గాను చేపట్టిన 33 పంచాయితీల్లో పనులు విషయమై సామాజిక తనిఖీ వేదికలో చర్చించి ప్రకటించారు. ఏపీవోలు భాగ్యలత, ఈశ్వరరావుల ఆధ్వర్యంలో ఎండిఓ వి.శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు శ్రీనివాసరావు సారథ్యంలో అదీషనల్ పిడి రోజా రమణి, డివిఓ నిర్మలదేవి, అంబుడ్స్ మ్యాన్ చిన్నయ్య దొర ఎస్టిఏం కోనయ్య ఎస్ఆర్పి సూర్యనారాయణ, డిపిఎం వెంకటరమణ సమక్షంలో ఈ ప్రజా వేదిక శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. మండలంలోని పలు పనులకు సంబంధించిన ప్రతిపాదనల మేరకు చేసిన పనులు 15 కోట్లకు సంబంధించి జరిగిన సామాజిక తనిఖీపైన గ్రామాల వారీగా నిర్వహించిన వేదికల వివరాలను సంబంధిత డీఆర్పీలు సభలో ప్రవేశపెట్టారు. ఈ సభలో వచ్చిన పలు అయోమాలపైన ఈ ప్రజా వేదిక తెలిపారు. మండలంలోని చందనాడ గ్రామానికి రూ.1.71 లక్షలు దారిమళ్లినట్లు గుర్తించి రికవరీకి ఆదేశించారు. ఇదిలా ఉండగా మిగతా గ్రామాలన్నిటిలో రూ.15,500 గ్రామ పంచాయితీ సిబ్బందికి వచ్చినది అలాగే, రోడ్డుకు ఇరుపక్కలా చనిపోయిన మొక్కల స్థానంలో మరలా మొక్కలు నాటమని సభలో ప్రజా ప్రతినిధులు కోరగా ఏపీడి ఆదేశించారు. వేంపాడు గ్రామంలో సంతకాలు లేకుండా లేకుండా పేమెంట్లు చెల్లించాలని తనిఖీలో తేలినట్లు వెల్లడించారు. కరణం ఈశ్వర్రావు వ్యవసాయ బోరుల వివరాలను మెటీరియల్ ఎక్కువన్నాయా తెలియదం లేదని వేదిక దృష్టికి తీసుకువచ్చారు వీటిర్లు ఖర్చులు అధికంగా ఉండటం వలన బోర్లును కట్టలేకపోయామని వేదిక దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి వీసం రామకృష్ణ ప్రజా వేదికలో మాట్లాడుతూ 2024– 2025 ఆర్థిక సంవత్సరానికి గాను అధికంగా పనులు చేపట్టాలని, ఎక్కువ మంది కూలీలకు అవకాశం కల్పించి పని దినాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నం, జెడ్పీటీసి కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు లెల్లా ఈశ్వరరావు, మండల టీడీపీ కోసం గుడిపర్ల పిఎసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, సర్పంచులు, ఎంపీటీసీలు ఈ సామాజిక తనిఖీ వేదిక నివేదికను ఆమోదించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ.. వ్యక్తి మృతి..

నక్కపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండలంలోని నక్కపల్లి జాతీయ రహదారిపై శనివారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఉపమాక శివారు మన బాల వానిపాలెం గ్రామానికి చెందిన బొడ్డపు శ్రీను(45) శనివారం ఉదయం తన గ్రామం నుంచి నక్కపల్లికి నడిచి వస్తుండగా పాయకరావుపేట నుంచి యలమంచిలి వైపు వస్తున్న వాహనం వెనక నుంచి ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు. ఢీ కొట్టిన వాహనం పరారయ్యింది. బంధువులు ఫిర్యాదు మేరకు సీఐ అంబటి విజయకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సముద్రంలో అలలు తాకిడికి దగ్ధమైన బోట్లు...

### కొట్టుకుపోయిన వలలు.. బోరున విలపించిన మత్స్యకారులు..

నక్కపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండలంలోని డి.ఎల్.పురం సముద్ర తీరం తీరంలో శనివారం తెల్లవారు జామున పెద్ద ఎత్తున ఎగిసిపడిన అలలకు తీవ్ర నష్టం వాటిల్లింది. మత్స్యకారులు ఓను పల్లి నాగరాజు, పెద్ద వెంకటు, గరికిన బాబ్జి, ధోని సత్తిబాబు, ఎజ్జల అప్పారావు, మసేను, ధోని అప్పారావులకు సంబంధించిన బోట్లు సముద్ర ఒడ్డున ఉంచారు. ఆ బోట్లలో తెల్లవారుజామున వేటకు వెళ్లేందుకు ఖరీదైన వలలను ఉంచారు. తెల్లవారుజామున ఎగిసిపడిన అలలకు ఒక్కసారిగా బోట్లు సముద్రంలోకి కొట్టుకుపోయాయి. ఈ విషయాన్ని గమనించిన మత్స్యకారులు వెళ్లి చూసేసరికి పాడైన బోట్లు తప్ప వలలు కనిపించలేదు. ఉదయాన్నే సముద్రం వేటకు వెళ్లాలనుకున్న మాకు ఊహించని విధంగా బోట్లు సముద్రంలో కొట్టుకుపోవడం ఖరీదైన వలలు కనిపించకపోవడం లబోదిబోమంటూ కన్నీరు పెట్టారు. తక్షణమే మత్స్యశాఖ అధికారులు ఆదుకోవాలని మత్స్యకార సొసైటీ నాయకులు చిన్న కాసు, గరికిన సింహాద్రి, అర్జిల్లిబాబ్జి కోరారు. సుమారు మూడు లక్షల వరకు నష్టం వాటిల్లి ఉంటుందని చెప్పారు.

## సీఐ అంబటిను కలిసిన టిడిపి నాయకులు



నక్కపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

నక్కపల్లి సర్కిల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్గా బాధ్యతలు చేపట్టిన ఇన్స్పెక్టర్ అంబటి విజయ్ కుమార్ని మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. కలిసిన వారిలో వేంపాడు ఎంపీటీసీ భీమ్ సేన వార్(6) కర్పూరపు సత్యులు కుంచే మధు, వేంపాడు గ్రామ ఉప సర్పంచ్ అయినంపూడి అప్పల రాజు, టీడీపీ నాయకులు పల్లా రాంబాబు ఉన్నారు.

## 36 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు

గాజువాక, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం నియోజకవర్గ పరిధి, మాకవరపాలెం మండలం, గిదుతూరు జెడ్పి హైస్కూలు పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం అదరహో అనిపించింది. శనివారం 36 ఏళ్ల తర్వాత అంతా ఒకే చోటికి చేరి ఆత్మీయ కలయిక వేడుక పేరిట సంబరాలు జరుపుకున్నారు. తమ కు విద్యా బుద్ధులు నేర్పిన నాటి ఉపాధ్యాయులను సత్కరించి పాదాభివందనం చేశారు. వివిధ ప్రాంతాల్లో, వివిధ హోదాల్లో స్థిరపడిన మిత్రులంతా ఒకే వేదికపైకి చేరి నాటి స్మృతులను నెమరు వేసుకున్నారు. 1987లో పదో తరగతి పూర్తి చేసిన వీరంతా అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఒక్కసారిగా మురిసిపోయారు. ఆట పాటలు,సాంస్కృతిక కార్యక్రమా లు చేసి రోజంతా హాయిగా గడిపారు. ఇది మరపురాని మధురానుభూతిని కల్పించిన రోజుగా గుర్తించుకుంటామని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తెలిపారు.

### గుంటూరు జిల్లా ఎడ్లపాడులో విజ్ఞాన వేదిక

## రాష్ట్ర స్థాయి చెకుముకి సంబరాలకు విశాఖ విద్యార్థులు ఎంపిక



గాజువాక, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ఈ నెల 10, 11 తేదీలలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర స్థాయి చెకుముకి సంబరాలలో రాష్ట్రంలో 26 జిల్లాల నుంచి జిల్లాకు రెండు టీములు చొప్పున ఎంపికైన వారు పాల్గొనున్నారు. విశాఖ జిల్లా నుండి ఒక ప్రైవేటు స్కూలు, ఒక గవర్నమెంట్ స్కూల్ తరఫున విద్యార్థులు 2 టీములు హాజరవుతున్నారు. అందులో భాగంగా విశాఖపట్నం జిల్లా నుండి మల్కాపురం జీవీఎంసీ హైస్కూల్ నుండి 10,9,8 తరగతుల నుండి, ఎ.జస్వంత్ కుమార్, వి.హేమంత్ కుమార్ బి.యోష్మ తదితరులు ఎంపికయ్యారు. గుంటూరు జిల్లాకు ప్రయాణమైన టీం సభ్యులను జిల్లా అధ్యక్షులు జిల్లా ఎస్వికే.పరశురామ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.సింహాచలం అభినందించి గుంటూరు పంపించడం జరిగింది. ఈ టీం సభ్యులు రాష్ట్ర స్థాయి సంబరాల్లో తగిన ప్రతిభ చూపించి, విశాఖ జిల్లాకు మంచి పేరు తేవాలని టీం సభ్యులను ఆశ్వీరదించడం జరిగింది. ఈ టీమ్ సభ్యులకు పరియావరణం సబ్ కమిటీ కన్వీనర్, పాలూరి లక్ష్మణ స్వామి నాయకత్వం వహిస్తున్నారు.

## 70వ వార్డులో బీజేపి వికసిత భారత్



గాజువాక, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త

గాజువాక 70వ వార్డు డ్రైవర్స్ కోలనీ ద్రోణం రాజు కళ్యాణమండపంలో జీవీఎంసి ఆధ్వర్యంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్య అతిధిగా నియోజక వర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు గౌరవ అతిధిగా జిల్లా ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపి ప్రభుత్వం ప్రధాని మోదీ పేద మహిళలకు ప్రశవం అనంతరం పియం మాతృ వందన పథకం ద్వారా ఆరు వేల రూపాయలు నగదు అందజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు పాలు, గ్రుడ్లు, పౌష్టికాహారం, పిల్లలకు పుస్తకాలు బూట్లు బ్యాగ్ లకు అయ్యే ఖర్చులో ఎనభై శాతం బీజేపి కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని, కేవలం ఇరవై శాతం ఇస్తున్న వాసీపీ రాష్ట్ర ప్రభుత్వం సిఎం జగన్ పోటో వేసుకుంటుందని అన్నారు. మహిళలకు ఉచితంగా వంట గ్యాస్ కనెక్షన్లు, ముద్ర లోన్లు, స్వనిధి లోన్లు ఇస్తున్నామని అన్నారు. ప్రధాని మోదీ మాట్లాడిన వీడియోని బారీ స్క్రీన్ మీద వీక్షించారు. ఈ కార్యక్రమంలో జీ.వీ.ఎం.సి సూపర్వైజర్ కమల కుమారి, శానిటరీ ఇన్స్పెక్టర్ కష్ణ, పోస్టల్ డిపార్టుమెంటు శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు రోహిణి, మండల అధ్యక్షురాలు డి.పావని, వార్డు అధ్యక్షులు సంతోష్, ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జీ కట్ట పద్మ, జగదీష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా సమ్మక్క సారక్కను దర్శించుకున్న జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర కుటుంబ సమేతంగా శనివారం తెలంగాణలోని ప్రముఖ పుణ్య క్షేత్రం మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు ప్రజలపై అమ్మవారు ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భద్రకాళి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసారి జరిగే సర్వత్రిక ఎన్నికల్లో కూడా వైఎస్ ఆర్సిపి విజయం సాధించి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్య మంత్రి కావాలని ప్రార్థనలు చేసినట్లుగా తెలిపారు. జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు అమ్మవారు ఆశీర్వాదం కావాలని కోరినట్లుగా సుభద్ర పేర్కొన్నారు.

## సత్య కళాశాల విద్యార్థుల ప్రతిభ



మాధవధార, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ఎస్.పల్లవి, బిఎ ద్వితీయ సంవత్సరం, కుమారి, సిహెచ్ శ్రీలక్ష్మి, బిఎ ప్రథమ సంవత్సరం వీరిద్దరూ 2024 ఫిబ్రవరి 7 నుంచి 9వ తారీఖు వరకు ధర్మశాల, హిమాచల్ ప్రదేశ్లో జరిగిన అంతర్ జోనల్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు. కుమారి ఎస్.పల్లవి 64 కేజీల విభాగములో స్నాచ్–80 కేజీలు జర్క్–100 కేజీలు మొత్తం 180 కేజీలు పూర్తి చేసి బంగారు పతకం సాధించింది. కుమారి సిహెచ్ శ్రీలక్ష్మి 81 కేజీల విభాగంలో స్నాచ్–8 3 కేజీలు, జర్కు 102 కేజీలు మొత్తం 185 కేజీలు పూర్తి చేసి రజిత పతకం పతకం సాధించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణరావు, కళాశాల ప్రిన్సిపల్ డా.ఎంవి సాయి దేవమణి, కళాశాల ఎన్సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం.సత్య వేణి, ఎం.ఉదయ్ కిరణ్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూరపు నాయుడు వెయిట్ లిఫ్టింగ్ కోచ్ చల్లా రాము, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలిపారు. విజేతలకు నగదు బహుమతిని కూడా అందజేశారు.

### మాధవ యువజన సమాజం ఆస్తులు

## అన్యాక్రాంతం అవ్వకముందే పోరాటం చేయాలని సనపల బంగార్రాజు పిలుపు


**ఇప్పటికే పలు సమాజం ఆస్తులను కార్పొరేషన్ వారికి ధారదత్తం చేశారంటు అధికార పార్టీపై బంగార్రాజు మండిపాటు -వారం రోజులు వ్యవదిలో మాధవ యువజన సమాజం ఎన్నికలకు నోటిఫికేషన్ ఇస్తామని గ్రామస్తులు సమక్షంలో ప్రకటన చేసిన సనపల బంగార్రాజు**

మాధవధార, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



స్థానిక మాధవధారలో స్వాతంత్రం రాకముందు నుంచి ప్రజల ఆస్తిగా భావిస్తూ గ్రామం కోసం గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తులు దానం చేసిన భూములను, మాధవ యువజన సమాజం ఆస్తులు అన్యక్రాంతం అవ్వకముందే పోరాటం చేయాలని మాధవధార గ్రామస్తుల సమక్షంలో శనివారం ఏర్పాటు చేసి గ్రామ సభలో సనపల బంగార్రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సనపల బంగార్రాజు మాట్లాడుతూ మాధవధార గ్రామ ప్రజలకు నడిబొడ్డున ఉన్న గ్రామస్తులు ఆస్తి అయినటువంటి మాధవ యువజన సమాజంను గత కొన్ని సంవత్సరాలనుండి కార్పొరేషన్ వారికి దారదత్తం చేసేందుకు స్థానిక వైసీపీ నాయకులు ఎంతగానో శ్రమస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల జరిగిన శ్రీ మాధవధను సమాజం మొదటి అంతస్తు యొక్క స్లాబ్ నిర్మాణ పనులకు మాధవధార గ్రామంలో స్వతంత్రం రాకముందు నుంచి ఉంటున్న ఎంతోమంది స్వతంత్ర సమర యోధులు, నిస్వార్థపరులు, గ్రామ పెద్దలు ఉన్నప్పటికీ వారిని కాదని చెప్పి అధికార పార్టీ నాయకులను పిలిచి కొబ్బరికాయలు కొట్టడం ఏంటని మండిపడ్డారు. ఇప్పటికే మాధవ యువజన సమాజం ఆస్తులు అయినటువంటి 120 గజాలు విస్తీర్ణం గల భావి ప్రాంతాన్ని కార్పొరేషన్ వారి చేతిలో పెట్టేసారని, మాధవధార గ్రామ ఆస్తి కార్పొరేషన్ వారు స్వాధీనం చేసుకునేందుకు అధికార పార్టీ నాయకులు తోడ్పడ్డారని, ఇలాగే ఉంటే రానున్న రోజుల్లో మాధవ యువజన సమాజంలో ఉన్నటువంటి అన్ని ఆస్తులను 50వ వార్డు అధికార పార్టీ నాయకులు అన్యక్రాంతం చేస్తారని అన్నారు. ఇందులో భాగంగా వారం రోజులు వ్యవధిలో మాధవ యువజన సమాజం ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేస్తామని, గ్రామంలో ఉన్నటువంటి కళింగ సామాజిక వర్గపు ప్రజలు ఎవ్వరైనా పోటీ చేయవచ్చు అని వాటికీ అయ్యే ఖర్చులు మొత్తం తన సొంత నిధులు ఖర్చు చేస్తానన్ని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కంచరాణ వల్లభరావు, కెవి రమణ, సనపల రామకృష్ణ, బగాది వరబాబు, గ్రామస్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నులిపురుగులు నిర్మూలనా దినం




పీఎం పాలెం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

విశాఖ జిల్లాలో జాతీయ నులిపురుగులు నిర్మూలనా దినం నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి. జగదీశ్వర్ రావు, డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ డా.ప్రశాంతితో కలిపి ఎన్ఎంసి హైస్కూల్ నందు టిపిటి కాలనీలో స్కూల్లో పిల్లలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారు మాత్రలు మింగించారు. అదే విధంగా మొత్తం జిల్లాలో పిల్లల సంఖ్య 520891 పిల్లలు ఉండగా వారికి 509440 అనగా 97.8% ఏడు గంటల వరకు అందిన సమాచారం మేరకు ప్రతి ఆరోగ్య కేంద్రం నందు, పాఠశాలల నందు ఆరోగ్య సిబ్బంది ద్వారా మింగించడం జరిగింది. ఈరోజు మాత్రలు తీసుకోలేని వారు అనగా ఆబ్సెంటీస్ 16న ఎంఓపి యూపి రౌండ్ ద్వారా అందించడం జరుగుతుందని డా.పి.జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంతి ఆర్బిఎస్కే కో–ఆర్డిరేటర్ ఇంచార్జ్, డా.నరేష్ కుమార్ జీవీఎంసీ, శశి భూషణ్ భూషణ్ డిపిఓ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్కు నింజాస్ అకాడమీ నుంచి నలుగురు బాక్సర్లు పయనం

నర్సీపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు బెంగుళూరులో జరిగే సౌత్ జోన్ నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్కు నర్సీపట్నం నింజాస్ అకాడమీకి చెందిన నలుగురు బాక్సర్లు పయనమయ్యారు. ఈ టోర్నమెంట్ బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఓపెన్ టాలెంట్ హంట్గా నిర్వహించి ప్రైజ్లు కూడా అందజేయనున్నారు. ఈ టోర్నమెంట్కు బొంతు మౌనిక (81 కేజీలు) బొమ్మల రాజేశ్వర(50 కేజీలు), చికిరి మణికుమార్ (75 కేజీలు), ఊలం రవికుమార్ (75కేజీలు) పాల్గొననున్నారు. వీరు మెడల్ తీసుకురావాలని అకాడమీ డైరెక్టర్లు వెలగా నారాయణరావు, బోళెం శివ, అకాడమీ సీనియర్ కోచ్ యర్రా శేఖర్ అభినందించారు.

## చింతపల్లిలో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బహిరంగ సభ

**ప్రత్యేక హెూదా అంశంపై నోరు మెదపని జగనన్న ప్రభుత్వం -గిరిజన ప్రాంతాలలో విశాల రహదారుల నిర్మాణం బాక్సైట్ తరలించడం కోసమే**

చింతపల్లి/గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ప్రత్యేక హెూదా అంశంపై జగనన్న ప్రభుత్వం కనీసం నోరు మెదపలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. చింతపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గిరిజన సాంప్రదాయ థింసా నృత్యంలో ఆమె బాలికలతో చేయి చేయి కలిపి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో విశాలమైన రహదారుల నిర్మాణం బాక్సైట్ తరలించేందుకు మాత్రమేనని గిరిజన ప్రాంతాలలో రాజశేఖర్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని ప్రస్తుత వైసిపి ప్రభుత్వ హయాంలో గిరిజన ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. పాలకవర్గం ప్రతిపక్షం గిరిజన ప్రాంత ప్రజల కోసం గానీ రాష్ట్ర ప్రత్యేక హెూదా అంశం గూర్చి గాని మాట్లాడిన దాఖలాలు లేవని బిజెపి బానిసలుగా వివిధ పార్టీలు పనిచేయడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు. ఆంధ్ర రాష్ట్ర గిరిజన ప్రాంతంలో ఈనాటికి డోలిమోతలే శరణ్యంగా అనేక గ్రామాలు ప్రజలు జీవనం సాగిస్తున్నారని మారుమూల ప్రాంతాలలో అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కనీస చొరవ చూపించడం లేదని ఆమె ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జీవో నెం–3 అంశంపై శాసనసభలలో గిరిజనుల అభ్యున్నతి కోసం ఒక్కరూ మాట్లాడిన సందర్భం లేదని గుర్తు చేశారు. అభివృద్ధి ద్వేయంగా ప్రజలు ఓట్లు వేస్తుంటే స్వప్రయోజనాల కోసం స్వలాభాల కోసం గిరిజన ప్రాంత ప్రజల ధనాన్ని లూటీ చేస్తున్నారని విమర్శల వర్షం కురిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వెంటనే గిరిజన చట్టాలను పూర్తిగా అమలుపరిచే బాధ్యతను తాము తీసుకుంటామని అన్నారు. గిరిజనుల బ్రతుకులు ప్రశ్నార్థంగా మార్చిన ఘనత ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని గిరిజన యువతి యువకులు ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని వారిని చూస్తుంటే బాధగా ఉందని ఆమె దావద్వేగానికి గురయ్యారు. ఎన్నికల ముందు మద్యపాన నిషేధం అంటూ ఇంటింటినే మద్యపానంగా మార్చారని డీఎస్సీ, బూమ్ బూమ్, ఆంధ్ర గోల్డ్, అంటూ ప్రజల జీవితలతో చెలగాట మాడుతున్నారని మెగా డీఎస్సీ తీస్తామంటూ దగా డిఎస్సికి వైసిపి ప్రభుత్వం పూనుకుందని తీవ్రంగా మండిపడ్డారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి ప్రభంజనమైన విజయం దిశగా నాయకులు కార్యకర్తలందరూ కృషి చెయ్యాలని బ్రిటిష్ వారిని తరిమి కొట్టిన ఘనత కలిగిన ఈ ప్రాంతంలో తాను సందర్శించడం ఆనందంగా ఉందని ఆనాడు అల్లూరి సీతారామరాజు నడియాడిన నేలగా ప్రాచుర్యం పొంది బ్రిటిష్ వారిని ఏ విధంగా తరిమి కొట్టారో ఈనాడు రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు స్వస్తి పలకాలని రాజశేఖర్ రెడ్డి రామరాజ్యాన్ని స్థాపించాలని సూచించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని తరిమికొట్టే పరిస్థితులు దగ్గరయ్యాయని ఆమె అన్నారు. అనంతరం రాష్ట్ర ట్రైకర్ మాజీ చైర్మన్ తన అనుచర వర్గంతో రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో గిరిజనుడికి గాయాలు



హుకుంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

హుకుంపేట మండలం గూడ గ్రామం వద్ద జరిగిన బైక్ ప్రమాదంలో గిరిజనుడు గాయాల పాలయ్యాడు. దీనికి సంబంధించిన వివరాలు ప్రకారం పెద్దబయలు మండలం కిముడుపల్లి పంచాయితీ చేదుపుట్టు గ్రామానికి చెందిన వంతలు దేవి నాయుడు అనే గిరిజనుడు శనివారం హుకుంపేట వారపు సంతకు వెళ్లి తిరిగి తమ సొంత గ్రామానికి వెళ్తుండగా గూడ గ్రామం వద్ద కేబుల్ టవర్ నిమిత్తం తవ్విన గోతుల మట్టి రోడ్డు పక్కన వేయడంతో ద్విచక్ర వాహనం జారి గిరిజనులకితీవ్ర గాయాలయింది. గ్రామస్తులు ఈ ప్రమాదాన్ని గమనించి వెంటనే 108 సమాచారం అందించారు. గాయపడిన గిరిజనునికి పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణం నిమిత్తం కేబుల్ వైర్ల కోసం తవ్విన మట్టి రోడ్డు అడ్డంగా వేయడంతో రోడ్డు ఇరుకుగా తయారైంది దీనికి తోడు ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతుంది. బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణం కోసం తవ్విన కేబుల్ గోతులు ఎప్పుడు కప్పడు మూయించే ప్రక్రియ చేపట్టకపోవడంతో తరచూ ప్రమాదాలు జరిగి తీవ్ర ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతుంది. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి కేబుల్ గోతులను సత్వరమే ముగించకపోతే మరిన్ని ప్రమాదాలు జరుగుతాయని ఆందోళన చెందుతున్నారు.

## నర్సీపట్నంలో మొదటిసారిగా బాలోత్సవం

నర్సీపట్నం, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త



నర్సీపట్నం పరిసర ప్రాంతాలలో గల బాలబాలికలలో ఉన్న సృజనాత్మకతను, కళ నైపుణ్యాన్ని వెలికి తీసే ప్రయత్నంలో భాగంగా శనివారం నర్సీపట్నం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నర్సీపట్నంలో అల్లూరి సీతారామరాజు నర్సీపట్నం బాలోత్సవం పేరుతో పిల్లల పండుగ కనీవినీ ఎరగని రీతిలో ఘనంగా నిర్వహిం చారు. ఈ ఉత్సవంలో బాల బాలికల్లో సీనియర్లు, జూనియర్లు, సబ్ జూనియర్లు అని మూడు విభాగాల వారీగా వివిధ పోటీలలో పాల్గనేలా ప్రోత్సహించడం జరిగింది. ఈ పోటీలు అకడమిక్ ఈవెంట్స్, కల్చరల్ ఈవెంట్స్ అనే రెండు విభాగాలుగా చేపట్టి, అకడమిక్ ఈవెంట్లో చిత్రలేఖనం, వ్యాసరచన, కథారచన, స్పెల్ బీ, క్విజ్, మట్టితో బొమ్మలు, వకృత్వం, పద్యం భావం, తెలుగులో మాట్లాడడం, సైన్స్ ఎగ్జిబిషన్, కవితా రచన, కథా విశ్లేషణ ఉంటాయి. కల్చరల్ ఈవెంట్స్ లో విచిత్ర వేషధారణ, శాస్త్రీయ నృత్యం, దేశభక్తి గీతాలు, జానపద నఅత్యం, ఏకపాత్రాభినయం కోలాటం, ఫ్యాన్సీ డ్రెస్, రైమ్స్ పోటీలలో నర్సీపట్నం పరిసర ప్రాంతాల్లో గల వివిధ స్కూలుల నుండి సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గన్నారు. నర్సీపట్నం బాలోత్సవం గౌరవ అధ్యక్షులు దస్త్రాల రాఘవేంద్రరావు, అధ్యక్షులు డా.అధికారి గోపాలరావు, కన్వీనర్ కె.త్రిమూర్తులు రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసి పాత్రుడు, స్థానిక ప్రధానోపాధ్యాయిని మాధవి చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది.

## నరేంద్రపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి

### బిఎస్పీ నర్సీపట్నం నియోజకవర్గ అభ్యర్థి బొట్టా నాగరాజు



నర్సీపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

నరేంద్రపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని బిఎస్పీ నర్సీపట్నం నియోజకవర్గ అభ్యర్థి బొట్టా నాగరాజు డిమాండ్ చేశారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నరేంద్రను శనివారం ఆయన పరామర్శిం చారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గొలుగొండ మండలం కొంగసింగి గ్రామంలోని రజక కులానికి చెందిన వేములపూడి నరేంద్ర అనే యువకుడిని అదే గ్రామంలో ఉన్న కాపు సామాజిక వర్గానికి చెందిన నాగులాపల్లి లావరాజు ఘర్షణ పడి పంచాయతీకి పిలిచి ఉప సర్పంచ్ రమణబాబు నరేంద్రను కొట్టడం జరిగిందన్నారు. అలాగే నరేంద్ర ఇంటికి వెళ్లే క్రమంలో అదే సామాజిక వర్గానికి చెందిన సుమారు 34 మంది యువకులు విచక్షణారహితంగా కొట్టి దుర్భాషలాడి దాడి చేయడం దుర్మార్గమన్నారు. అడ్డుగా వచ్చిన నరేంద్ర అమ్మ పెద్దమ్మను కూడా మహిళా అని చూడకుండా కొట్టారన్నారు. ఈ అవమానం తట్టుకోలేక పురుగుల మందు తాగి పోలీస్ స్టేషన్ కూడా ఫోన్ చేస్తే స్పందించలేదన్నారు. నరేంద్ర ప్రస్తుతం ఆసుపత్రలో రెండు రోజులుగా చికిత్స పొందుతున్నారన్నారు. నరేంద్రపై దాడి చేసిన వారిపై తక్షణమే హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కె.గంగాధర పాల్గొన్నారు.

## మహిళల రక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వండి

### అధికార దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు

### -దిశా పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించిన జాయింట్ సీపీ ఫకీరప్ప

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



మహిళల రక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని విశాఖ నగర జాయింట్ పోలీస్ కమిషనర్ కే.ఫక్కీరప్ప అన్నారు. శనివారం ఆయన విశాఖ నగర దిశా పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జాయింట్ సీ.పీ స్టేషన్ నందు ఫిర్యాదుదారుల సమస్యలు పరిష్కారం చేస్తున్న విధానాన్ని గమనించి తగు ఆదేశాలను జారీ చేశారు. అధికారులు, సిబ్బందితో వారి విధులు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రధానంగా మహిళల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్న తీరు ప్రత్యక్షంగా పరిశీలించి, సత్వర పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. స్టేషన్ మొత్తం క్షుణ్ణంగా పరిశీలించి సదుపాయాలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని తెలిపారు. సీపీ రవిశంకర్ ఆదేశాలను అనుసరిస్తూ తెలిపారు. విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠినచర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని తెలియజేశారు. ఈ సందర్శనలో స్టేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పక్కా కమర్షియల్ సినిమా ఊరు పేరు భైరవకోన

**ఈనెల 14న విడుదల :హీరో సందీప్ కిషన్**



విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ఏకే ఎంటర్టైన్మెంట్ హాస్య మూవీస్ బ్యానర్ పై రాజేష్ దండా నిర్మించిన మ్యాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ ఊరుపేరు భైరవకోన మ్యాజికల్ టూర్లో భాగంగా చిత్ర యూనిట్ శనివారం విశాఖలో సందడి చేశారు. నగరంలోని ఒక హోటల్ లో హీరో సందీప్‌కిషన్ హీరోయిన్ వర్ష పాల్గొని మాట్లాడుతూ ఈనెల 16న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతుందని అన్నారు. ఈనెల 14న వంద స్క్రీన్స్ లో ప్రీమియర్ షోలు ప్రదర్శిస్తారు అన్నారు. ప్రేక్షకులు వేలెంటైన్స్ డే రోజున వేడుకలతో పాటు యువత సినిమాలను కూడా చూడాలి అన్నారు. దర్శకుడు ఆనంద్ గతంలో టైగర్ ఎక్కడికి పోతావు,చిన్న వాడా,వంటి సినిమాలు తీశారు. అనితెలిపారు. ఈచిత్రానికి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చాలా బాగా వచ్చింది శేఖర్ చంద్ర కొరియోగ్రాఫీ వంటి సినిమాలకు మంచి సంగీతం అందించారు.ఇది పక్కా తెలుగు కమర్షియల్ సినిమా పాడేరు ఆదిలాబాద్ జిల్లాలో షూటింగ్ చేశాము అని అన్నారు.హీరోయిన్ వర్ష మాట్లాడుతూ ఇందులో తాను భూమి అనే మంచి పాత్ర చేశాను, తెలుగు ప్రేక్షకులు కొత్త సినిమాలను బాగా ఆదరిస్తారు అన్నారు. ఇది విభిన్నమైన మాదిరిగా ఎంటర్టైనర్ మూవీ అన్నారు.తాను నటించిన స్వాతి ముత్యం కి పూర్తి విభిన్న పాత్ర చేశాను.డబ్బింగ్ తానే చెప్పాను అన్నారు.ఈ చిత్రంలో మరో హీరోయిన్ గా కావ్యథాపర్ నటించారు.అని తెలిపారు.ఈసినిమా హారర్,థ్రిల్లర్ జోనర్ లో వుంటుంది అన్నారు.విఎఫ్ఎక్స్ సన్నివేశాలుబాగా వచ్చాయిఅని పేర్కొన్నారు.డైరెక్టర్ వి ఐ ఆనంద్ ఈ చిత్రాన్ని చాలా చక్కగా తెరకెక్కించారు.

# ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్‌తో జిందాల్ స్టెయిన్‌లెస్ ఎంఓయూ



విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

భారతదేశ రక్షణ అంతరిక్ష తయారీని బలోపేతం చేసే ప్రయత్నంలో భారతదేశపు అతిపెద్ద స్టెయిన్‌లెస్ క్షిపణి ఉపగ్రహ ప్రయోగ వాహక విభాగాల కోసం విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడం కోసం విశాఖలోని మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ) టెక్నాలజీ సెంటర్ తో ఈరోజు ఒప్పందం కుదుర్చుకుంది. పూర్తిస్థాయి వస్తు సరఫరాలో జిందాల్ స్టెయిన్‌లెస్ నైపుణ్యం ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ తయారీ సామర్థ్యాలను ఉపయోగించుకోవడం ఈ అవగాహన ఒప్పందం లక్ష్యం ఉత్పత్తి ఆర్డర్ ల కోసం స్థానిక ఎంఎస ఎం ఈ లను భాగాసామ్యం చేయడం ద్వారా వారిని ప్రోత్సహించడం మద్దతు ఇవ్వడం కూడా దీని లక్ష్యం ఈ అవగాహన ఒప్పందానికి సంబంధించిన ఉత్పత్తులు మోటర్ కేసింగ్‌లు క్షిపణి రెక్కలు క్షిపణి లాంచర్ నిర్మాణాలు రాకెట్ మోటర్ బూస్టర్‌లు వంటి వివిధ భాగాలలో అప్లికేషన్‌ను కొనుగొంటాయి.ఇతర పరిశ్రమలలో పరికరాల అభివృద్ధి కి కీలకమైన అవసరమైన భాగాలు ఉప అసెంబ్లీల తయారీని ఈ సహకారం గణనీయంగా పెంచుతుందని మేనేజింగ్ డైరెక్టర్ అభ్యుదయ్ జిందాల్ తెలిపారు.

# గవర కంచరపాలెంలో ఎం కన్వెన్షన్ హాల్ ప్రారంభం

**యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్ల రమాకుమారి**



విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

గవర కంచరపాలెం శ్రీ గ్రామభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఎం కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవానికి గౌరీ సేవా సంఘం పెద్దలతో కలిసి వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆదేశాల మేరకు ఆమె సోదరి ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ విశాఖ డైరీ డైరెక్టర్ పిల్లా రమాకుమారి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్‌సీపీ విశాఖ పార్లమెంట్ పరిశీలకులు మళ్ళ విజయప్రసాద్ తో కలిసి ఈ కన్వెన్షన్ హాల్ను ప్రారంభించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐక్యమచ్యంగా ఉంటే ఏదైన ఆ సాధించుకోగలమని అన్నారు.అందరం సంఘటితంగా ఉన్నప్పుడు సామాజిక బలం చేకూరుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో కేంద్ర గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బుద్దా శివాజీ, 56వ వార్డు వైఎస్ఆర్‌సీపీ 55వ వార్డు కార్పొరేటర్ శశికళ,గవర కార్పొరేషన్ డైరెక్టర్ కొణతాల నరసింహారావు అధ్యక్షులు గొర్ల అప్పల స్వామి నాయుడు దొడ్డి కిరణ్,కాయిత పైడి రత్నాకర్ మాజీ ఊడా డైరెక్టర్ కొరిబిల్లి సురేష్, పెంటకోట సురేష్ పల్లా ఏర్నికుమార్,గ్రామ అభ్యుదయ గౌరీ సంఘం అధ్యక్షులు దాడ ఇసూరి అప్పారావు,మళ్ళ శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# వివాహాది శుభకార్యాలకు అద్భుతమైన వస్త్ర ప్రదర్శన



విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

రానున్న వివాహాసీజన్ సందర్భంగా నేషన్‌సిల్క్ ఎక్స్ పో ఫిబ్రవరి 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు 5రోజుల పాటు స్థానిక హోటల్ గ్రీన్ పార్క్,వాల్తేరు మెయిన్‌రోడ్డు నందు భారీ వస్త్ర ప్రదర్శన నిర్వహిస్తున్నారు.ఈ ఎక్స్‌పోలో అద్భుతమైన ఎత్నిక్ వస్త్రాలు సాంప్రదాయ సిద్ధమైన ప్రింట్లు,విభిన్న వర్ణాలు,విస్తృత శ్రేణి వస్త్రాలు పలు ఉపకరణాలు అన్ని ఒకేచోట లభిస్తాయి. ఎన్నో రకాల చీరలు సల్వార్‌లు టాప్‌లు,లెనిన్ వస్త్రాలు లభిస్తాయి.పోచంపల్లి కలంకారిచీరల నుంచి సంప్రాదయ కోల్‌కత్తా లేదా భాగల్‌పురి ప్రింట్లు,లక్నోచికాస్ వర్క్ ,బనారస్ సిల్క్ ,చేనేత,రంగులు అద్దిన ప్రింట్లు, లేదా ఎంబ్రాయిడరీ వస్త్రాలు సరికొత్త కలెక్షన్స్ ఈ ఎక్స్‌పోలో మీకు లభిస్తాయిని తెలిపారు. రేషవం పల్లుతో,నేసిన మట్కా సిల్క్ చీరలు బైలూమ్ చీరలు,ఢకాయి జమ్దానీ,బలుదారి,కాంతా వర్క్ వంటీ చీరలు ఆకర్షణీయమైన కలెక్షన్స్ అందిస్తుంది. ఈ ప్రదర్శన ఉదయం 11గంటల నుంచి రాత్రి 8.30గంటల వరకు ఉంటుంది.అన్ని రకాల డెబిట్ క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లింపులు స్వీకరించ బడతాయని నిర్వాహకులు తెలిపారు.


# ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టబద్ధతగా దత్తత స్వీకరించాలి

జగదాంబ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టబద్ధతగా దత్తత స్వీకరించాలని కారా ప్రోగ్రాం డైరెక్టర్ జగన్నాథపతి తెలిపారు.శనివారం ఆశీలుమెట్ట సమీపంలో గల యల్ ఫోర్ట్‌లో కారా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల దత్తత వనరుల సంస్థ (సారా),ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం,స్త్రీ, శిశు సంక్షేమ శాఖ,బాలల సంరక్షణ విభాగాలు సంయుక్తంగా చట్టబద్ద దత్తతలపై రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశంనిర్వహించారు.శ్రీకాకుళం,మన్య, విజయనగరం,విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా, కాకినాడ,కొనసీమ,రాజమండ్రి,ఎన్టీఆర్, కృష్ణ,ఏలూరు వెస్ట్‌గోదావరి, ఈస్ట్ గోదావరి జిల్లాలకు చెందిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారులు, బాలల సంరక్షణ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కారాప్రోగ్రాం డైరెక్టర్ జగన్నాథపతి మాట్లాడుతూ భారతదేశంలో పిల్లల అధికార దత్తతకు వివిధ చట్టాలు,నియమని బంధనలు,రూపొందించబడ్డాయని అన్నారు.వివాహిత దంపతులు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం రెండేళ్ళు స్థిరమైన బంధాన్ని కొనసాగించేలా జిల్లాల బాలల సంరక్షణ విభాగాలు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. దత్తత స్వీకరణకు ముందుకొచ్చే తల్లిదండ్రుల శారీరక, మానసిక ఆరోగ్యంపై పూర్తిస్థాయి అవగాహనలు కల్గి ఉండేలా ప్రత్యేక దృష్టి నిలవాలని సూచించారు.14 జిల్లాల్లో ఇప్పటి వరకు దత్తత కోసం నమోదై ఉన్న వివరాలుపైన సమీక్షించారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న వివరాలపై ప్రత్యేక దృష్టి నిలుపుతున్నామని అన్నారు.చట్టబద్ధంగా దత్తతలనై అన్నిరాష్ట్రప్రభుత్వాలు ఆయా శాఖల సమన్వయంతో ప్రచారాలు ఉదృతం చేయాలన్నారు.కారా ప్రోగ్రాం జూనియర్ ప్రొఫెషనల్ స్నేహాకుమారి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రంలోని వివిధ జిల్లాల శిశుగృహాల్లో ఇప్పటి వరకు ఉన్న ఆడ,మగ పిల్లల వివరాలును లెక్కలతో వివరించారు. ఎపిఎస్సిపిసిఆర్ చైర్మన్ కేసలి అప్పారావుసభ్యులు గొండుసీతారాంలు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులకు చట్టబద్ద దత్తతులపైన, నాధికార దత్తతలు స్వీకరించే వారికి శిక్షలు, అపరాధ రుసుములపై సినిమా థియేటర్లలోను, పత్రికల ద్వారా వివిధ శాఖల సమన్వయంతో అవగాహన ఇంచే విధంగా అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీకు ఆదేశాలు జారీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో విశాఖపట్నం స్త్రీ,శిశు సంక్షేమశాఖ ఆర్జేడిజి.చిన్మయిదేవి,లూరు ఆర్జేడిశైలజ,14 జిల్లాల ఐసిడిఎస్‌పిడిలు,సిపిఒలు, సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మేయర్



**11వ వార్డులో పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన**

ఆరిలోవ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

నగరంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే వైఎస్సార్ ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ గొలగాని హారివెంకటకుమారి అన్నారు. ఈ మేరకు శనివారం ఆమె రెండవ జోన్ 11వ వార్డు పరిధిలోగల అన్నా నగర్, గాంధీనగర్, శ్రీహరినగర్ తదితర ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో సంక్షేమం తో పాటు అభివృద్ధి కార్యక్రమములు వైఎస్సార్ ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టి అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారద్యంలో విశాఖ సుందర నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు.అన్నా నగర్‌లో సుమారు రూ. 15.25 లక్షల వ్యంతో సిసి రోడ్లు,కాలువలు నిర్మాణానికి, 11 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి , గాంధీనగర్లో సుమారు రూ.46.20 లక్షల వ్యయంతో సామాజిక భవనం ఆధునీకరణకు, శ్రీహరినగర్‌లో సుమారు 17.30 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి, 9.70 లక్షల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణానికి అలాగే శ్రీహరినగర్, కైలాసనగర్ ప్రాంతాలలో సుమారు రూ. 10.52 లక్షల వ్యయంతో సిసి రోడ్లు కాలువలు మెట్లు మార్గం తదితర సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాసరావు, మండల యువజన అధ్యక్షులు బోని శ్రీను, జీవీయంసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వీసీ ప్రసాదరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సత్తి మందారెడ్డి

ఆరిలోవ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ఆంధ్రయూనివర్సిటీ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డిని జిల్లా వైల్డ్ లైఫ్ వార్డెన్ సత్తిమందారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ప్రసాదరెడ్డిను సాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆయనతో పాటు సింహాచలం ట్రస్ట్ బోర్డు మెంబర్ సువ్వడ శ్రీదేవి పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాలు ప్రారంభం

జగదాంబ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాలు సీతమ్మధారలో గల ద్రావిడ సంఘం కార్యాలయంలో శృతిలయ సాంస్కృతిక భక్తి గీత సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం కళ్యాణోత్సవాలు మంగళధ్వని వేదమంత్రాలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా ఈ కార్యక్రమాన్ని గురూజీ కెఎ రాజు, ఆచార్య జిఎస్ఎన్ రాజు, వంకాయల న్యాసిరాజు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అతిధులు ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తు ఈ మానవ జన్మను సార్థకత చేసుకోవాలన్నారు.శ్రీవెంకటేశ్వస్వామి కటాక్షం ప్రతి ఒక్కరిపైనా కురవాలన్నారు.ద్వారం మ్యూజిక్ అకాడమి వ్యవస్థాపకులు డాక్టర్ ద్వారం త్యాగరాజు బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు భక్తజనుల హృదయాలను పరవశింపచేసాయి.ఈ సందర్భంగా ప్రదర్శించిన కోలాటం సంకీర్తనలు, కూచిపూడి నృత్యం ప్రత్యేకతను సంతరించుకున్నాయి.ఈ కార్యక్రమంలో శృతిలయ వ్యవస్థాపకులు వి.ప్రభాకర్, సిహెచ్‌విసత్యనారాయణ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్,కొణతాలరాజు, ఫణిస్వామి,జెఎస్ ప్రసాద్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేడు వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం



జగదాంబ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

వన్‌టౌన్‌లో గల శ్రీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఈనెల 11వ తేదీ న వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు ఆలయ పిఆర్ఓ వి.బాబూరావు తెలిపారు. తెల్లవారుజాము 3 గంటలకు శ్రీవాసవీమాత మూలవిరాట్‌కు ప్రత్యేకక్షీరాభిషేకం 8 గంటలకు వాసవి అమ్మవారికి ఆత్మార్పణ దినం సందర్భంగా ప్రత్యేక అలంకరణ, 8.30 గంటలకు దేవాలయంలో ఉత్సవ విగ్రహానికి భక్తులచే స్వయంగా క్షీరాభిషేకాలు, 9 గంటలకు స్వర్ణపుష్పపూజ, సహస్రనామ కుంకుమార్చన, నీరాజన మంత్రపుష్పం, ప్రసాదవితరణ, ఉదయం 10 గంటలకు దేవాలయ ప్రాంగణంలో మహిళలచే సామూహికంగా శ్రీలలితా సహస్రనామ పారాయణం, సామూహిక కుంకుమ పూజలు, ఉదయం 10.30 గంటలకు దేవాలయ ప్రాంగణంలో శ్రీవాసవీ హోమం,మధ్యాహ్నం 12 గంటలకు నారాయణసేవ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.

# నార్త్ షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



ఆరిలోవ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

చినగదిలి నార్త్ షిర్డీ సాయిబాబా ఆలయంలో ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వానపల్లి అప్పారావు తెలిపారు. ఈ మూడు రోజులు ఆలయంలో ప్రత్యేక పూజలు, బాబాకు ప్రత్యేక అలంకరణలు, భజన కార్యక్రమాలు, ఊరేగింపు, పవళింపు సేవ, సేజ్ హారతి, అన్నాభిషేకం వంటి విశేష కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని బాబా కృపకు పాత్రులు కావాలని కోరారు.

# అపస్మారక స్థితికి క్రీడాకారిణి మెరుగైన వైద్యం అందించిన కెజిహెచ్ వైద్యులు



**ఆమె ఆరోగ్యంపై ఆరా తీసిన జిల్లాకలెక్టర్**

జగదాంబ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రీడాప్రాంగణంలో నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్ర' రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో కబడ్డీ క్రీడ ఆడేందుకు కడప వెర్సస్ చిత్తూరు జట్లు తలపడగా ఆటమధ్యలో చిత్తూరు జట్టు నుండి రైడ్‌కి వచ్చిన రైడర్‌ను ఆపే ప్రయత్నంలో కడప జట్టుకు చెందిన మోటూరి భారతి,వయస్సు (26)లు క్రీడాకారిణికి తలకు గాయమై అసప్మారక స్థితికి చేరుకుంటున్న సమయంలో క్రీడా నిర్వాహకులు అప్రమత్తమై నిర్వహణ సిబ్బంది సహాయంతో కెజిహెచ్‌కు తరలించగా సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వైద్యులు స్పందించి మెరుగైన చికిత్స అందించారు. ప్రస్తుతం కెజిహెచ్‌లో వైద్యుల పర్యవేక్షణలో మెరుగైన చికిత్స పొందుతూ ఆమె ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.జిల్లాకలెక్టర్ కెజిహెచ్ సూపరింటెండెంట్‌ని క్రీడాకారిణి ఆరోగ్యస్థితిపై సమాచారం కోరారు. కెజిహెచ్ ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో మెరుగైన వైద్యం అందించి,ఎప్పటికప్పుడు వివరాలు తెలియచేయాల్సిందిగా ఆదేశించారు. ఎండి, సాప్ ధ్యాణచంద్ ఐఎఎస్ కెజిహెచ్‌కు వెళ్ళి క్రీడాకారిణిని పరామర్శించి వైద్యులతో ఆమెకుఅందించే వైద్యంగురించి వివరాలు తెల్సుకున్నారు.ప్రస్తుతం చికిత్స పొందుతున్న మెతో ఆమె భర్తమోటూరి శివ, ఆమె సోదరుడు కూడా ఉన్నారు. క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులందరికి ఎటువంటి లోటుపాట్లుగాని,అసౌకర్యంకాని కలగకుండా చూసుకోవాలని , క్రిందిస్థాయి అధికారులకు , క్రీడల అధికారులకు, నిర్వాహకులకు ఆదేశించారు.

# బడదనాంపల్లి అంగన్వాడీ హెల్పరు పోస్టుకు 5 అర్జీలు : సిడిపిఓ యల్.దేవమణి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలో గల బడదనాంపల్లి అంగన్వాడీ కేంద్రంలో హెల్పరు పోస్టు భర్తీకి 10 తేదీ గడువు తేదీకిఐదు అర్జీలు వచ్చినట్లు సిడిపిఓ యల్ దేవమణి తెలిపారు. అప్లికేషన్లు రంపచోడవరం సబ్‌కలెక్టర్ కార్యాలయానికి పంపుతామన్నారు. అక్కడ నుండి అర్జీలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 16 తేదీన రంపచోడవరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు ఉదయం తొమ్మిది గంటలకు ఒరిజినల్ రికార్డులతో అర్జీదారులు హాజరు కావాలని ఉంటాయని సిడిపిఓ యల్.దేవమణి అన్నారు.

# 10వ వార్డులో టీడీపీ నుండి వైకాపాలో చేరికలు

ఆరిలోవ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 10వ వార్డు రవీంద్రనగర్ ప్రాంతానికి చెందిన శ్రీవిశ్వకర్మ సేవా సంఘం అధ్యక్షులు శశికుమార్, కార్యదర్శి మాచర్ల సాధురావు ఇదివరకు టీడీపీలో కొనసాగిన వీరందరు శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి లాసన్స్ బే కాలనీ పార్టీ కార్యలయంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ వైఎస్సార్‌సీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంవీవీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమం మరియు అభివృద్ధి చూసి వైసీపీ పార్టీలోకి రావడం జరిగిందన్నారు. జగన్మోహన్‌రెడ్డిని స్పూర్తిగా తీసుకుని సీనియర్ నాయకలు ఇలా వైసీపీ పార్టీలోకి ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బోండా శ్రీను, చలం తదితరులు పాల్గొన్నారు.

# బీసీకు అధిక ప్రాధాన్యత ఘనత జగనన్నదే

**-అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇల్లా భాస్కరరావు**



కూనవరం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

వెనుకబడిన కులాల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ నరెడ్డి బిసిల సంక్షేమానికి 72వేల కోట్ల రూపాయలు వివిధ వర్గాల సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడం జరుగుతుందని అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇల్లా భాస్కరరావు అన్నారు. కూనవరంలో శనివారం రోజు ఆయన పర్యటించారు. మేరు కుల కార్పొరేషన్ డైరెక్టర్ దీకొండ గంగాధరరావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏ ప్రభుత్వంలో కూడా బీసీలకు ఇంత ప్రాధాన్యత ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కేవలం ఈ ప్రభుత్వంలోనే బీసీ వర్గాలకు 52శాతం పదవులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. వెనుకబడిన కులాల వారికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వారిని అన్ని రంగాలలో అభివృద్ధి పర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో వెనుకబడిన వర్గాల వారు జగన్ మోహన్‌రెడ్డికి వెన్నుదన్నుగా నిలుస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మేరుకుల సంఘ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో మేరుకుల సంఘ నాయకులు దీకొండ యతిరాజారావు, తాళ్ళూరి లక్ష్మణరావు, తాళ్ళూరి ప్రసాద్, మేడిది నాగేంద్ర, శివరాం, నోముల శ్రీనువాసరావు, యేడిది సందీప్, సతీష్ పాల్గొన్నారు.

**బ్యాంక్ ఆఫ్ బరోడా** (బैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)

వేములవలస బ్రాంచ్, నెం.3-10, ఆనందపురం మండలం, వేములవలస, విశాఖపట్నం, ఆం.ప్ర-533437.

**కారు వేలం ప్రకటన**

ఆసక్తి గల బిడ్డర్ల నుండి "అక్కడ ఏమి ఉన్నదో అదే, అక్కడ ఎలా ఉన్నదో అలానే, అక్కడ ఏదైతే ఉన్నదో అదే మరియు తిరిగి సంప్రదింపులు లేని పద్ధతిలో" కారు వేలమునకు ఇ-వేలం ద్వారా బిడ్లను బ్యాంక్ ఆఫ్ బరోడా వారిచే ఆహ్వానించబడుచున్నది.

| | |
|---|---|
| ఋణగ్రహీత పేరు | : మెస్సర్స్ అమ్మాజీ ట్రావెల్స్ ప్రొప్రయిటర్ : శ్రీ కురమాన రాజు, 36-97-115, కప్పరాడ, కంచరపాలెం, విశాఖపట్నం-530008. |
| హామీదారు పేరు | : శ్రీ కొర్రా మోహన రావు, 36-97-63, కప్పరాడ, హనుమాన్ గుడి దగ్గర, కంచరపాలెం, విశాఖపట్నం-530008. |
| కారు మోడల్ | : MARUTI TOUR |
| రిజిస్ట్రేషన్ నెం | : AP 31 TJ 0615 (తయారు చేయబడిన సంవత్సరం : 2017) |
| రిజర్వు ధర ఫిక్స్‌డ్ | : రూ.2,81,000/- ధరావత్తు : రూ.28,100/-, |
| బిడ్ పెంపుదల మొత్తం | : రూ.5,000/- |

ఆసక్తి గల బిడ్డర్లు ధరావత్తును బ్యాంక్ ఆఫ్ బరోడా, ఖాతా నెం.52280015181219 పేరు : న్యూ ఇంటర్మీడియరీ అకౌంట్, బ్యాంక్ ఆఫ్ బరోడా, వేములవలస బ్రాంచ్, విశాఖపట్నం IFSC code : BARB0VEMULA (fifth digit zero) నకు బిడ్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించే ముందు చెల్లుబాటు అయ్యే విధంగా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ రూపంలో జమ చేయవలెను.
కారు తనిఖీ ప్రదేశం : తేది.06.03.2024 నుండి 12.03.2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు, యార్డు : లక్ష్మీ కార్ యార్డ్, శివశక్తినగర్, మధురవాడ, విశాఖపట్నం
వేలం తేది & సమయం & ప్రదేశం : తేది.13.03.2024 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వెబ్‌సైట్ : https://bob.auctiontiger.net నందు బ్యాంక్ ఆఫ్ బరోడా, వేములవలస బ్రాంచ్, విశాఖపట్నం నందు వేలం జరుగును. ఏ సందర్భంలోనైనా, ఎట్టి కారణం చూపకనే వేలం రద్దు చేయుటకు గాని, పొడిగించుటకు గాని బ్యాంక్ వారికి అధికారం కలదు.
బిడ్ సమర్పించుటకు ఆఖరి తేది : 12.03.2024, సా॥ 04.00 గం॥ల వరకు
మరిన్ని వివరాలకు ఫోన్ : 94910 81982 నందు సంప్రదించగలరు.
వెబ్‌సైట్ : https://bob.auctiontiger.net
గమనిక : రిజిస్ట్రేషన్ బదిలీకి సంబంధించిన ఖర్చులు మరియు పార్కింగ్ ఖర్చులు అన్ని విజయవంతమైన బిడ్డరు భరించవలెను.

తేది : 09.02.2024
స్థలం : విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

**इंडियन बैंक ఇండియన్ బ్యాంక్**

సీతమ్మపేట శాఖ, 47-7-32, సూర్య గార్డెన్స్, 4వ లేన్, ద్వారకా నగర్, విశాఖపట్నం - 530016

(Appendix IV) **స్వాధీనత ప్రకటన**

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : 1. శ్రీ బండారు నారాయణ మూర్తి (దరఖాస్తుదారు)**, తండ్రి : వెంకటేశ్వరరావు, నివాసం : ఫ్లాట్ నెం.46, సెక్టార్ -5, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం, ఫ్లాట్ నెం.లు ఎఫ్‌ఎఫ్ - 5 & ఎఫ్‌ఎఫ్-6, 4వ ఫ్లోర్, కృష్ణాంజలి టవర్స్, పెద వాల్తేరు నుండి ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్స్ ఆఫీస్ మీదుగా సిరిపురం జంక్షన్ పోవు రోడ్డుకు పడమర వైపు. **2. శ్రీమతి బండారు కాంచన (సహ-దరఖాస్తుదారు)**, భర్త : బి. నారాయణ మూర్తి, ఫ్లాట్ నెం.46, సెక్టార్ -5, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం, ఫ్లాట్ నెం.లు ఎఫ్‌ఎఫ్ - 5 & ఎఫ్‌ఎఫ్-6, 4వ ఫ్లోర్, కృష్ణాంజలి టవర్స్, పెద వాల్తేరు నుండి ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్స్ ఆఫీస్ మీదుగా సిరిపురం జంక్షన్ పోవు రోడ్డుకు పడమర వైపు. వారు డిమాండ్ నోటీసు **తేది.17.10.2023** నాటికి మా యొక్క **సీతమ్మపేట బ్రాంచ్‌నకు** చెల్లించవలసిన **IB హోమ్ లోన్** బకాయి **రూ.48,47,739.22/-** (అక్షరాల నలభై ఎనిమిది లక్షల నలభై ఏడు వేల ఏడు వందల ముప్పై తొమ్మిది రూపాయల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) మరియు **తేది.01.10.2023** నుండి తదుపరి వడ్డీతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 17-10-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 9 ప్రకారము **తేది.06-02-2024న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన **IB హోమ్ లోన్** బకాయి **రూ.48,47,739.22/-** (అక్షరాల నలభై ఎనిమిది లక్షల నలభై ఏడు వేల ఏడు వందల ముప్పై తొమ్మిది రూపాయల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

**తనఖా ఆస్తులు :** విశాఖపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వాల్తేరు వార్డు యొక్క టి.ఎస్.నెం.62, బ్లాక్ నెం.6, పెద వాల్తేరు నుండి ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్స్ ఆఫీస్ మీదుగా సిరిపురం జంక్షన్ పోవు రోడ్డుకు పడమర వైపున 1212.75 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 57 చ॥గ॥లు లేదా 47.659 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంలోని కృష్ణాంజలి టవర్స్, నాల్గవ అంతస్తు నందు 2000 చ॥అ॥లు ప్లింత్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.లు ఎఫ్‌ఎఫ్-5 & ఎఫ్‌ఎఫ్-6 యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** రోడ్డు కోసం ఎస్టేట్ వారు వదిలిన ఎస్.నెం.62 లోని 20 అ॥ల వెడల్పు ఖాళీ స్థలం (ప్రస్తుతం 20 అ॥ల రోడ్డు), **దక్షిణం :** ఎస్ నెం.63- కరకచెట్టు రోడ్డు (ప్రస్తుతం పెదవాల్తేరు నుండి ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆఫీస్ మీదుగా సిరిపురం జంక్షన్‌కు పోవు రోడ్డు), **పడమర :** ఖాళీ స్థలం మరియు ఇప్పటి డి.నెం.8-1-4తో గల అవుట్ హౌస్ (ప్రస్తుతం డి.నెం.8-1-7తో గల ఆకృతి అపార్ట్‌మెంట్స్ కాంప్లెక్స్), **ఉత్తరం :** బొబ్బిలిశెట్టి కామరాజు గారి నుండి ఆంధ్ర జమీందారు గారు కొనుగోలు చేసిన సర్వే నెం.62లోని భాగమైన ఖాళీ స్థలం (ప్రస్తుతం శ్రీమతి ఎ. రాజేశ్వరి గారికి చెందిన డోర్ నెం.9-42-9/1తో గల ఇల్లు మరియు స్థలం). **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్‌ఎఫ్-5 & ఎఫ్‌ఎఫ్-6నకు హద్దులు : తూర్పు :** ఓపెన్ స్పేస్, **దక్షిణం :** కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** ఓపెన్ స్పేస్.

తేది : 06-02-2024
ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్, సీతమ్మపేట బ్రాంచ్

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (5) / 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీతలు & హామీదారులు : వెల్ఫేర్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ మరియు వ్యక్తిగత హామీదారు : శ్రీ మాండవ్యపురం రమేష్ రెడ్డి, తండ్రి : ఎమ్. సంజీవ రెడ్డి, సి2, 2వ ఫ్లోర్, పవన్ ఎన్‌క్లేవ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదురుగా, దాబా గార్డెన్స్ మెయిన్ రోడ్డు, విశాఖపట్నం - 530020.1. 1. మేనేజింగ్ డైరెక్టర్ మరియు వ్యక్తిగత హామీదారు : శ్రీ మాండవ్యపురం రమేష్ రెడ్డి, తండ్రి : ఎమ్. సంజీవ రెడ్డి,డి.నెం.1-44, గుంటక్రిందపల్లె గ్రామం, మద్దిలేడు, శ్రీకాళహస్తి మండలం, చిత్తూరు జిల్లా - 517641.2. డైరెక్టర్ మరియు వ్యక్తిగత హామీదారు : శ్రీ టిప్పిరెడ్డి కరుణాధర రెడ్డి, తండ్రి: టి. లక్ష్మారెడ్డి, డి.నెం.256, మిట్టమీదవారి వీధి, పొకాలపాడు, సత్తెనపల్లి మండలం, గుంటూరు - 522403. 3. డైరెక్టర్ మరియు వ్యక్తిగత హామీదారు : శ్రీమతి నరహరిశెట్టి శివ నాగ శారద, తండ్రి : ఎన్. చలపతిరావు, డి.నెం.4-54-17/1/25, ఎస్‌ఎఫ్-2, 3వ ఫ్లోర్, శ్రీ విఎన్ రెసిడెన్సీ, బి.ఎస్. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013.4. డైరెక్టర్, వ్యక్తిగత హామీదారు మరియు తనఖాదారు: శ్రీ శిలవనూరు వాసుదేవ రెడ్డి, తండ్రి : ఎస్. దశరథ రామిరెడ్డి, కేరాఫ్ : వాగవేడు గ్రామం, శ్రీకాళహస్తి మండలం, చిత్తూరు - 517620. మరియు 5. వ్యక్తిగత హామీదారు & తనఖాదారు : శ్రీ రంగనాథన్ మాధవ, తండ్రి : లేటు ఎమ్.ఎ. రంగనాథన్, డి.నెం.16-523, పానగల్ మెయిన్ రోడ్డు, శ్రీకాళహస్తి, చిత్తూరు - 517640.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి **తేది.30-06-2022న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.13-06-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.7,54,55,041/-** (అక్షరాల ఏడు కోట్ల యాభై నాలుగు లక్షల యాభై ఐదు వేల నలభై ఒక్క రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.03.03.2023న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.07-03-2023న (ఆంధ్రజ్యోతి - విశాఖపట్నం & తిరుపతి జిల్లా) (తెలుగు)** మరియు **ది హిందూ - విశాఖపట్నం & విజయవాడ అవుట్ స్టేషన్ ఎడిషన్ (ఇంగ్లీష్)** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.30-06-2022న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తుల వివరములు**

**పార్ట్-1 : ప్రైమరీ సెక్యూరిటీ :** ప్రత్యేకించి మొదటి ఛార్జ్ కలిగిన సంస్థ యొక్క మొత్తం ప్లాంట్ & మెషినరీ, ఎక్విప్‌మెంట్స్, స్వీకరించదగినవి మరియు ఇతర ఛార్జ్ చేయదగిన ప్రస్తుత ఆస్తులు.

**పార్ట్-2 : కొలేట్రాల్ సెక్యూరిటీ: ఆస్తి -1: 1) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.249/1967, తేది:20.02.1967, యస్ఆర్ఓ శ్రీకాళహస్తి ప్రకారం (ఒరిజినల్).**
**2) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1035/1978, తేది:05.07.1978, యస్ఆర్ఓ శ్రీకాళహస్తి ప్రకారం (ఒరిజినల్).**
**3) రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం.3181/2014, తేది:29.09.2014, యస్ఆర్ఓ శ్రీకాళహస్తి ప్రకారం (ఒరిజినల్).**
**4) టైటిల్ డీడ్ డిపాజిట్ యొక్క మెమోరాండం రిజిస్టర్డ్ నెం.370/2019, తేది:04.02.2019, యస్ఆర్ఓ శ్రీకాళహస్తి ప్రకారం (ఒరిజినల్)**
**ఆస్తి షెడ్యూల్:** శ్రీకాళహస్తి మున్సిపాలిటీ పరిధిలో, అసెస్‌మెంట్ నెం.1011008172 మరియు కొత్త డి.నెం.16/523, అసెస్‌మెంట్ నెం.15574 మరియు డి.నెం. 347 (పాత), విఎస్‌టి అసెస్‌మెంట్ నెం.708, శ్రీకాళహస్తి టౌన్, వార్డు నెం.16, పనగల్లు వద్ద సర్వే నెం.211/1ఎ లోని ఎ.4.20 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో 501.66 చ॥గ॥లు లేదా 419.39 చ॥మీ॥లు విస్తీర్ణం గల భూమి (అందు నిర్మించిన ఆర్‌సిసి భవనంతో కలిపి) యావత్తు ఆస్తి శ్రీ రంగనాథన్ మాధవన్, తండ్రి: లేటు ఎమ్.ఎ. రంగనాథన్ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** గడిపూడి సుశీలమ్మ గారి ఇల్లు - 21.18 మీ॥లు, **దక్షిణం:** పి.ఎస్. రోడ్డు - 19.65 మీ॥లు, **పడమర:** చెముదు వెంకట సుబ్బారెడ్డి మరియు బాలామణి గార్ల ఇల్లు - 21.48 మీ॥లు, **ఉత్తరం:** డి.ఎస్. శ్రీనివాసరావు గారి ఇంటి స్థలం - 19.65 మీ॥లు.,
**ఆస్తి -2: 1) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2146/2016, తేది:30.09.2016, యస్ఆర్ఓ తొట్టంబేడు ప్రకారం (ఒరిజినల్)**
**2) టైటిల్ డీడ్ డిపాజిట్ యొక్క మెమోరాండం రిజిస్టర్డ్ నెం.2859/2019, తేది:24.10.2019, యస్ఆర్ఓ తొట్టంబేడు ప్రకారం (ఒరిజినల్)**
**ఐటమ్ నెం.ఎ - ప్లాట్ నెం.12 :** సర్వే నెం.17/2 లోని మొత్తం ఎ.2.49 సెంట్ల విస్తీర్ణంలో ఎ.2.00 సెంట్లు విస్తీర్ణం దీనిలో ప్లాటులుగా వేసిన తరువాత ప్లాట్ నెం.12తో గల 177.77 చ॥గ॥లు లేదా 148.64 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఆస్తి శ్రీ శిలవనూరు వాసుదేవ రెడ్డి, తండ్రి : దశరథరామిరెడ్డి గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.13, **దక్షిణం:** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.11, **ఉత్తరం:** ప్లాట్ నెం.6.
**ఐటమ్ నెం.బి - ప్లాట్ నెం.24 :** సర్వే నెం.17/2 లోని మొత్తం ఎ.2.49 సెంట్ల విస్తీర్ణంలో ఎ.2.00 సెంట్లు విస్తీర్ణం దీనిలో ప్లాటులుగా వేసిన తరువాత ప్లాట్ నెం.24తో గల 132.41 చ॥గ॥లు లేదా 110.71 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఆస్తి శ్రీ శిలవనూరు వాసుదేవ రెడ్డి, తండ్రి : దశరథరామిరెడ్డి గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.23, **దక్షిణం:** ప్లాట్ నెం.25, **పడమర:** శ్రీకాళహస్తి - తడ రోడ్డు (చెన్నై రోడ్డు) నుండి చిలుకవారి కండ్రిగ గ్రామం రోడ్డు, **ఉత్తరం:** 30 అ॥ల వెడల్పు రోడ్డు.

తేది: 09-02-2024, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం, 11 ఫిబ్రవరి, 2024
7

# మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమే

పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు మళ్ళ విజయ్‌ప్రసాద్



8లో

# డాక్టర్ రవిరాజుకు మహోపాధ్యాయ అవార్డు



8లో


# నారా లోకేష్‌కు ఘనస్వాగతం



8లో

# ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైసీపీ ప్రభుత్వం విఫలం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల





8లో

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం బూడి

రూ.167 లక్షలతో కనీవినీ ఎరుగని రీతిలో ఆరోగ్య కేంద్రం





8లో

# 19వ వార్డు జాలరిపేటలో 36వ రోజు...

తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి -పేదల సమస్యలు తెలుసుకుంటూ వారితో సహపంక్తి భోజనం



8లో

# మాటలతో కోటలు కట్టడం కంటే.. చేతలతో అభివృద్ధి చేసి చూపడం నాకు తెలుసు

భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి





8లో

# 10వ వార్డు టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలో చేరికలు

కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన తూర్పు వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ



8లో

# జనసేన పార్టీలో చేరిన రాజగౌడ్



8లో

విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ పిలుపు మేరకు రాజ్‌గౌడ్‌కు కండువా వేసి స్వాగతం పలికిన నాగబాబు

# శంఖారావం నాదమే జగన్ పాలనకు చరమగీతం



8లో

# వైఎస్ఆర్ సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ల నియామకం

ఉమ్మడి విశాఖ జిల్లా డిప్యూటీ రీజనల్ కో-ఆర్డినేటర్లుగా గుడివాడ అమర్‌నాథ్

విశాఖసిటీ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదే శాల మేరకు వివిధ రీజనల్ కో-ఆర్డినేటర్లగా పార్ల మెంటు నియోజక వర్గాల వారీగా జిల్లాల బాధ్యతలను అప్పగించారు. ఉమ్మడి విశాఖ జిల్లా డిప్యూటీ రీజనల్ కో-ఆర్డినేటర్‌గా గుడి వాడ అమర్ నాథ్‌ను నియమించారు. విజయవాడ నగరపార్టీ అధ్యక్షుడు మల్లాది విష్ణును నియమించగా చెవిరెడ్డి భాస్క ర్‌రెడ్డిని ఒంగోలు పార్లమెంటుతోపాటు ఉమ్మడి నెల్లూరు జిల్లాల రీజినల్ కో-ఆర్డి నేటర్‌గా నియమించారు. వి.విజయ సాయిరెడ్డిని గుంటూరు పార్లమెంట్‌తోపాటు నర్సారావుపేట పార్లమెంటు, బాపట్ల పార్ల మెంటు నియోజవర్గాల రీజినల్ కో-ఆర్డినేటర్‌గా నియమించినట్లు తెలిపారు. పి.రామ సుబ్బారెడ్డిని కర్నూలు పార్లమెంటును నం ద్యాల పార్లమెంటు నియోజవర్గాల రీజినల్ కో-ఆర్డినేటర్‌గా నియ మించారు. కె.సురేష్‌బాబు కడపపార్లమెంటుతోపాటు రాజంపేట పార్లమెంటు నియోజకవర్గాల రీజనల్ కో-ఆర్డినేటర్‌గా నియమిం చినట్లు వైసీపీ ప్రధానకార్యాలయం నుండి తెలియజేశారు.



# ఏపీఈపీడీసీఎల్‌కు రెండు జాతీయ అవార్డులు



విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

వినియోగదారులకు మెరుగైన సేవలతో నింతర విద్యుత్‌ను సరఫరా చేస్తున్న ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు రెండు జాతీయ స్థాయి అవార్డులు లభించాయి. ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూషర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఇప్పయ్) ఆధ్వర్యంలో కర్ణాటకలోని బెల్గాంలోని శనివారం జరిగిని అవార్డుల ప్రధానోత్సవ కార్యక్ర మంలో ఏపీఈపీడీసీ ఎల్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ ఇమ్మడి తరుపున సంస్థ ఫైనాన్స్ డైరెక్టర్ డి చంద్రం ఈ అవార్డులను అందుకున్నారు. ఇంధన రంగంలో విద్యాత్ పంపిణీ సంస్థ ల నష్టాలను తగ్గించేందుకు ఉద్దేశించబడిన సరికొత్త కృత్రిమ మేధ మెషిన్ లెర్నింగ్ టెక్నిక్ వంటి అంశాలపై చర్చించేందుకు బెల్గాంలోని శూన్యఫార్మ్ రిట్రీట్‌లో ఇప్పయ్ ఆధ్వర్యంలో మిగతా 9లో

# గంజాయి రవాణాపై టాస్క్‌ఫోర్స్ ఉక్కుపాదం

104 కేజీల గంజాయి ఇన్నోవా కారు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం



8లో

# ఆడుదాం ఆంధ్ర ముగింపు వేదిక ఏర్పాట్లను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



# మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమే

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ఎన్నికల తర్వాత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమే వస్తుందని విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు మళ్ళ విజయప్రసాద్ ఘంటా పదంగా చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా కార్యాలయంలో జరిగిన అనుబంధ విభాగాల జోనల్ ఇన్చార్జీలు, అధ్యక్షులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అనుబంధ విభాగాలను బలోపేతం చేయాలని అనుబంధ విభాగాలు ఉన్నప్పుడే పార్టీ సునాయాసంగా విజయం సాధిస్తుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో నఅఉబంధ విభాగాలు మరింత బాధ్యతగా వ్యవహరించాలని ప్రతి వార్డు ప్రతి బూతులో కూడా అనుబంధ విభాగాల సభ్యులు ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకుని ముందుకు వెళ్లాలని కోరారు. మీకు కావలసిన సహకారం పార్టీ నుంచి ఎల్లప్పుడు ఉంటుందని ఆయనా హామీ ఇచ్చారు. ఈసమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు కోలా గురువులు మాట్లాడుతూ ఎన్నికలకు మనం సిద్ధంగా ఉండాలని పార్టీ విజయం కోసం మనమంతా అంకితభావంతో పనిచేయాలని కోరారు. జిల్లా పార్టీ అధ్య క్షులు కోలా గురువులు, జిల్లా పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవిరెడ్డి, జోనల్ ఇన్ చార్జిలు, ముత్తం శెట్టి వెంకట శివసాయి నందీష్, పీలా నాగావెంకటలక్ష్మి అల్లంపల్లి రాజబాబు, బర్కత్ ఆలీ కలిదిండి బంద్రీనాథ్ కంకాయల మారుతిప్రసాద్ జిల్లా అధ్యక్షోఉలు ఆళ్ళ లక్ష్మిణ జయ శివగణేష్, అడ్డాల కృపాజ్యోతి మాన్యాల శ్రీనివాస్, బోని శివరామకృష్ణ, పెండ్ల అప్పన్న, కెవి బాబా వానపల్లి ఈశ్వరరావు బయరపు రాధ, కోరడ అప్పలస్వామి నాయుడు, అద్దేపల్లి, రవిబాబు, నాగిరెడ్డి కిరణ్, పూర్ణనంద శర్మ పాల్గొన్నారు.

# డాక్టర్ రవిరాజుకు మహోపాధ్యాయ అవార్డు

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పూర్వ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కేజీహెచ్ మాజీ సూనరింటెండెంట్ ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ టి రవిరాజుకు మరో అవార్డు లభించింది. కిడ్నీ రోగులకు అందిస్తున్న విశేష సేవల్ని గుర్తించిఇ ఆయన్ను తెలంగాణా గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ మహోప్రాధ్యాయ అవార్డుతో సత్కరించారు. ఈనెల 9న హైదారాబాద్ లో జరిగిన ఇండియన్ సొసైటి ఆఫ్ నెఫ్రాలజీ సదరన్ చాప్టర్ వార్షిక సదస్సు ప్రారంభోత్సవ వేడుకల్లో డాక్టర్ రవిరాజు ఈ అవార్డు ను అందుకున్న డాక్టర్ రవిరాజును సహచర వైద్యులతో పాటు విశాఖ వాసులు అభినందనలతో ముంచెత్తారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ...

నర్సీపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని కాం గ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఘాటుగా విమర్శించారు. శనివారం నాతవరం మండలం ములగపూడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షర్మిల మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం ఎంపీలు ఎందుకు రాజీనామాలు చేయలేదని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా తీసుకురాకుండా ఐదేళ్లుగా రాష్ట్రంలోని 25 మంది ఎంపీలు గాడిదలు కాసారా అని మాట తప్పను... మడం తప్పను అంటూ అధికారంలోకి వచ్చిన మీరు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నాక ఇచ్చిన హామీని గాలి కొదిలేశారని విమర్శించారు. ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. మెగా డీఎస్సీ అని దగా డీఎస్సీ చేశారని ఆమె ఆరోపించారు. డీఎస్సీ నోటిఫికేషన్ రెండు నెలల్లో ఎన్నికలు ఉండగా ఇప్పుడిస్తారాఅని ప్రశ్నించారు. మధ్యం అనేది లేకుండా చేసి ఓట్లు అడుగుతా అన్న జగన్మోహన్ రెడ్డి సర్కారీ మద్యం అమ్ముతుందన్నారు. వాళ్లు పెట్టిన రేటుకే మందు కొనాలి.. వాళ్ల బూమ్ బూమ్ అమ్మితే అదే కొనాలి... స్పెషల్ స్టేటస్ అమ్మితే అదే కొనాలి అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అమ్ముతున్న బ్రాండ్లు తాగి 25 శాతం మంది లివర్ చెడిపోయి చనిపోతున్నారన్నారు. నా పుట్టింటికి అన్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్‌లో అడుగు పెట్టానన్నారు. భూములు కబ్జా చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రెండు సార్లు వైఎస్సార్ కు సీఎం పదవి ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు బీజేపీకి లొంగిపోయాయని ఎద్దేవా చేశారు. ఒక ఎంపీ, ఎమ్మెల్యే లేకపోయినా ఏపిలో బీజేపీ రాజ్యం చలాయిస్తుందన్నారు. టీడీపీ, వైసీపీ పార్టీలతో బీజేపీ ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుపుతుందన్నారు. చంద్రబాబు జగన్ బీజేపీ కాళ్లు పట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పోలవరం కావాలన్న, కాంగ్రెస్ గెలిపించాలన్నారు. ఇది మా రాజధాని అని చెప్పుకోవడానికి ఒక ఊరు ఉందన్నారు. ఎన్నికల్లో పంచే డబ్బులు తీసుకోండి అది మీ డబ్బే... కానీ రాష్ట్ర భవిష్యత్తును కోరుకునే కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. మనం చేయి చేయి కలిపితే ఇదంతా సాధ్యం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ కేంద్ర మంత్రులు జెడి సేలం, ఎం.పల్లంరాజు, అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి రుత్తల శ్రీరామూర్తి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యాక్షులు మీసాల సుబ్బన్న, వేగి దివాకర్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం బూడి

విశాఖపట్నం, ఫిబ్రవరి 1౧0, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కె కోటపాడు మండలం లంకవానిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాధమిక ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభోత్సవం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సుమారుగా కోటి అరవైఏడు లక్షల రూపాయలతో ఈనూతన ఆరోగ్య కేంద్ర భవనం కొత్త హంగులు అద్దుకుంది దాదాపుగా 50ఏళ్ల క్రితం లంకవానిపాలెం గ్రామంలో వున్న ప్రాధమిక ఆరోగ్య కేంద్ర భవనం శిధిలవస్థకు చేరుకోవడం తో బూడన్న కృషితో నూతన ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించుకోవడం జరిగింది ఈ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం త్వరలో 24 గంటల సేవలను అందుబాటులోకి తీసుకుని రానుంది ఈ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఆరోగ్య పరంగా ఎటువంటి సమస్యలు వున్న ఎటువంటి సమస్యలు వున్న ఎటువంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలి అన్నా ఇకపై సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండా ఏ సమయంలో అయినా వైద్య సేవలు అందుబాటులోకి రానునున్నాయి. ఏది ఏమైనా అభివృద్ధే ధ్యేయంగా మాడుగుల నియోజకవర్గం ఖ్యాతిని నలుదిశలా వ్యాపింప చేస్తున్న బూడన్నకు మాడుగుల ప్రజానీకం ఎప్పటికీ ఋణపడి వుంటారు. అభివృద్ధి అనే మాట చిన్నదదే కానీ దాని ఆచరణ చాలా గొప్పది. బూడన్న అభివృద్ధి అనే ఆచరణలో పెద్దవారు మంచి మనసున్న వారు నీ ఋణం ఎప్పటికీ తీర్చులేని అన్నా... నువ్వు చేసిన అభివృద్ధి ముందు మా ఓటు చాలా చిన్నది. అటువంటి చిన్న బహుమతులతో మిమ్మల్ని మరలా శాసనసభ సభ్యులుగా ఎన్నుకోవడం మా ముందు వున్న ధ్యేయం మరింత అభివృద్ధి కావాలంటే మళ్ళీ బూడన్నే రావాలి అని మాడుగుల ప్రజానీకం కోరుకుంటున్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, ఎంపిపి రెడ్డి మోహన్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# 19వ వార్డు జాలరిపేటలో 36వ రోజు...

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాద యాత్రకు ప్రజలు హారతులు పడుతున్నారు. ఈ మేరకు శనివారం 36వ రోజు పెదజాలరి పేట ప్రాంతాలలో గడపగడపకు జనములో జనం కోసం పాదయాత్రగా వెళ్లి వారి సంక్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జాలరిపేట ప్రాంతంలో వాడమోదుల జగ్గయ్య ఇంటిలో మధ్యాహ్న భోజనము చేసి మరల పాదయాత్ర ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం సంబందించి ఇప్పటికీ పెండింగలో ఉన్న లనేక సమస్యలకు పరిష్కారం చూపించామని వివరించారు. 36రోజుల నుంచి తూర్పు నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్నామని అదేవిధంగా గడపగడపకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకునో సత్వర పరిష్కారం వెనువెంటనే చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసీపీ ఇంచార్జి సూరాడ దాస్, వాడామోదుల గణేస్, 19వ వార్డు గ్రామా పెద్దలు కన్వీనర్లు, అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు అభిమానులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామా పెద్దలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ వార్డు టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలో చేరికలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 10వ వార్డు వైసీపీ నాయకులు బొండా శ్రీను సమక్షంలో శనివారం స్థానిక జీవీఎంసీ 10వ వార్డు రవీంద్రనగర్ ప్రాంతంకు చెందిన 10వ వార్డు విశ్వకర్మ సేవా సంఘం అధ్యక్షులు కె శిశికుమార్, కార్యదర్శి మాచర్ల సాధురావు ఇదివరకు టిడిపి లో కొనసాగిన శనివారం వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వీరికి లాసన్స్ బే కాలనీ విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త పార్టీకార్యాలయంలో ఎంపీ ఎంవివి సత్యనారాయణ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఈ పార్టీలో జాయిన్ అయిన వవారిని అభినందించారు. ఈసందర్భంగా ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి చూసివైసీపీ పార్టీలోకి రావడం జరిగింది అని అన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని సీనియర్ నాయకులు ఇలా వైసీపీ పార్టీలోకి ముందుకు రావడం చాలా సంతోషం అని అన్నారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, చలం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో చేరిన రాజగౌడ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

బానిసలుగా కాదు నాయకులుగా ఎదుగుతాం జనసేన పార్టీ తోనే అది సాధ్యం అవుతుందన్నారు. చెయ్యి చెయ్యి కలుపుదాం ఉత్తరాంధ్ర అభివృద్ధి కి పాటుపడదాం జనసేన టీడీపీ ప్రభుత్వం తోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యం అన్నారు. ప్రజల్లోకి ఉత్తరాంధ్ర పోరుబాట రానున్న 2024సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిడీపీ పార్టీలకు 34అసెంబ్లీ 5ఎంపీ టికెట్లు ఉత్తరాంధ్ర ప్రాంతంలో గెలిపించుకుందాం విశాఖపట్నంలో ఐటీ పరిశ్రమ అభివృద్ది చెందాలంటే జనసేన టీడీపీ ప్రభుత్వం రావలసిన అవసరం ఎంతైనా ఉందని రాజుగౌడ్ యాత తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎస్ఆర్సీపి ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర ప్రాంతంలో నిరుద్యోగ యువత వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఐదు సంవత్సరాలుగావిశాఖలో ఉత్తరాంధ్ర ప్రాంతంలో గానీ ఏ ఒక్క పరిశ్రమ రాలేదని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని ఎస్సీఎస్టీ బీసీ మైనార్టీలను అణగదొక్కారని తెలిపారు. 2024సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలు నిరుద్యోగులు యువత విద్యార్థులు మొత్తం జనసేన కు సపోర్టుగా ఉండి ఉత్తరాంధ్ర సత్తా చాటుతామని హెచ్చరించారు. జనసేన పార్టీ ప్రభంజన సృష్టించడం ఖాయమని తెలియజేశారు.



# అరుదైన అద్భుతం...

నక్కపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద బోదిగల్లం ఉన్నత పాఠశాలలో ఒక అద్భుతాన్ని చూశారు. స్కూల్ పక్కన ఉన్న అరటి పెరట్లో పైకి రావాల్సి అరటి గల కాండం మధ్యలో రావడం ఆశ్చర్యం కలిగించింది. ఈ అద్భుతాన్ని చూసిన విద్యార్థులు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున చర్చించుకున్నారు.

# షర్మిలమ్మను కలసిన మేడేటి



నక్కపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. కాకినాడ జిల్లా తునిలో రాత్రి జరిగిన బహిరంగ సభలో ఆమెను కలిశారు. పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు.

# రమేష్‌ను అభినందించిన వంగలపూడి అనిత..



నక్కపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

మండలంలోని మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన రమణ క్లస్టర్ పరిధిలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో కష్టపడి పనిచేసిన సోషల్ మీడియా కన్వీనర్ సాదిరెడ్డి రమేష్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ వంగల పూడి అనిత, నక్కపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో అభినందించారు.

# గళమెత్తిన బ్రాహ్మణ శంఖారావం..



చోడవరం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

గతంలో బ్రాహ్మణులకు మేలు చేసిన ప్రభుత్వాలకే నాయకత్వం, అధికారం కట్టబెట్టాలని బ్రాహ్మణ శంఖారావంలో ఐక్యంగా గళమెత్తారు. బ్రాహ్మణ సంఘం ఆర్బీఎస్ ఉపాధ్యక్షుడు ఎం.విస్సు అధ్యక్షతన చోడవరం గంగా ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన బ్రాహ్మణ శంఖారావం సభకు బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య, పురుషోత్తమ రాజు, స్థానిక మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వేమూరి ఆనంద సూర్య మాట్లాడుతూ 2014లో గత తెలుగుదేశం ప్రభుత్వం బ్రాహ్మణులను ఆదుకునేందుకు సుమారు రూ.500 కోట్ల నిధులతో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పరిచి కశ్యప, గరుడ, విద్యా భారతి, తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలియజేశారు. బ్రాహ్మణుల ఔన్నత్యానికి గుర్తుగా మాజీ ప్రధాని దివంగత నేత పి.వి.నరసింహారావు, ఎంఎస్ స్వామినాథన్‌లకు భారతరత్న అవార్డులను అందజేసిన ప్రధాని నరేంద్ర మోదికు బ్రాహ్మణుల అందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వాలు చేసిన సంక్షేమ పథకాలను తొక్కిపెట్టి బ్రాహ్మణ వ్యతిరేకిగా మారిన ప్రస్తుత సీ.ఎం. జగన్మోహన్ రెడ్డిని సాగనంపాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ కో-ఆర్డినేటర్ కొమ్మనమంచి నరసింహమూర్తి మాట్లాడుతూ బ్రాహ్మణులను అన్ని విధాల ఆదుకున్న మాజీ సి.ఎం.చంద్రబాబు నాయుడుకే తిరిగి అధికారం కట్టబెట్టాలని, ఈ దిశలో బ్రాహ్మణులంతా ఐకమత్యంతో కృషి చేయాలన్నారు. టి.డి.పి, జనసేన అధికారంలోనే రానున్న ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందుకోవాలని సూచించారు. శాఖలు, వర్గ బేధాలు లేకుండా బ్రాహ్మణులు, ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే వారినే తిరిగి ఎన్నుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అధికారుల కాళిదాసు, రామలింగ శాస్త్రి, వింజమూరి శంకర్, గుంటూరు సత్య నారాయణ, ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, అందుకూరి కిరణ్, బైరా ఫౌండేషన్ అధినేత సోదరుడు బ్రహ్మానాయుడు చోడవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బత్తుల తాతయ్య బాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, గోటేటి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్మాక క్షేత్రాన్ని దర్శించుకున్న జిల్లా రిజిస్ట్రార్లు

నక్కపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



అనకాపల్లి, విజయనగరం జిల్లాలకు సంబంధించిన జిల్లా రిజిస్ట్రార్లు జానకి దేవి వెంకటేశ్వర కుమారీలు శనివారం సాయంత్రం ప్రాచీన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉపమాక్షేత్రాన్ని దర్శనం చేసుకుని ఆనందించారు. అర్చకులు కృష్ణమాచార్యులు, స్వామివారి ఉత్సవ మూర్తులకు పూజలు చేసి శాశ్వత్రాన్ని బహుకరించి స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. ప్రాచీన పుణ్యక్షేత్ర ఉప్మాక క్షేత్రానికి సంబంధించి ఆలయ విశేషాలను అర్చకులు కృష్ణమాచార్యులు ఇరువురికి తెలిపారు. స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందని ఇంత ప్రాచీన పుణ్యక్షేత్రం దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. వీరి వెంట సబ్ రిజిస్టర్ జిలాని గౌసియా, సీనియర్ గుమస్తా శ్రీకాంత్, సబార్డినేట్ నాయుడు తదితరులు ఉన్నారు.

# రాఘవ కుటుంబం పరామర్శించిన కాపు ఉద్యమనేత ముద్రగడ



నక్కపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

కాకినాడ జిల్లా ఏలేశ్వరం గ్రామానికి చెందిన రెడ్డి రాఘవ కుటుంబాన్ని మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం శనివారం ప్రమర్శించారు. రాఘవ భార్య లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసినదే..! ఈ విషయాన్ని తెలుసుకున్న ముద్రగడ పద్మనాభం రాఘవ ఇంటికి వచ్చి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు రాజకీయ ప్రముఖులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# రాష్ట్రంలో దళితవాడ ప్రత్యేక పంచాయితీలను ఏర్పాటు చేయాలి

## అంబేద్కర్ ఇండియా మిషన్ వ్యవస్థాపకులు సునీల్ కుమార్

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



నాటి సమాజంలో బాగా వెనకబడిఉన్న దళిత వాడలు అభ్యున్నతి బాట పట్టాలంటే రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి జనాభాకు ఒక దళిత వాడ ప్రత్యేక పంచాయతీల ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అంబేద్కర్ ఇండియా మిషన్ (ఏఐఎం) వ్యవస్థాపకులు, రాష్ట్ర అగ్నిమాపక సర్వీసులు, విపత్తుల నిర్వహణ విభాగం డైరెక్టర్ జనరల్ పివి.సునీల్ కుమార్ నొక్కి వక్కాణించారు. అంబేద్కర్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో దళిత సంఘాల నేతలు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పాయకరావుపేటలోగల ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో శనివారం రాత్రి జరిగిన దళిత వాడ పంచాయతీ సాధన సంకల్ప ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న సునీల్ కుమార్‌ను స్థానిక దళిత సంఘాల నేతలు ప్రజా ప్రతినిధులు పలువురు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేదిక వద్ద ఏర్పాటుచేసిన ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ అనంతరం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఇండియా మిషన్ వ్యవస్థాపకులు (ఏఐఎం) సునీల్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధికి నోచుకోక అట్టడుగున ఉన్న దళితవాడ అభివృద్ధి కోసం దళితవాడలను ప్రత్యేక పంచాయతీలుగా తీర్చిదిద్దడమే ఏఐఎం లక్ష్యమని ఆయన ఉద్ఘటించారు. రాష్ట్ర జనాభా నుంచి పన్నుల రూపేనా ఏడాదికి రూ.1.44 వేల కోట్ల బస్సులు అవుతుండగా, అందులో సుమారు 18 నుంచి 20 శాతం ఉన్న దళిత వర్గీయుల నుంచి 25 వేల 900 కోట్ల రూపాయల మేర పన్నులను దళితులు చెల్లిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇందులో కేవలం దళితుల కోసం పాలక ప్రభుత్వాలు ఏడాదికి రూ.18 వేల కోట్ల మేరా నిధులు కేటాయిస్తే దళితవాడలు ఎంతో అభివృద్ధి చెందుతాయన్న ఆశాభావాన్ని సునీల్ కుమార్ వ్యక్తం చేశారు.రాష్ట్రంలో పాలకు ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దళిత వాడ ప్రత్యేక పంచాయతీల ఏర్పాటుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దళిత వాడ ప్రత్యేక పంచాయతీల ఏర్పాటుతో పాటు వాటి అభివృద్ధి కోసం ఏడాదికి ఒక్కో పంచాయితీకి రెండు కోట్ల రూపాయలు చొప్పున ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా నిధులు కేటాయించినట్లయితే ఆయా పంచాయితీలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఏడాదికి 6 వేల కోట్ల రూపాయల మేర దళితవాడ పంచాయితీల అభివృద్ధికి, మరో 6 వేల కోట్లు దళిత విద్యార్థుల స్కాలర్ షిప్‌లకు, మిగతా 6 వేల కోట్ల రూపాయలు వైద్య, విద్య, విద్యా విధానం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించినట్లయితే బాగా వెనకబడి పోయిన దళితవాడలు అంబేద్కర్ ఆశయం మేరకు అభివృద్ధి చెందగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్, దళిత నాయకులు విజయ్ కుమార్, సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్, జడ్పిటిసిలు లంక సూరి బాబు, కాకర దేవి, దళిత నేతలు విలియం కేరి, ఇంజరపు సూరిబాబు, జాలాది విజయ, అజయ్ రాజు, జోనల్ ఇంచార్జ్ అప్పారావు, సోషల్ మీడియా కన్వీనర్ రత్నకుమార్, జ్ఞానేశ్వరి, మల్లమ్మ పాల్గొన్నారు.

# డిఫెన్స్ మద్యం విక్రయాలపై టాస్క్ ఫోర్స్ కొరడా

## ఒకరు అరెస్ట్, 88 మద్యం సీసాలు స్వాధీనం

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో అక్రమంగా డిఫెన్స్ మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్న వ్యక్తిని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. సీపీ రవి శంకర్,ఎస్బీ ఏడిసిపి వెంకటరావు ఆదేశాల మేరకు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి, బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లో గల ఓ ఇంట్లో డిఫెన్స్‌కు సంబంధించిన లిక్కర్ బాటిల్స్ నిల్వ ఉంచి అముతున్నారన్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. టాస్క్ ఫోర్స్ ఏసీసీ ప్రసాదరావు నేతృత్వంలో సిటిఎస్ సిఐ అప్పలనాయుడు సిబ్బందితో కలిసి జరిపిన దాడుల్లో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి వివిధ రకాల 88 లిక్కర్ బాటిల్స్‌ను స్వాధీన పరుచుకొని తదుపరి చర్య నిమిత్తం ఫోర్త్ టౌన్ పోలీసులకు అప్పగించారు.

# కుల గణన తర్వాత

## ప్రత్యేక దళితవాడ పంచాయితీల ఏర్పాటుకు సీఎం జగన్ హామీ

## -అంబేద్కర్ ఇండియా మిషన్ వ్యవస్థాపకులు సునీల్ కుమార్



నక్కపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేపట్టిన కుల గణన పూర్తయిన తదుపరి జనాభా ప్రాతిపదికన దళితవాడ ప్రత్యేక పంచాయితీల ఏర్పాటుకు కృషి చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చినట్లు అంబేద్కర్ ఇండియా మిషన్ వ్యవస్థాపకులు సునీల్ కుమార్ తెలిపారు. కుల గణన ప్రక్రియ ఈనెల 15వ తేదీతో ముగియనున్నందున ఆ తర్వాత జనాభా ప్రాతిపదికన ప్రతి వెయ్యి మందికి ఒక దళిత వాడ పంచాయితీని ఏర్పాటు చేసే విషయాన్ని తమ ప్రభుత్వం పరిశీలిస్తుందని అంబేద్కర్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో కలిసిన దళిత ప్రతినిధులకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు సునీల్ కుమార్ తెలిపారు.

# పరీక్షకు వెళ్లిన డిగ్రీ విద్యార్థి అదృశ్యం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పరీక్షకు వెళ్లిన డిగ్రీ విద్యార్థి అదృశ్యం అయినట్టు కంచరపాలెం పోలీసులకు శనివారం ఫిర్యాదు అందింది. అగనంపూడి ప్రాంతానికి చెందిన భూక్య కృష్ణ సాయి వర్ధన్ నాయక్(19) బీచ్ రోడ్డులోని సన్ ఇంటర్నేషనల్ కాలేజీలో డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నారు. డిగ్రీ పరీక్షల నిమిత్తం ఈ నెల 8న పరీక్షలు రాయడానికి కంచరపాలెం ఊర్వశి థియేటర్ జంక్షన్ వద్ద గల గౌరీ డిగ్రీ కళాశాలకు వర్ధన్ నాయక్ వెళ్ళాడు. పరీక్ష రాసిన తర్వాత విద్యార్థి ఇంటికి చేరక పోవడంతో తల్లి వసంత, కొడుకు కోసం కళాశాలకు వెళ్ళింది. పరీక్ష పూర్తి కావడానికి అరగంట ముందే వర్ధన్ నాయక్ వెళ్లిపోయినట్టు ఇన్విజిలేటర్ చెప్పారు. ఈ మేరకు తల్లి వసంత పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కంచరపాలెం పోలీస్ స్టేషన్ మహిళా హెడ్ కానిస్టేబుల్ కే.కృష్ణకుమారి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# గంజాయి రవాణాపై టాస్క్ ఫోర్స్ ఉక్కుపాదం

## 104 కేజీల గంజాయి, ఇన్నోవా కారు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గంజాయి రవాణా నియంత్రణకు టాస్క్ ఫోర్స్ పోలీసులు గట్టి నిఘాతో అడ్డు కొంటున్నారు. పోలీస్ కమిషనర్ రవి శంకర్, ఎస్‌బి ఎడిసిపి వెంకట్రావు ఆదేశాల శనివారం పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధి సరిపల్లి జంక్షన్ వద్ద ఇన్నోవా కారులో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురిని టాస్క్ ఫోర్స్ ఏసీపీ ప్రసాదరావు ఆధ్వర్యంలోని సిటిఎస్ సిఐ మల్లేశ్వరావు సిబ్బందితో కలిసి పట్టుకొన్నారు. నిందితుల నుండి 104 కేజీల గంజాయి, ఇన్నోవా కారు, ఐదు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొన్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను పెందుర్తి పోలీసులకు అప్పగించారు.

# నారా లోకేష్‌కు ఘనస్వాగతం

విశాఖసిటీ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్రా కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్‌కు శనివారం విశాఖ ఎయిర్ పోర్టులో ఆ పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు ఘనస్వాగతం పలికారు. ఆదివారం నుండి ఇచ్ఛాపురంలో ప్రారంభంకానున్న శంఖారావం కోసం విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. ఆయన స్వాగతం పలికిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరు న పలకరించారు. పార్టీ శ్రేణులకు అభివాదం చేసి ఎయిర్‌పోర్టునుండి రోడ్డు మార్గాన ఆయన ఇచ్ఛాపురం బయలుదేరి వెళ్ళారు. ఇచ్ఛాపురంలో ఉదయం 10.30 గంటలకు యువనేత లోకేష్ చేతులమీదుగా శంఖారవం కార్యక్రం శ్రీకారం చుట్టారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉత్తరా ంధ్ర నలుమూలల నుంచి ఇచ్ఛాపురంకు పార్టీ ముఖ్యనాయకులు చేరుకుంటున్నారు.

# శంఖారావం నాదమే జగన్ పాలనకు చరమగీతం

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ప్రజా చైతన్యానికికే శంఖారావం అని టిడిపి దక్షిణ నియోజకవ్గం ఇన్‌చార్జి గండి బాబ్జి అన్నారు. టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ శంఖారావం పేరుతో ప్రజల్లోకి వస్తున్న నేపథ్యంలో శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికివస్తున్నారని అన్నారు. శంఖారావం నాదమే జగన్ పాలకు చరమగీతంయువగలం పేరుతో సుమారు 3,200 కిలోమీటర్లు పాదయాత్ర చేసారు. సుమారు 120 నియోజకవర్గాల వరకు పూర్తిచేసారన్నారు. ఆ యాత్ర పూర్తికానటువంటి సుమారు 40 నుంచి 50 నియోజక వర్గఅలకు శంఖారావంలో పూర్తిచేస్తారన్నారు. రేపటి నుంచి ఇచ్ఛాపురం నుంచి మొదలయ్యే శంఖారావం రోజుకు మూడు నియోజకవర్గాలు చొప్పున జరుగుతుందని, శంఖారావం యాత్ర 18వ తారీఖున విశాఖతో ముగస్తుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్లప్రసాద్ మాట్లాడుతూ యువనేత లోకేష్ నిర్వహిస్తున్న శంఖారావం ప్రజల్లో చైతన్యం తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. యువగళం పేరుతో చేసిన పాద యాత్రలో ప్రజల సమస్యలను స్వయంగా తెల్సుకున్నారు. అధికారంలోకి రాగానే ఆ సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తా రనిచెప్పారు. లోకేష్ చేస్తున్న పాదయాత్రలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని అన్నారు.

# మాటలతో కోటలు కట్టడం కంటే..

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయుటకు విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి జై జగన్ జై అవంతి నినాదాలుతో అడుగడుగునా వార్డు ప్రెసిడెంట్ పోతిన హనుమంతురావు ఆధ్వర్యంలో ప్రజలు నాయకులు అభిమానులు సాదర స్వాగతం పలకడం జరిగింది. ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభివాదం చేసుకుంటూ వారి మద్యకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన ప్రభుత్వ పాలన గురించి అడుగగా మేమంతా సంతోషంగా ఉన్నామని ప్రజలు ఆనందంతో హర్షం వ్యక్తం చేయడం జరిగింది. వైసీపీ ప్రభుత్వ పాలనలో 5వ వార్డు పరిధిలో గల సాయిరాం కోలనీ శ్రీనివాస్‌నగర్ వైయస్సార్ కోలనీ, రాజీవ్ గృహ కల్పకోలనీ బొట్టవాని పాలెంలో జీవీఎంసీ సాధారణ నిధులు రూ. 1కోటి 10లక్షలు రూ సిసి రోడ్లు బిటి రోడ్లు మరియు డ్రైనేజీ కాలువలు నిర్మాణం కోసం ముత్తంశెట్టి శంకుస్థాపన చేశారు. గత టిడిపి ప్రభుత్వ పాలనలో నాకు పథకాలు అందాలి అంటే నరకయాతన పడ్డాను వైసీపీ ప్రభుత్వం వచ్చాక పైసా లంచం లేకుండా వివో చూపకుండా నేరుగా మావద్దకే వాలంటీర్‌లు అందివ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈనేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఈ నాలుగున్నర ఏళ్ళలో ముఖ్యమంత్రి పాలనలో నేను ఎమ్మెల్యేగా మదురవాడ జోన్‌లో రమారమి 300కోట్లు పైగా సంక్షేమం అభివృద్ధి క్రింద నేను వుండటం జరిగింది. సిసి రోడ్లు డ్రైనీజీ వ్యవస్థ నిర్మాణాలు వాకింగ్ ట్రాక్ లు ఓపెన్ జిమ్‌లు సామాజిక భవనాలు, త్రాగునీటి సౌకర్యార్థం ఇంటింటి కోళాయిలు పైప్ లైన్లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసి చూపామని గత ప్రభుత్వాలు అధికారం కోసం పాటుపడితే వైసీపీ ప్రభుత్వ మాత్రం ప్రజలు సంక్షేమం అభివృద్ధి కోసం పాటు పడుతున్నారు. ఒక్క భీమిలి నియోజకవ్గం లో ఎన్నొ అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ఆయన ఈరెండింటిని రెండు కళ్ళుగా చూసి అన్ని వర్గాలకు పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అలాంటి నాయకుడే మరల ముఖ్యమంత్రి అయితే మరింత పాలన అందిస్తారని మీరంతా ఆయనకు మద్దతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం గెలుస్తే నే జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని అప్పుడే మీరు కోరుకున్న మునపటి మా పాలన మరింత బాగాగా అందించడం జరుగుతుంది ఇది మరవకూడదని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలు సమస్యలు ముత్తంశెట్టికి చెప్పుకోగా సమస్యలు విన్న అవంతి త్వరితగతిని పూర్తి చేయానలి సంబంధిత అధికారులుకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.సమస్యలు పరిష్కారంకై శ్రీకారం చుట్టిన అవంతికి స్దానికులు సంతోషంతో ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మదురవాడ జోన్ వార్డు వైసీపీ శ్రేణులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు గృహసారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర ముగింపు వేదిక ఏర్పాట్లను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

7వ పేజీ తరువాయి..

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

విశాఖ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి విశాఖ నగరానికి విచ్చేయుచున్నందున పీఎం పాలెంలో గల డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఏసీఏ విడిసిఏ క్రికెట్ స్టేడియం నందు ఏర్పాట్లను పటిష్ట పరచాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శని వారం ఆయన నగరంలోని ముందుగా తాటి చెట్ల పాలెం, మర్రిపాలెం ఎస్‌ఏడి, గోపాలపట్నం వేప గుంట, చినముసిడివాడ వరకు రోడ్లు పారిశుధ్యం పనులు పరిశీలించి అంనతరం పీఎం పాలెం క్రికెట్ స్టేడియంను జీవీఎంసీ అధికారులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా జీవీఎంసీ కమి షనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విశాక వేదికగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నందున ఆ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈనెల 13వ తేదీన ముగింపు ఉత్సవాలకు విచ్చేస్తున్న సందర్భంగా నగరంలో గల ప్రధాన కూడళ్లతో పాటు రోడ్లు సెంట్రల్ మీడియన్ లలో వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే సెంటర్ మీడియన్‌లలో మొక్కలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అస్తవ్యస్తంగా ఉన్న కేబుల్ వైర్లను క్రమబద్ధీకరించాని అధికారులను ఆదేశించారు. అనంతరం పోతుల మల్లయ్య పాలెం వద్ద క్రికెట్ స్టేడియంను సందర్శించి ఆక్కడ ఆడుదాం ఆంధ్ర ముగింపు ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కొరకు ఏర్పాటు చేస్తున్న వేదిక పనులను పరిశీలించారు. వీక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా స్టేడియం నందు పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలన్నారు. తదుపరి పోతుల మల్లయ్య పాలెం పరిసరాల ప్రాంతాలలో పారిశుద్ధ్యం రోడ్ల మరమ్మత్తులు స్టేడియంలో పారిశుద్ధ్యం పనులు తాగునీరు విద్యుత్ మొదలగు సౌకర్యాల ఏర్పాట్లును చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి రవి కృష్ణరాజు, పర్యవేక్షక ఇంజనీర్లు సిసిపి సురేష్‌కుమార్, జోనల్ కమి ష నర్ డి లక్ష్మి, యుసిడి పివో కె కనకమహాలక్ష్మి ఇఇ శాంతి రాజ్ స్టేడియం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీగౌరీ పరమేశ్వరుల ఉత్సవం

చోడవరం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోట శ్రీగౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఉత్సవ కమిటీ సభ్యులు ఆద్వర్యంలో కన్నుల పండువగా శనివారం నిర్వహించారు. శనివారం ఉదయం నుంచి గ్రామస్తులు, భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి శ్రీగౌరీపరమేశ్వరుల ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌరీపరమేశ్వర ఆలయం వద్ద భక్తులకు ప్రసాదం పంపిణీ చేసారు. అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, అనకాపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు కొణతాల పెదబాబు, పీలా శ్రీకాంత్, దాడి రత్నాకర్ అచ్చుత దంపతులు, ఉగ్గిన రమణమూర్తి, కశింకోట సిఐ వినోద్‌బాబు శ్రీగౌరీపరమేశ్వరులను దర్శించుకొని ప్రత్యేకపూజలు జరిపారు. వీరిని ఉత్సవ కమిటీ సభ్యులు సన్నాయి మేళాలతో స్వాగతం పలికి శాలువాలు కప్పి గౌరీపరమేశ్వరుల చిత్రపటాలను అందించి సత్కరించారు. రాత్రికి గ్రామంలో బుర్రకదజలు, డాన్స్ బేబి డాన్స్‌లు, దాడిడాన్స్ మస్, డాన్స్ ధమాకా తదితర ప్రోగ్రాలు ఏర్పాటు చేసారు. అలాగే గ్రామంలో మిరుమిట్లు గొలిపే విధ్యుత్ అలంకఱణ ఏర్పాటు చేసారు. శ్రీగౌరీపరమేశ్వరుల శాశ్వత నిధిని ప్రారంభించిన దాడి రత్నాకర్ అచ్చుత దంపతులు. కశింకోట శ్రీగౌరీ పరమేశ్వరుల ఉత్సవానికి శాశ్వత నిధిని తెలుగుదేశం సీనియర్ నాయుకులు దాడి రత్నాకర్ అచ్చుత దంపతులు చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఈ నిధికి రత్నాకర్ 2 లక్షల రూపాయలు నిధిని ఉత్సవ కమిటీకి అందించారు. అందించిన వారికి రత్నాకర్ అచ్చుత చేతులు మీదుగా శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వేగి గోపికృష్ణ, యువ నాయుకులు కాండ్రేగుల సతీష్, పెంటకోట రాము, వేగి దొరబాబు, వేగి వెంకటరావు, వేగి సాయి, ఆనంద్ మాస్టారు, కోయిలాడ నాగు, వేగి పవన్‌కుమార్, బొడ్డేడ భాలాజి తదితరులు పాల్గొన్నారు.

# 150 మంది ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లు కేంద్రం పథకంతో నిరుపేదలకు మేలు



సింహాచలం ఫిబ్రవరి 10ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లు వల్ల నిరుపేదలకు ఎంతో మేలు చేకూరుతుందని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల.శ్రీనుబాబు అన్నారు. శనివారం సింహాచలంలోని సింహగిరి హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ ద్వారా 150 మంది లబ్ధిదారులకు ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లు ను శ్రీనుబాబు చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ ఈ పథకం వల్ల గ్రామిణ ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యావంతంగా ఉంటుందన్నారు. పోగబారిన పడి కష్టాలు ఉండబోవున్నారు. ఏజెన్సీ డీలర్ గంట్ల.కిరణ్‌బాబు మాట్లాడుతూ 150ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అడవివరం పరిసర ప్రాంత ప్రజలు సింహగిరి గ్యాస్ ఏజెన్సీలో ఈ పథకం కోసం కోత్తగా దరఖాస్తు చేసుకోవచ్చనని, కేంద్ర సూచించిన అర్హతలు కలిగి ఉండాలన్నారు. ఈ పథకం కింద ఉచితంగా ఒక గ్యాస్ స్టావ్, పూర్తి గ్యాస్‌తో కూడిన సిలెండర్, రెగ్యులేటర్, పైపు డాక్యుమెంట్లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ తరుపున గౌతమి, సత్యవతి, పలువురులబ్ధిదారులు పాల్గొన్నారు.

# జగన్ సంస్కరణలు..భవిష్యత్ తరాలకు సోపానాలు!

## గ్రంథాలయ ప్రారంభోత్సవంలో ఛైర్మన్ కొండారాజీవ్ గాంధీ, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త



సిఎంజగన్ నేతృత్వంలోని వైసిపిప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలు భవిష్యత్‌తరాలకు సోపానాలని, ఎంతోమేలు జరుగుతుందని జిల్లాగ్రంధాలయసంస్థ ఛైర్మన్ కొండారాజీవ్‌గాంధీ, పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అభివర్ణించారు. మండలకేంద్రంలోని రాజేంద్రపాలెంలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన గ్రంధాలయభవనాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ–తొలిసారిగా అల్లూరిజిల్లా మూడు శాఖాగ్రంధాలయాలు మంజూరయ్యాయన్నారు. వీటిలో అరకునియోజకవర్గంలో పెదబయలు, పాడేరునియోజకవర్గంలో కొయ్యూరు, జి,మాడుగుల ఉన్నాయన్నారు. నేటితరానికే కాకుండా భవిష్యత్‌తరాలకు కూడా ఉపకరించే సంస్కరణలను తీసుకువస్తున్న సిఎంజగన్ అభినందనీయుడన్నారు. ఇరువురూ యూత్‌కాంగ్రెస్‌లో పనిచేసామని, ఇప్పుడు ఒకవేదిక పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. రెండువేల జనాభాకు ఒక సచివాలయం, ఒక వెల్‌నెస్‌సెంటర్, అలాగే రైతులకు ఉపయోగపడేలా ఆర్బికెలు ఏర్పాటుచేయడంలో సిఎంజగన్ ముందుచూపు అర్ధం చేసుకోవచ్చున్నారు. భవిష్యత్ తరాలకు విజ్ఞానాన్ని అందించేందుకు గ్రంధాలయాలు వేదికగా ఉంటాయని, అందుకే ప్రతిగ్రామానికి ఒక డిజిటల్‌గ్రంధాలయం ఉండాలని ఆలోచన చేసారన్నారు. గ్రంధాలయాలలో మౌళికవసతుల కల్పనకు కూడా ప్రభుత్వం నిధులు మంజూరుచేసిందన్నారు. నేడు ప్రభుత్వపాఠశాలలో డిజిటలీకరణ, మౌళికవసతుపాయాల కల్పన, విద్యార్థులకు పౌష్టికాహారం తదితర గతంలో ఎన్నడూలేనివిధంగా విద్యావ్యవస్థలో పెను విప్లవ మార్పులు, సంస్కరణలు ఫలితాలను ఇస్తాయన్నారు. కార్పోరేట్‌పాఠశాలలు, సైనిక్ స్కూళ్ల వంటి క్రమ శిక్షణ తరహాలోనే ఇప్పుడు ప్రభుత్వపాఠశాలలు కూడా ఉంటున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎంపిపి బడుగురమేష్, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, అంబటి నూకాలమ్మ, మండలవైసిపి అధ్యక్షులు జల్లిబాబులు, జెసిఎస్‌కన్వీనర్ బండిసుధాకర్, ట్రైబల్‌డైరెక్టర్ సుమర్లసరస్వతి, సర్పంచ్‌ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, కాళ్లవనంబాబు, సీనియర్‌నేత గాడిసత్యనారాయణ, పాటిశేఖర్, రామారావు, కొయ్యూరు లైబ్రేరియన్ కన్నబాబు, పలువురు లైబ్రేరియన్లు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి అరాచకాలపై లోకేష్ పూరించిన నాధమే శంఖారావం


## జగన్మోహన్‌రెడ్డి , వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా శంఖారావం

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

జగన్‌రెడ్డి అరాచకాలపై లోకేష్ పూరించిన నాధమే శంఖారావం అని, జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన నాధమే శంఖారావం అని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావం తో పర్యటించి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు కార్యకర్తలకు తెలియజేయనున్నారని అన్నారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టీడీపీ శంఖారావం అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టిందని తెలియజేశారు. నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా శంఖారావం చేపట్టనున్నారని ఇందులో భాగంగా రానున్న 40-50రోజులో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శంఖారావం ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా నోట్ చేస్తారని శంఖారావం ద్వారా బాబు హామీ భవిష్యత్తుకు హామీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి చేరువవుతారని ఇప్పటికే యువగళం పాదయాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్త ంగా అన్ని గ్రామాల్లో పట్టణాల్లో నారా లోకేష్ పర్యటించారని జగన్ ప్రభుత్వ ఆరాచక నిర్ణయాలపై అరాచక పాలనపై గొంతెత్తిన ప్రజలను మద్దతుగా నిలిచారని వైసీపీ నేతల అవినీతి అన్యాయానికి వ్యతిరేకంగా 220రోజులు పాటు 3132 కిలోమీటర్లు మేర పాదయాత్ర చేశారని తెలిపారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా నారా లోకేష్ భరోసా ఇచ్చారని యువగళం పాదయాత్రను ఉత్తరాంధ్రలో కొనసాగించాలనుకున్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌తో అర్ధంతరం ఎదుర్కొవలసి వచ్చిందని శంఖారావం పార్టీ కార్యకర్తలు నారా లోకేష్ వైపు మరింత చేరువయ్యేలా చేస్తుందని ఉత్తరాంధ్ర కార్యకర్తలు నేరుగా నారా లోకేష్‌తో తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఆశావహం వ్యక్త పరిచారు.


# రెండవరోజు అలరించిన గిరిజన సాంప్రదాయ నృత్యాలు

## ఐటిడిఏ పివోకు వేదికపై ఘన సన్మానం



చింతూరు డిశంబర్ 10 ప్రభాతవార్త

రేలా పండుగ కార్యక్రమం శనివారం రాత్రి రెండవరోజు అంగరంగవైభవంగా కొసాగింది. గిరిజన సాంప్రదాయ నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య హాజరుకావటంతో గిరిజన పెద్దలు, నాయకులు, ఉద్యోగులు ప్రాజెక్టు అధికారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను, కళలను మరో సారి గుర్తు చేస్తూ భవిశరాలకు తమ ఆచార వ్యవహారాలను అందించాలని లక్ష్యం నెరవేరాలని ఆయన ఆకాంక్షించారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన దింసా నృత్యం, గుస్సాడి, రేలా వంటి సాంప్రదాయ నృత్యాలతో విద్యార్థులు , కళాకారులు చేసి ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఆదివారం చివరి రోజు మరిన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# బాండ్ హోల్డర్లకు వేదాంత రిసోర్సెస్ చెల్లింపులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

లెహాలు, మైనింగ్ దిగ్గజం వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్ తమ బాండ్ హోల్డర్లకు యుఎస్ 779మిలియన్ డాలర్ల ముందస్తు చెల్లింపును వేసిందని రుణ పునర్వ్యవస్థీకరణ వ్యాయామంలో భాగంగా తిరిగి చెల్లింపులను పూర్తి చేసినట్లు తెలిపింది. బాండ్ హోల్డర్లకు ముందస్తు చెల్లింపు బుధవారం జరిగిందని వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్ ఒక ప్రకటనలో తెలిపింది. విఆర్ఎల్ తన బాండ్ హోల్డర్ లకు తిరిగి చెల్లింపులను ఫిబ్రవరి 7, 2024న పూర్తి చేసింది. బాండ్లలో కొత్త భాగాన్ని రీడీమ్ చేయడానికి వారి మెచ్యూరిటీలను పొడిగించేందుకు వేదాంత రిసోర్సెస్ విజయవంతంగా బాండ్ హోల్డర్లకు యూఎస్డి 779మిలియన్ల నగదును ముందస్తుగా చెల్లించింది. పునర్నిర్మాణానికి అంగీకరలించిన బాండ్ హోల్డర్లకు 68మిలిమిన్ డాలర్ల సమ్మతి రుసుమును కూడా చెల్లించినట్లు కంపెనీ ఇంతకు ముందు తెలిపింది

# జన్‌మన్ పథకంలో 98 గృహాలకు ఉచిత విద్యుత్ మీటర్లు ఏర్పాటు : ఏఇ చిన్నబాబు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో జన్‌మన్ పథకంలో గిరిజన కొండరెడ్లుకు చెందిన 98 గృహాలకు ఉచితంగా విద్యుత్ మీటర్లును ఏర్పాటు చేయడం జరిగిందని రాజవొమ్మంగి ఏఇ చిన్నబాబు తెలిపారు. మండలంలో 253 అర్జీలు వచ్చాయన్నారు. మిగతా 155 అర్జీలల్లో పొలాల్లో నివాసం ఉంటున్న కొండరెడ్లకు విద్యుత్ సౌకర్యం కోసం ఎస్టిమేట్లు వేసి ఉన్నతస్థాయి అధికారులు ప్రతిపాదనలను పంపామని ఏఇ చిన్నబాబు, సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్ వెల్లడించారు.

# వాస్తవాలకు అద్దంపట్టేలా మీడియాకు సామాజిక బాధ్యత పెరగాలి



జగదాంబ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

వాస్తవాలకు అద్దంపట్టేవిధంగా మీడియాకు సామాజిక భాధ్యత పెరగాలని ప్రముఖసంపాదకుడు, రచయిత,కవి, ఎపి జర్నలిజం కాలేజ్‌డైరెక్టర్‌సతీష్‌చందర్ అన్నారు. దళజతుల బతుకులు, ఇ జీవితాలుపత్రికిల్లో కనిపించాలన్నారు. అంబేడ్కర్ భవన్‌లో అండేక్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ ముక్‌నాయక్ పత్రికను స్థాపించి 104ఏళ్ళుపూర్తయిన దరళీంగా శనివారం మీడియా –సామాజిక న్యాయం అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయనముఖ్యఅతిధిగావిచ్చేసి కీలకోపన్యాసంచేసారు. అంబెడ్కేర్‌సాధించినవిజయాలను ఆనాటిపత్రికలు పరాజయాలుగా చూపించాయన్నారు. దేశవ్యాప్తంగా అనేక అకృత్యాలు ప్రస్తుతం మీడియాలోకానరావట్లేదన్నారు. అగ్రవర్ణా చేతుల్లోఉన్న కొన్ని పత్రికలు పార్టీలకు కొమ్ముకాస్తూ వారిని రాజకీయంగ్పాఓత్సహిస్తు లబ్దిపొందుతున్నాయన్నారు. దారుణమైనపరిసిథతుల్లో దళితులను చైతన్యవంతం చేసేందుకు దారుణమైన పరిస్థితుల్లో అంబెడ్కర్‌మూక్‌నాయక్ పత్రికనుస్తాపించారన్నారు. గాంధీతో సమాంతరంగాస్వాతంత్య ఉద్యమంచేసార న్నారు. భారతదేశంలో తొలి జర్నలిస్టు డా.అంబేడ్కర్ అని, అణగారిన వర్గాలకు కూడా మాద్యమాలు ఉండాలన్నారు. ప్రస్తుతంజరుగుతున్న మారణ హోమం, దళజతులపై దాడును వక్రీకరిస్తూ దళజతులను భాధితులుగా కాకుండా అవతలవారిని భాధితులుగాచూపిస్తున్నారన్నారు. ఎయు జర్నలిజం విభాగం పూర్వ విభాగాధిపతి ప్రొఫెసర్‌బాబివర్ధన్ మాట్లాడుతూ అంబెడ్కర్ పేదలు, మాన్యుల బలహీనవర్గాలకోసం 'మూక్‌నాయక్' పత్రకలకు ఈటుగా ఆనాడునడపడం సాహసోపేతమనికొని యాడారు. ఈ కార్యక్రంలో సొసైటీప్రధానకార్యదర్శిజెవి ప్రభాకర్ అధ్యక్షతవహించగా, సీనియర్ జర్నలిస్టు జికెడిప్రసాద్, ఎయు ప్రొఫెసర్ పి.డి.సత్యపాల్, డాక్టర్ ప్రసాద్, ప్రొఫెసర్ ప్రజు తదితరులు పాల్గొన్నారు.

# బూమ్‌బాక్స్ రెండవ ఎడిషన్-ది ఒరిజినల్ సౌండ్ ఆఫ్ జనరేషన్ లార్జ్ ప్రకటన

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

లివింగ్ ఇట్ లార్జ్ స్ఫూర్తి ని పురస్కరించుకుని సీగ్రామ్ రాయల్ స్టాగ్ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ రెండవ ఎడిషన్‌ను అందజేస్తుంది ఇది ఒక రకమైన సంగీత ఉత్సవం ఇందులో బాలీవుడ్‌లోని అత్యంత ఇష్టపడే మెలోడిలు హిప్ హాప్ యొక్క పల్సటింగ్ బీట్‌లను కలుస్తాయి. నేతి తరం అసలైన ధ్వనిని సృష్టించడానికి బాలీవుడ్ మెలోడి, సంగీత పరిశ్రమలోని రెండు విభిన్న శైలులను అద్భుతంగా ఒక చోటచేర్చింది. బహుళ నగరాల్లో 50వేలకు పైగా వీక్షించడింది. కార్తిక్ మొహింద్రా, సీఎంఒ పెర్నోడ్ రికార్డ్ ఇండియా ఇలా అన్నారు. సంగీతం ప్రత్యక్ష అనుభవాలు ప్రజలను ఒకచోట చేర్చుతాయి సహజంగా సామరస్యతను కలిగిస్తాయి. బ్రాండ్ లివ్ ఇట్ లార్జ్ ఎథోస్, యూత్ కనెక్ట్‌ను ముందుకు తీసుకువెళ్లడం రాయల్‌స్టాగ్ బూమ్‌బాక్స్ రెండవ ఎడిషన్ ప్రారంభించడం ఆనందంగా వుందన్నారు. ఈసంవత్సరం కళ, సాంస్కృతిక అనుభవాలతో పాటు హిప్ హాప్ స్ఫుటమైన బీట్‌లతో బాలీవుడ మెలోడి లను మిళితం చేయడం ద్వారా అనుభవాన్ని మెరుగుపరచడానికి వేదిక సెట్ చేయబడింది ఇది నిజంగా పెద్దగా జీవించాలనే బ్రాండ్ ఫిలాసఫీకి ఉదాహరణ.

# ఆరోగ్యకరమైన డెజర్ట్‌గా ఆల్మండ్ వినియోగం

జగదాంబ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

గ్లూటెన్ రహిత బాదం కేకని ప్రయత్నించడం ద్వారా ఆరోగ్యంపై తక్కువ ప్రభావంతో తీపి పదార్థాలు తీసుకోవడానికి ఒక మార్గాన్ని అందిస్తుంది. బాదంపప్పు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలునానయనే సంగతి అందరికీ తెల్సిందే. విటమన్ ఇ, మెగ్నీషియం, ప్రోటీన్, రిబొఫ్లావిన్ జింక్‌తో సహా 15 ముఖ్యమైన పోషకాల పవర్‌హౌస్ బాదం. అవి సమృద్ధిగా ఉండేప్రోటీన్ కంటెంట్‌తో కండరాల పెరుగుదల నిర్వహణకు తోడ్పడతాయి. విటమిన్ బి2, విటమన్ ఇ, మెగ్నీషియం ఫాస్పరస్ వంటి ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి ఆహారం నుండి శక్తిని విడుదల చేయడంలో తగిన పాత్ర పోసిస్తాయి. అదనంగా, ఆహారంలో కొన్నిబాదంపప్పులను చేర్చుకోవడం వల్ల భోజనం మధ్య సంపూర్ణత్వ భావనను ప్రోత్సహించడం ద్వారా బరువును నిర్వహించడంలో సహాయపడుతుంది.

# సరిహద్దు గ్రామాల నుండి మండల కేంద్రానికి ఉచిత బస్సు

## ఏవోపి ఏర్పాటుతో మాట నిలబెట్టుకున్న పోలీసులు-ఘనంగా ప్రారంభించిన ఒఎస్‌డి-ఎఎస్‌పి



చింతూరు డిశంబర్ 10 ప్రభాతవార్త

గత 15 సంవత్సరాలుగా ఎర్రబస్సుకు నోచుకోని మన్యం గ్రామాలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని శనివారం కల్పించారు పోలీసులు. గిరిజన సాంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించి ఉచిత బస్సు సౌకర్యానికి రంపచోడవరం ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డిడ, చింతూరు ఎయస్‌పి రాహుల్ మీనా జెండా ఊపి ప్రారంభించారు. మావోయిస్టుల కధలికల నేపధ్యంలో చింతూరు మండలం అల్లిగూడెం కేంద్రంగా ఎవోపిని ఇటివల ఏర్పాటు చేశారు. ఏవోపి ఏర్పాటు సందర్భంగా భారీ ఎత్తున వాలీబాల్ పోటిలను నిర్వహించిన పోలీసులు అక్కడి ప్రజలకు అల్లిగూడెం గ్రామం నుండి చింతూరు మండల కేంద్రం వరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని ,ప్రమాదభరితమైన ప్రయాణాల నుంచి విముక్తి కల్పిస్తామని అక్కడి ప్రజలకు పోలీసులు వాగ్దానం చేశారు. ఇచ్చిన వాగ్దానాన్ని నెలబెట్టుకున్న పోలీసులు శనివారం లాంచనంగా ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. జిల్లా యస్‌పి తుహీన్‌సిన్హా ఆదేశాల మేరకు ఈ సౌకర్యం కల్పించినట్టు ఒయస్‌డి



పేర్కొన్నారు. రోజుకు రెండు సార్లు ఈ బస్సు చింతూరు వరకు వెళ్ళి వస్తుంది. ఈ అవకాశాన్ని సమీప గ్రామాల ప్రజలు ఉపయోగించుకోవాలని ఒయస్‌డి కోరారు. ఉచిత బస్సు ఏర్పాటు సందర్బంగా జరిగిన కార్యక్రమములో ఆ ప్రాంత గిరిజన పెద్దలు మాట్లాడుతూ తమ పరిస్దితి చూసి చెలించి ఉచిత బస్సు సౌకర్యం కల్పించి పోలీసులను కొనియాడారు. ఈ కార్యక్రమములో చింతూరు సిఐ గజేంద్ర, యస్.ఐ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రభుత్వంనుండి వచ్చే ప్రతీసాయాన్ని అందిస్తాం..!

## కంఠారం అగ్నిబాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



కొయ్యూరు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త

ప్రభుత్వంనుండి వచ్చే ప్రతీసాయాన్ని సకాలంలో అందేలా చూస్తామని, ఎటువంటి ఆందోళన చెందవద్దంటూ మండలంలోని కంఠారం అగ్నిప్రమాద బాధితులను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి ఓదార్చారు. మండలంలోని కంఠారంలో ఇటీవల జరిగిన అగ్రిప్రమాదంలో గ్రామానికిచెందిన మూడుపూరిళ్లు దగ్ధమై గ్రామానికి చెందిన డొంకాలక్ష్మి, డొంకాబ్రహ్మాజి, షన్ముఖాచారి, పెదగాడిసూర్యకాంతం తదితరులు నిరాశ్రయులుగా మారిన విషయం తెలిసిందే. అయితే ఆ సమయంలో అసెంబ్లీసమావేశాల్లో ఉన్న ఎమ్మెల్యే, మండలప్రజాప్రతినిధులను, నేతలను గ్రామానికి పంపి, ప్రమాదవివరాలను ఆరాతీయించారు. ఇందులోభాగంగా శనివారం గ్రామానికివిచ్చేసి బాధితులను ఓదార్చి, నిత్యావసరసరుకులు, ఆర్థిక సాయాన్ని అందించారు. ఈసంధర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ-బాధితులు అధైర్య పడవద్దని, ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని అన్నారు. బాధితులను ఆదుకునేవిషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, సర్పంచ్ జంపాకన్నాయమ్మ, వైస్‌సర్పంచ్ కాళ్లవనంబాబు, వైస్‌ఎంపిపి అప్పన వెంకటరమణ, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, జెసిఎస్‌కన్వీనర్ బండిసుధాకర్, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, సీనియర్‌నేతగాడిసత్యనారాయణ, పాటిశేఖర్, వేమలరమణమూర్తి, బంటుబుజ్జి, వెంకన్నబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అపారమైన ఆనందాన్నిచ్చిన రిటైర్డ్ అధికారుల సమావేశం



విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని రాయల్ ఫోర్ట్ హోటల్లో హెచ ఎస్‌ఎల్ రిటైర్డ్ అధికారుల సమావేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి 28 మంది రిటైర్డ్ అధికారులు హాజరయ్యారు. సహోద్యోగులు తమ అనుభవాలను పంచుకోవడం మరియు పదవీ విరమణ తర్వాత వారి జీవితాల గురించి మాట్లాడుకోవడం ఈ కార్యక్రమం యొక్క ప్రధానలక్ష్యం. ప్రతి అధికారి తమ పదవీ విరమణ అనంతరం జీవితం గురించి మాట్లాడుకునే అవకాశం ఉంది. అందరూ బాగా సెటిల్ అయ్యారని, లైఫ్‌ని ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నట్టు అనిపించడం విని ముచ్చటేసింది. అయినప్పటికి చాలా మంది అధికారులచే వ్యక్తీకరించబడిన ఒక సాధారణ భావన ఏమిటంటే వారి పిల్లలు విదేశాలలో నివసిస్తున్నారు. ఫలితంగా సాధారణంగా సంవత్సరానికి ఒకసారి పరిమిత సందర్శనలు ఉంటాయన్నారు. ఈ రీ యూనియన్ థ్రిల్లింగా, వర్ణించలేనిదిగా వివరించబడింది. సహోద్యోగులు హెచ్‌ఎస్‌ఎల్లో ఉన్న సమయంలో వారి గత అనుభవాలు, బంధాలను నెమరువేసుకోవడంతో ఇది వారికి అపారమైన ఆనందాన్ని, ఈ కార్యక్రమం నిర్వహించి విజయవంతం చేసినందుకు గోవింద్‌కు, చంద్రశేఖర్‌కు డి.సుబ్బారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్దమయ్యారు : విజయ్

మాకవరపాలెం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజారంజక పాలనకోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని టిడిపి రాష్ట్రప్రదాన కార్యదర్శి అయ్యన్న తనయుడు చింకాయల విజయ్ తెలిపారు. ఈమేరకు శనివారం మండలంలోని కొత్తతూటిపాలలో బాబు షూరిటీ–భవిషత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. తూటిపాల గ్రామపార్టీ అధ్యక్షులు గవిరెడ్డి నూకరాజు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన విజయ్ ముందుగా గ్రామంలో ప్రదాన కూడలిల్లో కలియ తిరుగుతూ ప్రజలను కలుసుకున్నారు. గ్రామంల కలియ తిరుగుతున్న విజయ్‌కు మహిళలు అధిక సంఖ్యలో ఎదురేగి హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా దివంగత నేత టిడిపి అవిర్భావ యోదుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి మండల నాయకులు అర్.వై.పాత్రుడు అల్లు రామునాయుడుతో గవిరెడ్డి నూకరాజుతో కలిసి అయన విగ్రహానికి పూలమాళలు వేసి ఘణనివాళి అర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో విజయ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలపై దుయ్యపట్టారు. ముఖ్యమంత్రి జగన్ మ్మెహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడి రాష్ట్ర ప్రజలకు కనీసం సౌకర్యాలు లేని స్థితి ఏర్పడిందన్నారు. మాజీ అయ్యన్నపాత్రుడు హాయాంలోనే తూటిపాల ప్రాంతానికి రోడ్డు పూర్తిస్థాయిలో నిర్మాణం చేసిన విషయం ప్రతీ ఒక్కరికీ తెలుసన్నారు. కొత్తగా ఒక్కరోడ్డు వేయలేదు సరికదా కనీసం శిధిళమై గోతులుపడిన రోడ్లకు తట్ట, మట్టిని కూడా పోయలేని స్థితిలో పాలన సాగుతుందన్నారు. తెలుగుదేశంపార్టీ హాయాంలో నర్సీపట్నం నియోజవర్గంలో పూర్తిస్థాయిలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘణత అయ్యన్నపాత్రుడే చెందుతుంది. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అర్.వై.పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు వబ్బలిరెడ్డి గోవింద శీరంరెడ్డి రమణ పైలకన్నంనాయుడు కేతిరెడ్డిచిరంజీవి దుబాసి వెంకటగిరి అదిక సంఖ్యలో కొత్తతూటిపాల టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# క్రీడాకారిణి భారతి అపస్మారక స్థితి ...

## ఆడుదాం ఆంధ్రా క్రీడలో క్రీడాకారిణి తలకు బలమైన గాయం ...-కడప భారతికి కెజిహెచ్‌లో వైద్యం ...

జ్ఞానాపురం ,ఫిబ్రవరి 10 , ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్రా క్రీడాకారులకు దెబ్బలు తగులుతున్నాయి. ఆటలో అరిపండు అనుకునే పరిస్తితి లేదు. గత కొంతకాలంగా ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. చిన్నపాటి గాయాలను పట్టించుకోకపోయినప్పటికీ శనివారం ఆంధ్రాయూనివర్సిటీలో జరిగిన కబాడీ పోటీల్లో భారతి అనే క్రీడాకారిని తలకు బలమైన గాయమవడంతో అపస్మారక స్థితికి చేరింది. ఆడుదాం ఆంద్రా పోటీలు నిర్వహణ లోపంతో నడుస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆడుదాం ఆంద్రా పోటీలలో సాదారణంగా కొంత మందికి దెబ్బలు తగలడం సహజమే. ఇటీవల ఒక క్రీడాకారునికి చెయ్యి డిస్‌లొకేటింగ్ జరిగింది. వెంటనే వైద్యులు చికిత్స అందించినట్టు తెలుస్తుంది. మరో క్రీడాకారునికి తలపై దెబ్బలు తగిలినా వెంటనే వైద్యులు స్పందించడంతో ప్రమాదం తప్పినట్టు తెలుస్తుంది. శనివారం ఆంద్రాయూనివర్సిటీలో నిర్వహించిన కబాడీ పోటీల్లో కడపకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. విజయం సాదించనప్పటికీ క్రీడాకారిణి భారతి మాత్రం అపస్మారక స్థితిలో ఆసుపత్రిలో చేరింది. స్థానికులు, వైద్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శనివారం ఏయు మైదానంలో నిర్వహించిన ఆడుదాం ఆంద్రా పోటీల్లో కడప పులివెందులకు చెందిన భారతి పెనుగులాటలో కిందపడినట్టు తెలుస్తుంది. కింద పడటంతోనే నొసటి భాగం బలంగా నేలకు గుద్దినట్టు చెబుతున్నారు. నేలకు తగలిన వెంటనే భారతి అపస్మారక స్థితిలోకి వెల్లినట్టు తెలుస్తోంది. వెంటనే మిగిలిన క్రీడాకారులు, కోచ్ భారతి నొసటిని ఎంతగా రుద్దినప్పటికీ తెలివిరాకపోవడంతో వెంటనే కెజిహెచ్‌కు తరలించారు. ఈ సంఘటన విషయం జిల్లా వైద్యాదికారికి తెలియడంతో ఆయన హుటాహుటిన కెజిహెచ్‌కు వెళ్ళి బాదితురాలిని పరామర్శించారు. భారతి డిఫ్యూజ్డ్ ఆడ్‌జోనల్ ఇన్‌జ్యురీగా క్యాజువాల్టీలో వైద్యులు నమోదు చేశారు. యాక్సియల్ ఇంజురీగా చికిత్సను అందిస్తున్నారు. నోట్లో నుంచి చిన్నపాటి రక్తం కారినట్టు కూడా తెలుస్తుంది. ఆసుపత్రిలో చేరేసరికి కదలిక లేదు. వైద్యులు చికిత్స మొదలుపెట్టిన తర్వాత పరిస్తితిలో కొంతమేరకు కదలికలు వచ్చినట్టు కెజిహెచ్ సూపరంటెండెంట్ డాక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రానికి ఎంఆర్ఐ రిపోర్టు రావడంతో మెదడులో చిన్నపాటి రక్తం క్లాట్ అయినట్టు వైద్యులు నిర్ధారించారు. దీని కారణంగానే భారతి అపస్మారకస్థితికి చేరినట్టు వైద్యులు గుర్తించి ఆదిశగానే భారతికి వైద్యం అందిస్తున్నారు.

### వైద్యం ఇలా ..

క్రీడాకారిని భారతిని కెజిహెచ్ క్యాజువాల్టీలో చేర్చిన వెంటనే సిఎంఒ పరీక్షించి సిటీ స్కాన్ నిర్వహించినట్టు సూపరంటెండెంట్ డాక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. న్యూరోసర్జన్ వైద్యులు కూడా భారతిని పరీక్షించి సిటీ స్కాన్‌లో రక్తం గూడు కట్టినట్టు గాని, రక్త స్రవం జరిగినట్టు గాని కనిపించడం లేదని పేర్కొనడంతో భారతిని ఎంఆర్ఐ స్కాన్‌కు రిఫర్ చేసినట్టు వైద్యులు తెలిపారు. ఎంఆర్ఐ స్కానింగ్‌లో ఏదైనా తేలితే ఆదిశగా నాణ్యమైన వైద్యం అందించనున్నట్టు డాక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. క్రీడాకారిణికి ఇప్పటికే మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. క్రీడాకారిణిని ఆరోగ్య రక్షణ కోసం కెజిహెచ్‌లోని అనేక మంది చీఫ్‌లు, న్యూరో ప్రొఫెసర్‌లు, జనరల్ మెడిసిన్ తదితర విభాగాలకు చెందిన నిపుణులు భారతిని పరీక్షిస్తున్నారు. భారతి వైద్యం అందించేందుకు సహాకారం అందించలేని స్తితిలో ఉన్నట్టు తెలుస్తుంది. ఆసుపత్రిలో చేర్చిన భారతి తెలివి వచ్చినప్పటికీ మెదడు పనిచేయడం లేదని తెలుస్తుంది. భర్త, బిడ్డను కూడా గుర్తించలేని దుస్థితి చూసిన వారు ఆవేదన చెందుతున్నారు.

### భర్త ... బిడ్డ రోధన

క్రీడాకారిని భారతి పరిస్థితి అరణ్యరోదనగా మారింది. 26 ఏళ్ళ భారతి కడప నుంచి కబాటీ పోటీల కోసం విశాఖ వచ్చింది. అనుకోని సంఘటన ఏర్పడటంతో భారతి కెజిహెచ్‌లో చేరి చికిత్స పొందుతున్నారు. తన భర్త, 11 నెలల పాపను కూడా గుర్తించలేని స్థితిలో ఉండటంతో కుటుంబీకులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఎందుకు ఈ పోటీల్లో పాల్గొన్నామా అంటూ ఆవేదన చెందుతున్నారు.

### కదిలిన జిల్లా యంత్రాంగం ...

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంద్రా క్రీడాకారిణికి తలకు బలమైన దెబ్బ తగలడంతో పరిస్థితి చేజారింది. దీనిపై హుటాహుటిన జిలా వైద్య ఆరోగ్యశాఖాదికారి పర్యవేక్షించారు. అలాగే జిల్లా యంత్రాంగం అంతా క్రీడాకారిణికి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నారు. ఆడుదాం ఆంధ్రా పోటీలు నిర్వహిస్తున్న కేంద్రాల వద్ద అన్ని వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసినట్టు డిఎంహెచ్ఓ తెలిపారు. కొన్ని ప్రదేశాల్లో సాయంత్రం నుంచి ఉదయం వరకు ప్రత్యేకంగా ఆంబులెన్స్ సౌఖర్యం కూడా ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. క్రీడల్లో చిన్నచిన్న గాయాలు కావడం సాదారణమే అయినప్పటికీ ఏయు కబాడీలో జరిగిన సంఘటన బాదాకరమన్నారు. ఏది ఏమైనా క్రీడాకారిణి భారతికి మెరుగైన వైద్యం అందించే దిశగా ఆదేశాలు జారీ చేసినట్టు ఆయన తెలిపారు.

# ఏపీఈపీడీసీఎల్‌కు రెండు జాతీయ అవార్డులు

7వ పేజీ తరువాయి..

24వ రెగ్యులేటరీ పాలసీమేకర్స్ రిట్రీట్ పేరిట ఈనెల 8నుంచి 11వ తేదీ వరకు సదస్సును నిర్వహిస్తున్నారు ఈసదస్సులో భాగంగా శనివారం జరిగిన ఇప్పుయ్ పవర్ అవార్డు 2024 ప్రధానోత్సవ కార్యక్రమంలో ఇంధన రంగంలో వివిధ అంశాల్లో ప్రతిభ కనబరచిన సంస్థ లకు అవార్డులు ప్రధానం చేశారు. ఇందులో భాగంగా సంస్థ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్య మైన సేవలందించడంలో ఉత్తమ పనీతీరు కనబరిచినందుకు ఏపీఈపీడీసీఎల్ జాతీయ స్థాయి అవార్డును కైవసం చేసుకోంది దీనితోపాటు వనియోగదారుల్లో అవగాహన పెంపుదల అంశం లో ప్రోత్సహిస్తున్నందుకు కూడా ఏపీఈపీడీసీఎల్ అవార్డును సొంతం చేసుకుంది ఏపీఈపీడీసీఎల్ కు రెండు జాతీయ అవార్డులు లభించడం పట్ల సంస్థ చైర్మన్ పృధ్వీజేజ సంతోషం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిఎండి పృధ్వీతేజ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖల సహాకారంతో ఈపీడీసీఎల్‌లో అమలు చేస్తున్నామని తెలిపారు. సంస్థ ఉద్యో గులు సిబ్బంది అత్యుత్తమ పనితీరుకు నిదర్శనంగా సంస్థ జాతీయ అవార్డులను సొంతం చేసుకుందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో వినియోగదారుల మరింత అవగాహన కల్పిస్తూ మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారికి సైతం విద్యుత్ సౌకర్యం కల్పింస్తూ సంస్థను అభివృద్ధి పథంలో పయనింపచేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. అధికారులకు సిబ్బందికి సీఎండి అభినందనలు తెలియజేశారు.

## శంఖారావం ప్రచారంతో వైసిపికి ముచ్చెమటలు : మాజీ ఎమ్మెల్యే



శృంగవరపుకోట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ ప్రదాన కార్యదర్శి లోకేష్‌బాబు నిర్వహించనున్న శంఖారావం ప్రచారంతో వైసిపి ప్రభుత్వానికి ముచ్చెమటలు పడతాయని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. శనివారం ఎస్.కోటలోని అన్నా క్యాంటీన్ వద్ద కోళ్ళ విలేకర్లతో మాట్లాడుతూ వచ్చే 40-50 రోజులలో రాష్ట్రంలో 120 నియోజకవర్గాల్లో త్వరలో లోకేష్‌బాబు పర్యటించనున్నారని వైసిసి ప్రభుత్వం అయిదేళ్ల పరిపాలనలో జరిగిన అవినీతి, ఆరాచకాలు, దౌర్జన్యాలపై ప్రజలకు వివరించేందుకు లోకేష్‌బాబు శంకరావం పేరిట ప్రచారం నిర్వహించనున్నారని ఆమె తెలిపారు. ఒకరోజు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పరిపాలన అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రాన్ని మద్యం ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారని, యువతకు ఉపాధి, ఉద్యోగవకాశాలు లేవని ఆమె సీఎం జగన్‌పై మండి పడ్డారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనేన పార్టీలు అధికారంలోకి రావడం ఖాయమని ఆమె జోష్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జీ.ఎస్‌నాయుడు, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, వైస్ ఎంపిపి రమణాజీ, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షలు

శృంగవరపుకోట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



దేశ నలుమూలల నవోదయ సమితి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 9,11వ తరగతి ప్రవేశ పరీక్ష మండలంలోని భవానీనగర్ డాక్టర వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో శనివారం ప్రశాంతంగా జరిగింది. ఈ సెంటర్ పరిధిలో 464 మంది విద్యార్థులకు గాను 373 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష మొత్తం ఎగ్జామినేషన్ అబ్జర్వర్ మండల ఎంఈఒ నరసింహారావు, సెంట్రల సూపరింటెండెంట్ రఘు, సెంటర్ హెడ్ కండేపల్లి రమేష్ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. స్కూల్ యాజమాన్యం డాక్టరే వరలక్ష్మి, డైరెక్టర రాజేంద్రప్రసాద్, విద్యార్థులకు అన్ని రకాల సౌకార్యలు ఏర్పాటు చేశారు.

## గురుకుల పాఠశాలలో ఐదోతరగతి ప్రవేశానికి దరఖాస్తులాహ్వానం



దత్తిరాజేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలోని కె.కొత్తవలస మహాత్మా జ్యోతిరావుపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గరుకుల పాఠశాల బాలుర ఐదోతరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బి.సీతారాం తెఇపారు. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశ పొందటానికి వచ్చే నెల 3 నుంచి నెలాఖరు వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలు మాత్రమే నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థుల అర్హులన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా పంపించాలని తెలిపారు.

## లోకేష్ శంకరావం యాత్రకు శ్రీకారం : సంధ్యారాణి

సాలూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



జగన్ సర్కార్ అరాచకంపై ప్రజాచైతన్యమే లక్ష్యంగా సాగిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర స్ఫూర్తితో యువనేత లోకేష్ ఈ నెల 11వ తేదీ నుంచి శంఖరావం పేరుతో మరో యాత్రకు శ్రీకారం చట్టనున్నారని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేశారు. శనివారం ఉదయం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు పార్టీ కేడర్‌ను కారో న్ముఖులను చేసి లక్ష్యంతో ఈ సారి యువనేత పర్యటన సాగనుందని, శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నుంచి ప్రారంభం కానున్న శంకరావం యాత్ర ప్రతిరోజూ మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగనుందని తెలిపారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలు టీడీపీ విధానాలను ప్రజల్లో ఎండగట్టడం, అదే సమయంలో వివిధ వర్గాలకు భరోసా కల్పిస్తూ అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రజలను చైతన్య పరుస్తూరన్నారు. రానున్న ఎన్నిల్లో అధికార పార్టీ ఆరాచకాలను ఏవిధంగా ఎదుర్కోవాలనే అంశాలపై లోకేష్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారని ఈ సందర్భంగా సంద్యారాణి తెలిపారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే భంజ్‌వ్, నిమ్మాదిచిట్టి, వేణు, పరమేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా జీవన విధానానికి మెరుగులు దిద్దే జీవితం దన్యత



గరుగుబిల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

తోటపల్లి జట్టు ట్రస్టులో నేడు నిర్వహించిన సుస్థిర జీడితోటలలో అంతర పంటలు మహిళా సంఘాలతో సమన్వయంపై అవగాహన సదస్సు జరిగింది. దీనికి ముఠిచెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంటు డైరెక్టర జనరల్ ఆర్.సినోడియా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో పాల్గొన్న పలువురు ప్రకృతి వ్యవసాయంలో జీడితోటల సాఫల్యతను సమీక్షించుకున్నారు. ఈ కార్యక్రమంలో జట్టు ట్రస్టు సౌజన్యంతో ఆశిష జీడి రైతుల సమాఖ్య తరపున సినోడియా మన్య దీపదారి అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సినోడియా తాను అంకితం పుచ్చుకున్న ప్రకృతి వ్యవసాయంలో జీడి సాగు విధి విధానాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. జీడి పంటల ద్వారా అభివృద్ధి చెందిన పలువురు రైతులకు ఆర్సి జీడిరత్న అవార్డులను సినోడియా చేతుల మీదుగా బహూకరించారు. ఈ కార్యక్రమంలో జట్టు ట్రస్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సరోజ ప్రవరాజ్, సినీ గేయ రచయిత, బడి నుంచి పొలం బడికి కన్సల్టెంట్ శివాజీ, రచయితలు సామాజిక వేత్తలు రైతు ఉత్పత్తి దారుల సంఘాల సభ్యులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బేటి పడాఓ బేటీ బచాఓ కళాజాత

రామభద్రపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బేటీ పడాఓ బేటీ బచా పథకం ప్రచారం చేస్తూ కళాజాత నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక మండల కేంద్రంలోని వసంతుల వీధిలో ఎవిడివిడి ఎన్ పథక సంచాలకులు ఆదేశానుసారం ఆడ పిల్లలను చదివిద్దాం, ఆడపిల్లలను రక్షిద్దాం అంటూ శివశంకర బుర్రకథ దళం వారిచే ప్రచారం కళాజా నిర్వహించారు. బాల్య వివాహాల నిరోధంపైన, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలంటూ, అందరినీ ముఖ్యంగా ఆడపిల్లలను చదివిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని తమ పాటల ద్వారా ప్రచారం నిర్వహించారు. బాడంగి సిడిపిఒ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలతో పాటు అంగన్వాడీ పర్యవేక్షకులు సూర్యకుమారి, రత్నకుమారి, కృష్ణకుమారి, స్థానిక ఎనిమిది కేంద్రాల టీచర్లు ఆయాలు వలంటీర్లు పాల్గొన్నారు.

## బాబుకి మద్దతుగా భారీ బైకుర్యాలీ



కొత్తవలస, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా కొత్తవలస మండలంలో శనివారం భారీ బైక్ ర్యాలీ జరిగింది. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ బైక్ ర్యాలీ చింతలపాలెం నుంచి ప్రారంభించిన ర్యాలీ మంగళపాలెం, కొత్తవలస కంటకాపల్లి, చినిపాలెం, ఉత్తరవల్లి, అప్పన్నపాలెం, అడ్డపాలెం, తుమ్మికాపల్లి గ్రామాలతో పాటు పరిసర గ్రామాల్లో సుదీర్ఘ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గొంపకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు సీఎం అయితేనే ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ బాగుంటుందని, యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఆయన తెలియజేశారు. కొత్తవలస మండలం పార్టీ అధ్యక్షుడు గొరపల్లి రాము ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## శ్రీస్వామి దర్శనం చేసుకున్నా ఆర్.పి సిసోడియా

గరుగుబిల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



తోటపల్లిలో శ్రీ వెంకటేశ్వర, శ్రీ కోదండరామ స్వామి వారిదేవస్థానానికి శనివారం మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ జనరల్ ఆర్.పి సిసోడియా, శ్రీస్వామి దర్శనం చేసుకున్నారు. వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి వి.వి.సూర్యనారాయణ, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మర్రాపు సత్యనారాయణ స్వాగతం పలికారు. స్వామి దర్శనం అనంతరం వారికి స్వామి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమం నందు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు గౌరీశంకర్‌పాత్రో, తోటపల్లి టెంపుల్ డెవలప్మెంటు సేవా ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం



మెంటాడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలోని జక్కువ గ్రామ పంచాయతీలో 21 లక్షల రూపాయలతో నిర్మించిన భవనాన్ని రైతు భరోసా కార్యాలయం ప్రారంభించారు. తద్వారా భూమి సమస్యలకు శాశ్వత పరిష్కారం 22ఎ భూములను జిరాయితీ భూములుగా రైతులకు పట్టాలివ్వడం జరిగింది. ఎనిమిది గ్రామ పంచాయతీలో రైతులకు 150 ఎకరాలకు 104 మందికి పట్టాలు ఇవ్వడం జరిగిందని డిప్యూటీ సీఎం పీడికరాజన్నదొర తెలిపారు. ప్రతిపక్షాలకు దీటుగా మన రాష్ట్రం ఒక సెంరట్ వన్ స్థానంలో నేటికీ నిలిచిందని ఆడిన మాట తప్పకుండా నవరత్నాలు రూపంలో ప్రజలందరికీ ఏ కులమత బేద, వర్గం లేకుండా సమన్యాయం చేసే దివగా జగన్న ప్రభుత్వ ఉందని సభను ఉద్దేశించి మాట్లాడారు. చంద్రబాబు అయినా, పవన్ కల్యాణ్ అయిన లోకేష్ అయిన వీరి మాటలు ఎవరు నమ్మొద్దని గత పాలనలో 15 సంత్సరాలు రాష్ట్రాన్ని ఏం చేశారో అని ప్రజలకు తెలుసుకోవాలని ప్రజలు ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, జడ్పీటీసీ అధికార ప్రతినిధి రత్నకార్, మండల సచివాలయ కన్వీనర్ కనిమెరక తిరునాధరావు, వైస్ ఎంపిపి ఈశ్వరరావు, పొట్టంగి దుర్గ, మండల అధ్యక్షుడు రామారావు, వైఎస్సార్‌సిపి నాయకుడు రాజప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న కార్మిక కర్షక రైతులు బంద్ జయప్రదం చేయండి

సాలూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్మిక కర్షక రైతులు బంద్ జయప్రదం ద్వారా దేశంలో నరేంద్ర మోడీ దానిని బలపరుస్తూ పక్షాల నిర్ణయాలకు వ్యతిరేకంగా జరుగుతున్న బంద్‌ను కార్మికవర్గం జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు డి.రమణారావు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం మున్సిపల్ యూనియన్ జిల్లా శిక్షణా తరగతులలో పాల్గొనే ముందు సిఐటియు జెండా ఆవిష్కరణను జిల్లా సీనియర్ నాయకులు టి.వెంకటరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం, ఆకలి చావులు, పేద ప్రజలు సంపద కారొపరేట్లో దోచుకోవడానికి ఈ పది సంత్సరాల్లో బిజెపి విధానాలు దోహదపడ్డాయని విమర్శించారు. ఎస్.వై.ఆనయుడు, బాస్కరరావు, సంజీవి, సింహచలం, మల్లేష్, రాముడు, శంకరరావు హిందు, నిర్మల శ్రీదేవి, విమల పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



బాబుకు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం విజయనగరం పట్టణం 4డివిజన్ నుంచి 15 డివిజన్‌లలో మంగళవీధికాలనీ, యాత వీధి, అద్దేపల్లి వారివీధి, చిన్నపల్లి వీధి, తెలకల వీధి తదితర ప్రాంతాల్లో నియోజవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు. రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం ఏర్పడాలని, అందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, యువత, బడుగు బలహీనవర్గాలు, యువత, వ్యాపారస్తులు ఇలా ఏ వర్గం కూడా ఆనందంఆ లేరని, రాష్ట్రాన్ని అన్ని రంగాల అభివృద్ధి పథంలో నడిపించగలిగే నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి అయితనే రాష్ట్రం బాగుపడుతుందనానరు. రాష్ట్రానిన 40 ఏళ్ళ వెనక్కి నెట్టి అంధకారంలోకి తీసుకెళ్ళిన జగన్ పాలనను అంతమొందించడానికి తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిక

మక్కువ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



జనసేన పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహార్ సమక్షంలో సాలూరు నియోజకవర్గం జనసేన పార్టీలో శనివారం ఉదయం అమరావతి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో గేదెల రామకృష్ణ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. జనసేన పార్టీ సాలూరు నియోజకవర్గ సమన్వయకర్త, మెంటాడ మండల నాయకులు సమక్షంలో చేరారు. ఎస్.టి నియోకజవర్గ అయిన సాలూరు తరపున గడబ సామాజిక వర్గం నుంచి పార్టీలో జాయినవ్వడంతో సంతోషకర పరిణామమన్నారు. అందుకు కలిసికట్టుగా నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్ళాలని మనోహార్ అన్నారని రిషివర్ధన్ విలేకర్లకు తెలిపారు.

## రామతీర్థంలో ఈ నెల 16న టిడిపి శంఖారావం సభ

### హాజరు కానున్న నారా లోకేష్



నెల్లిమర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 16వ తేదీన రామతీర్థం లో జరుగునున్న శంఖారావం సభకు రానున్నారని టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్. పార్టీ సీనియర్ నాయకుడు, ఇచ్ఛాపురం నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ వెల్లడించారు. ఈ సభ నిర్వహణకు సంబంధించి రామతీర్థం గ్రామ సమీపంలోని ఓ ప్రైవేట్ రియల్ ఎస్టేట్ స్థలాన్ని సభా వేదిక కోసం నిర్ణయించారు. ఈ స్థలాన్ని బంగారాజ్రు, రవిశేఖర్‌లతో పాటు నియోజక వర్గంలోని నాలుగు మండలాల నాయకులు శనివారం పరిశీలించారు. అన్ని విధాలుగా స్థలం బాగుందని, అలాగే పార్కింగ్ కోసం కూడా అనువైన స్థలంగా ఉందని వారు వివరించారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ నారా లోకేష్ ప్రతిష్టాత్మకం చేపట్టిన యువగళం పాదయాత్ర తర్వాత శంఖారావం పేరిట నియోజక వర్గాల్లో పర్యటిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సభకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో తరలిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, భోగాపురం మండల కమిటి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, డెంకాడ మండల కమిటి అధ్యక్షుడు పల్లి భాస్కరరావు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి), ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకిరి ప్రసాదరావు, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి పోతల రాజప్పన్న, తెలుగుయువత మండల కమిటి అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, రైతు విభాగం నాయకుడు తాడ్డి సత్యనారాయణ, తెలుగుయువత జిల్లా నాయకుడు కర్రోతు రాజు తదితరులు పాల్గొన్నారు.

## రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చాలి

### సంఘం జిల్లా అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



రజకులను బిసి నుంచి ఎస్‌సి జాబితాలో చేర్చాలని రజక కుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. నెల్లిమర్లలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేశంలో 17 రాష్ట్రాల్లో రజకులను ఎస్‌సి జాబితాలో కొనసాగుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఉన్న రజకులు సుమారు 90 శాతం ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, వీరికి ప్రభుత్వం పక్కా గృహాలను నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో దోభీఘాట్‌లను నిర్మించాలని, ఇందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని అన్నారు. 50 సంవత్సరాలు వయసు దాటిన ప్రతి ఒక్కరికి 5 వేల రూపాయిలు పింఛను మంజూరుచేయాలని భాస్కరరావు కోరారు. రజక వృత్తి కొనసాగించేందుకు రజక కుటుంబాలకు పది లక్ష రూపాయిల సబ్సిడీ రుణాలను అందించాలని ఆయన కోరారు. చట్టసభల్లో రజకులు అడుగు పెట్టేందుకు వీలుగా రాష్ట్రంలో ఏదో చోట ఎంఎల్ఎ, ఎంపీ సీట్‌ను రజకులకు కేటాయించాలని ఆయన సూచించారు. అలాగే నామినేటెడ్ పదవులను రజకులకు కేటాయించాలని అన్నారు. పేద రజకులకు జీవనోపాధి కోసం ప్రభుత్వ బంజరు భూములను కేటాయించాలని కోరారు. రజకులు సాంఘిక బహిష్కరణలకు, దాడులకు గురి కాకుండా పటిష్టమైన చట్టాలను తేవాలని, దాడులకు పాల్పడిన వారిని, సాంఘిక బహిష్కరణ చేసిన వారికి కఠినంగా శిక్షించేలా చట్టాలను మార్పు చేయాలని భాస్కరరావు డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈ నెల 19న ఉమ్మడి జిల్లాల రజక కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు భాస్కరరావు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రెండు జిల్లాల నుంచి రజకుల అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన సూచించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ప్రతి ఒక్కరు భక్తి శ్రద్దలతో మెలగాలి

### నగర పంచాయతీ వైస్ చైర్మన్ రామారావు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు భక్తి శ్రద్దలతో మెలగాలని నెల్లిమర్ల నగర పంచాయితీ వైస్‌చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామసా ్వమి వారి దేవస్థానంలో ధర్మపథం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మొయిద విజయరాంపురం గ్రామానికి చెందిన కళాకారులు శనివారం భజన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్టు బోర్డు సభ్యురాలు ధవళ నాగ ఇందు లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భజన కళాకారులను రామారావుతో పాటు రామతీర్ధం ట్రస్టు బోర్డు సభ్యురాలు ధవళ నాగ ఇందు లక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామారావు మాట్లాడుతూ రామనామాన్ని నాలుగు దిశలా వ్యాపింపచేయాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజలు పాల్గొని జన్మను సార్థకం చేసుకోవాలని సూచించారు. కళాకారులు సంఘం అధ్యక్షుడు అట్టాడ పైడిరాజు, బాసిన అప్పారావులను కళాకారులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. కార ్యక్రమంలో వైసిపి కార్మిక విభాగం నాయకుడు ధవళ లక్ష్మణరావు, ఆర్‌అండ్‌బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్, రేజేటి మల్లి ఖార్జున శర్మ, కార్యాలయ ఉద్యోగి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శంకరావం కార్యక్రమాన్ని జయ ప్రదం చేయండి

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

శంఖారం పేరుతో 13వ తేదీ నుంచి 16 వరకు ఉమ్మడి విజయనగరం జిల్లాలో నారా లోకేష్ పర్యటించనున్నారని ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయం అశోక్‌బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం అనే కార్యక్రమాన్ని చేపట్టిన విషయం తెలిసందే. అయితేఈ కార్యక్రమం ఇచ్ఛాపురం వరకు మొదటగా ప్లాన్ చేసుకున్న అనివార్య కారణాల వల్ల భోగాపురం వద్ద ముగింపు సభను ఏర్పాటు చేసుకుని ముగించే నేపథ్యంలో మిగిలిన కార్యక్రమాన్ని శంకరావం అనే కార్యక్రమంలో మళ్ళీ ప్రారంభిస్తున్న సందర్భంగా 13వ తేదీన కురుపాంలో పర్యటన, 14న పార్వతీపురం, సాలూరు, బొబ్బిలి 15న చీపురుపల్లి, 16 గజపతినగరం, నెల్లిమర్ల విజయనగరం నియోజకవర్గాలలో పర్యటన ఉంటుందని అనంతరం 17వ తేదీన ఎస్.కోట నుంచి అనకాపల్లి జిల్లాలోఆయన ప్రవేశిస్తారని విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదితి గజపతిరాజు, క ర్రోతు బంగార్రాజు, విజయనగరం పార్లమెంటు పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపిరాజు, మాడుగల నియోకజవర్గ ఇన్‌చార్జి నరసింగరావు, గంటా పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన దామోదర్



గరుగుబల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త


ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్, మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా శనివారం బొబ్బిలి వెంకట దామోదర్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరితో మమేకమై ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ప్రతినిధి నేరుడు బల్లి జనార్థనరావు, పిఏసిఎస్ సభ్యులు బత్తుల పకీరునాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రౌతు రామునాయుడు, నల్ల శ్రీరాములునాయుడు, మర్రాపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన పరదేశిమాంబ పరస

వేపాడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండలంలోని చినగుడిపాల గ్రామంలో రెండు రోజుల పాటు జరగనున్న శ్రీ పరదేశిమాంబ తీర్థ మహోత్సవం శనివారం సర్పంచ్ బోజంకి రామునాయుడు పర్యవేక్షణలో అట్టహాసంగా ప్రారంభమైంది. తెల్లవారుజాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో గ్రామ దేవత గుడి వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు, అబిషేకాలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకోవడంతో రద్దీగా మారింది. అలాగే మధ్యాహ్నం భర్తవానిపాలెం గ్రామానికి చెందిన శ్రీ రాధాకృష్ణ మహిళా కోలాటం, రాత్రి 7 గంటల నుంచి నిర్వహించిన విశాఖ వారి డ్యాన్ బేబిడ్యాన్స్ కార్యక్రమాలు ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో మొదటి రోజు జరిగిన పరస విజయవంతంగా ముగిసింది.



## బిజెపి పల్లెకి పోదాం

పార్వతీపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ తలపెట్టిన పల్లెకు పోదాం కార్యక్రమంలో ఈ తొమ్మిది సంవత్సరాలు భారతదేశానికి బిజెపి పార్టీ ఏం చేసిందో వివరిస్తూ రాబోయే కాలంలో బిజెపి భారతదేశానికి ఎందుకు అవసరమో ప్రజలకు తెలియజేయడమే ముఖ్య ఉద్దేశ్యమని నియోజకవర్గ ఇన్‌చార్జి సొండి సంజీవ్ మాస్టార్ అనానరు. శనివారం పల్లెకు పోదాం కార్యక్రమంలో నియోజకవర్గంలోని మూడు మండలాలకు క్యాలెంటర్లు కరపత్రాలు చిన్న పుస్తకాలను ఆయా మండల అధ్యక్ష, కార్యదర్శుళ ద్వారా ప్రజలకు అందిస్తూ వారితో మమేకమై బిజెపి సిద్ధాంతాలను ఆశయాలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాలబురుడి, డోకిశిల, తదితర గ్రామాలను సందర్శించి అయోధ్యలో నిర్మించిన రామమందిరాన్ని గురించి, తొమ్మిది సంవత్సరాలు బిజెపి పరిపాలన విధానాన్ని చర్చించివారి అభిప్రాయాలను సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మువ్వల శంకరరావు, బేతా నాగభూషణరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు సకాలంలో టీకా తప్పనిసరి డిఎంఒ

పార్వతీపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



పిల్లలకు పలు వ్యాధుల నుంచి టీకాలు పూర్తి రక్షణ కల్పిస్తాయని డిఎంఒ డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. మండలంలోని గ్రామాల్లో టీకా కార్యక్రమాన్ని శనివారం తనిఖీ చేశారు. పిల్లలకు వేసిన టీకాల వివరాలను రికార్డుల్లోనూ ఎంసిపి కార్డుల్లో పరిశీలించి సకాలంలో వేయడం జరుగుతున్నది లేనిదీ తేదీలను పిల్లల వయస్సు పరిశీలించారు. పిల్లలకు వేస్తునన ప్రతీ టీకా అవశ్యకతను తల్లిదండ్రులకు వివరించాలని టీకా వివరాలు అదే రోజు ఆన్‌లైన్ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లల ఆరోగ్య విషయమై అడిగి తెలుసుకున్నారు. జ్వర లక్షణాలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. అత్యవసర మందులు గ్రామాల్లో అందూటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జయలక్ష్మి, రమణమ్మ, సంద్యారాణి, ఆశా కార్యకర్తలు తదతరులు పాల్గొన్నారు.

## చిన్నపాటి భూతగాదాలకు నిండు ప్రాణం బలి

పాచిపెంట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

చిన్నపాటి భూ తగాదాలకు నిండు ప్రాణం బలైన సంఘటన మండలంలోని గడివలసలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మండలంలో పాచిపెంట పంచాయతీలో గడివలస గ్రామానికి చెందిన కోరాడ జోగేశ్వరరావు, వ్యవసాయ పనులు నిమిత్తం గ్రామానికి సమీపంలో తన పొలానికి శనివారం ఉదయం వెళ్ళాడు. జోగేశ్వరరావు పీకకు బలమైన కత్తితో కోయడంతో రక్తపు మడుగులో పొలంలో పడి ఉన్నాడు. విషయం తెలుసుకున్నారు. గ్రామస్తులు వెంటనే పోలీసులు సమాచారం ఇవ్వడంతో వెంటనే పోలీసు సంఘటన స్థలానికి వెళ్ళి మృతదేహాన్ని పరిశీలించారు. ఈ సంఘటన పై పూర్తి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ పేర్కొన్నారు. జోగేశ్వరరావు మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## బోరుబావులు ఏర్పాటుకు భూమిపూజ

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలోని మరువాడ పంచాయతీ పరిధిలో తీర ప్రాంత గ్రామాలు దిబ్బల మరువాడ, చిన్నమరువాడలలో త్రాగునీరు అందించేందుకు నూతనంగా బోరుబావులు ఏర్పాటుకు శనివారం భూమిపూజ జరిగింది. స్థానిక సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు ఆధ్వర్యంలో గ్రామపెద్దలు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న గ్రామాల్లో ముందుగా బోరుబావులు ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. రానున్న వేసవి దృష్టిలో పెట్టుకుని మంచినీటి ఇబ్బందులు రాకుండా తీర ప్రాంతాలకు సురక్షిత మంచినీరు అందే విధంగా బోర్లు వేసే భాగంలో భూమిపూజ చేశామని తెలిపారు. మరువాడ పంచాయతీలో అన్ని గ్రామాల్లో మంచినీరు సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత కార్యదర్శి సూరాడ దాసురాజు, మాజీ సర్పంచ్ మేరుగు నూకయ్య, వార్డు మెంబర్ ప్రతినిధులు బైపల్లి రాజారావు, సూరాడ పున్నయ్య, గ్రామపెద్దలు సూరాడ కృష్ణమూర్తి, చొక్కర కృష్ణ, మాజీ వైస్ ప్రెసిడెంట్ అంబటి జగ్గారావు, గ్రామపెద్దలు, మహిళలు యువకులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలి

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



సనాతన ధర్మాన్ని హిందువు అనేవారు ప్రతి ఒక్కరూ కాపాడాలని విశ్వహిందూ ధర్మ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి యోగ చంద్రశేఖరరావు అన్నారు. మండలంలోని వడ్డితాండ్రలో శని వారం ప్రారంభమైన విశ్వహిందూ పరిషత్ విజయోత్సవ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దండుగోపాలపురం శ్రీకోదండరామస్వామి ఆలయంలో జరిగి సత్సంగం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జైశ్రీరామ్ అని అంటే మన శరీరంలోని రోగాలు మాపగలడన్నారు. అయోధ్యలో నిర్మించిన బాలరాముడే మనకు సాక్షి అని ఇక మీదట ప్రతి హిందువు బంధువు ధర్మం వైపు నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. వడ్డితాండ్రలో ప్రారంభం అయిన ర్యాలీ కొత్తూరు, కోటపాడు, కాశీపురం, బృందావనం, దండుగోపాలపురం మీదుగా చెట్ల తాండ్ర వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో హరిశ్చంద్రరావు, రెట్టి పెరుమాళ్లు, చొక్కా గణపతి, పంగసత్యం, బాడాన రాజశేఖర్, గేదెల శివారెడ్డి, చంద్రశేఖర్‌పాత్రో, శ్రీనివాసరావు, లమ్మత చక్రవర్తి, పొందల రామకృష్ణ, మార్పు నాగభూషణం, సూరాడ రాజారావు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## పల్లెల్లో బీజేపీకి విశేష ఆదరణ

ఆముదాలవలస, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ పిలుపునిచ్చిన పల్లెకు పోదాం కార్యక్రమం పల్లెల్లో విశేష ఆదరణ లభిస్తుందని పార్టీ సీనియర్ నాయకులు పేడాడ సూరపునాయుడు అన్నారు. శనివారం కొర్లకోటలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చింతాడ అప్పారావు, పేడా ధర్మారావు, సంపతిరావు రామారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన తహశీల్దార్

ఆముదాలవలస, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని శనివారం ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో పోలింగ్ కేంద్రాలలో వివిధ సౌకర్యాలకు సంబంధించి ఎమ్మార్వో కె.వేణుగోపాల్ పరిశీలన చేపట్టారు. అందులో భాగంగా లక్ష్మీనగర్ ఉన్నత పాఠశాల 37, 38 పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎన్నికల సమయంలో అవసరమయ్యే సదుపాయాలపై హెచ్ఎం బొడ్డేపల్లి రామకృష్ణతో మాట్లాడారు. సమర్ధవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని అన్నారు.

## శ్రీకాకుళం జనసేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

ఆముదాలవలస, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



శ్రీకాకుళం పట్టణంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీకార్యాలయ ప్రారంభోత్సవంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్‌తో కలిసి పాల్గొన్న ఆముదాలవలస జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు. అనంతరం వారికి అభినందనలు తెలిపి శ్రీకాకుళం కే ంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం ద్వారా జిల్లా జనసేన కార్యవర్గ సభ్యులకు, పార్టీ కార్యకలాపాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

## కరాటేలో కేజీబీవీ విద్యార్థినిల సత్తా

హిరమండలం, ఫిబ్రవరి 10 ప్రభాతవార



అంతర్జాతీయ కరాటే పోటీల్లో హిరమండలం కేజీబీవీ విద్యార్థినిలుసత్తా చూపించారని ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణవేణి తెలిపారు. కృష్ణవేణి మాట్లాడుతూ యునైటెడ్ షాట్ ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 3, 4 తేదీల్లో విశాఖపట్నంలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో 7వ అంతర్జాతీయ స్థాయి కరాటే చాంపియన్ షిప్ 2024 పోటీలు జరిగాయని అన్నారు. ఈ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారని అండర్ 12 విభాగంలో టి.గునశ్రీకి బంగారు పతకం, టి.గీతశ్రీకి వెండి పతకం, అండర్ 14 విభాగంలో జి.చాందినికి కాంస్య పతకం, అండర్ 15 విభాగంలో టి.ఝాన్సీలక్ష్మీకి బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. కరాటే విద్యార్థినిలకు, కోచ్ సింహాచలంనకు ఉపాధ్యాయునిలు, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపినట్లు ఎస్.ఓ కృష్ణవేణి తెలిపారు.

## వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు నల్లేరుపై నడకే : డాక్టర్ తలే రాజేష్

రాజాం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులను రాజాం నుంచి పాయకరావుపేటకు పంపించడంతో నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ బాధ్యతలను డాక్టర్ తలే రాజేష్‌కు అప్పజెప్పడంతో అప్పటి నుంచి అలుపెరగకుండా రాత్రింబవళ్లు నాలుగు మండలాలకు సంబంధించి ప్రతి గ్రామాన గడపగడపకు వెళ్లి ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను తెలుసుకుని సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ముందుకు దూసుకుపోవడంతో ప్రజల్లో అతనిపై అపారమైన నమ్మకం ఏర్పడి గ్రాఫ్ అంతకంతకు పెరిగిపోతూ వస్తుంది. నువ్వే మాకు దిక్కు, నువ్వే మా నమ్మకం అంటూ వివిధ మండలాల నుంచి ప్రజలు తండోప తండాలుగా వైసీపీ పార్టీలోకి వలసలు పెరిగిపోతున్నాయి. ఈ విధంగా వలసలు పెరగడంతో రాజేష్ విజయం ఇక నల్లేరుపై నడకే అని విశ్లేషకులు చెప్పుకొస్తున్నారు. మునుపటి స్థానిక ఎమ్మెల్యే కంబాల జోగులు కంటే సరైన నాయకుడు వచ్చాడంటూ పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సవాల మధ్యన కేరింతలు కొడుతున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాజాం నియోజకవర్గాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్మోహన్‌రెడ్డికి బహుమతిగా అందించవల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని తెలిపారు.

## నేడు జిల్లా శ్రీశయన సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త





శ్రీకాకుళం బలగ బావాజీనగర్‌లో గల శ్రీశయన భవన్‌లో ఉదయం 10 గంటలకు జిల్లా శ్రీశయన సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం జరుగుతుందని ఈ కార్యక్రమంనకు జిల్లాలో గల శ్రీశయన సోదర సోదరీమణులు అందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పూర్వ అధ్యక్షులు మండల మన్మధరావు ఒక ప్రకటనలో కోరారు. అధ్యక్షులుగా మెండ లాల్‌బహదూర్ శాస్త్రి, ప్రధాన కార్యదర్శిగా జగదీశ్వరరావు (అబ్బు), ట్రెజరర్‌గా బంటుపల్లి కోటేశ్వరరావు, సెక్రటరీ దండాసి జ్యోతి భాస్కర్, ప్రచార కార్యదర్శిలుగా పొంగల ఈశ్వరరావు, పోలాకి చిన్నారావులు ఎన్నికయ్యారు.

## అన్నసమారాధన కార్యక్రమం చేపట్టిన ఎస్సై శ్రీనివాస్

రేగిడి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



రాజాం మండలం అంతకాపల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీవెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో శనివారం స్వామివారికి విశేష పూజాది కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు రామానుజచార్యులు ఘనంగా నిర్వహించారు. భక్తులకు తీర్ధప్రసాదాలను అందజేశారు. అనంతరం మధ్యాహ్నం రేగిడి ఎస్సై ఈ.శ్రీనివాసరావు భక్తులకు భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై శ్రీనివాస్ చేపట్టిన అన్న సమారాధన కార్యక్రమంలో స్వీకరించిన భక్తులు ఎస్సై శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు పరిహారానికి చర్యలు తీసుకోవాలంటూ ఎమ్మెల్యేకు వినతిపత్రం

కొత్తూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



అదనపు నష్టపరిహారం అందని వంశధార నిర్వాసితుల కోసం త్వరగా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరూ గూనభద్ర ఆర్అండ్ఆర్ ఆపోజిట్ కాలనీ మరియు మెట్టూరు బిట్ 2 సర్పంచ్‌లు పెదకోట సాధుబాబు యర్లంకి ధర్మారావులు స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతిని శనివారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఇరువురు సర్పంచ్‌లు ఎమ్మెల్యే రెడ్డి శాంతితో మాట్లాడుతూ అదనపు నష్టపరిహారం అందని పలువురు నిర్వాసితులు ఉన్నారని వారి సమస్యలు పట్ల చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతికి వినతిపత్రం అందించిన వారిలో పెదకోట సాధుబాబు యర్లంకి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు సీఐ, ఎస్సైల ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు

కొత్తూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వేణుగోపాల్, ఎస్సై ఎం.ఎ.అహమ్మద్‌ల ఆధ్వర్యంలో కొత్తూరు నాలుగురోడ్లు కూడలిలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని కొత్తూరు సీఐ వేణుగోపాల్ వాహనదారులకు సూచన ప్రాయంగా హెచ్చరికలు జారీ చేశారు. ఎటువంటి పత్రాలు లేకుండా వాహనాలు నడపరాదని వాహనదారులకు సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్లుపైకి వచ్చి వాహనాలు నడపరాదనాన్నరు. అలాంటి పరిస్థితులు వస్తే పిల్లల తల్లిదండ్రులపై ముందుగా చర్యలు చేపడతామన్నారు. నిబంధనలు అతిక్రమించి రోడ్లపైకి వచ్చి వాహనాలు నడిపేవారిపై పెనాల్టీలు వేశారు. కార్యక్రమంలో కొత్తూరు సిఐ ఆర్.వేణుగోపాల్, సిబ్బంది ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో కొత్తమ్మతల్లి వారి ద్వితీయ వార్షికోత్సవం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండలం కన్నేవలస గ్రామంలో కొలువై ఉన్న కొత్తమ్మతల్లి వారి ద్వితీయ వార్షికోత్సవం శని వారం ఆ పంచాయతీ మాజీ సర్పంచ్, ఆలయ ధర్మకర్త కాళ్ల గణపతిరావు, శాంతి దంపతుల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం గ్రామంలోని మహిళలంతా మేళతాళాలతో బాణసంచా కాల్పులతో ముర్రాటలతో వచ్చి అమ్మవారికి చల్ల చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పురోహితులు త్రినాధపండా మరియు సంతోష్‌కుమార్‌లతో కుంకుమపూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నసంర్పణ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కన్నేవలస, చీపుర్లపాడు, చుట్టుగుండం, బిఎల్‌పేట, చలమయ్యపేట, పాకివలస, కోటబొమ్మాళి, కొత్తపేట, చౌదరి కొత్తూరు, తదితర గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారి అన్నప్రసాదం స్వీకరించారు. అంతకు ముందు వీరంతా అమ్మవారిని దర్శించు కున్నారు. రాత్రికి భజన కార్యక్రమం నిర్వహించారు. ధర్మకర్తల దంపతుల ఆధ్వర్యంలో కార్యక్రమాలన్నీ సజావుగా జరిగాయి.

## పరిమితికి మించి ఆటోల్లో విద్యార్థులను ఎక్కించరాదు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



కోటబొమ్మాళిలోని వివిధ ప్రైవేటు పాఠశాలల్లోచ దువుతున్న విద్యార్థులకు ఆ పాఠశాలల యాజమాన్యం పరిమితికి మించి ఆటోల్లో ఎక్కించరాదని మండల విద్యాశాఖాధికారులు ఎస్.అప్పలరాజు, ఎల్.వి.ప్రతాప్‌లు తెలిపారు. శనివారం స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంతో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులు ప్రయాణిస్తున్న వాహనాల్లో వారి తల్లిదండ్రులకు కూడా అవకాశం కల్పించకూడదన్నారు. నిబంధనలు అతిక్రమించినా పాఠశాలల యాజమాన్యంపై పై అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తప్పవన్నారు.

## కిరీటం కర్ణపత్రాలు సమర్పణ





కోటబొమ్మాళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలం గుంజలోవ గ్రామంలో వెలసిన శ్రీవైభవ వెంకటేశ్వరస్వామికి కోటబొమ్మాళికి చెందిన ప్రముఖ వ్యాపారులు స్వర్గీయ సకలాభక్తుల పెంటయ్య కుటుంబ సభ్యులు శనివారం కిరీటం కర్ణపత్రాలు సమర్పించారు. వీరికి ఆ వెంకటేశ్వరస్వామి కృప ఎల్లవేళలా ఉండాలని పురోహితులు అన్నారు.

## కొత్తపేట మాజీ సర్పంచ్ ముకుందరెడ్డి మృతి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, మాజీ సర్పంచ్ ఆర్.ముకుందరెడ్డి తన స్వగృహంలో శనివారం మృతి చెందారు. ఈయన గత కొన్ని నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందారు. ఈయనకు భార్య సావిత్రమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య ఆ పంచాయతీ సర్పంచ్‌గా ప్రస్తుతం తన సేవలందిస్తున్నారు. మృతుని తండ్రి స్వర్గీయ ఆదినారాయణరెడ్డి గతంలో సర్పంచ్‌గా వ్యవహరించారు. వీరి హయాంలో కొత్తపేట పంచాయతీ అన్ని విధాలా అభివృద్ధి జరిగింది. ఈయన మృతికి సంతాపంగా వ్యాపారులు స్వచ్ఛందంగా దుఖాణాలు మూసివేశారు. ఈయన మృతి పట్ల ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, మండల ఉపాధ్యక్షులు దుక్కరోజా రామకృష్ణారెడ్డి, బోయిన నాగేశ్వరరావు, కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్ రాజుభాయ్, జెసిఎస్ మండల కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు సంతాపం తెలిపి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలిపారు.

## వైఎస్సార్ సీపీ ఆరాచకపాలన అంతమొందించడానికే శంఖారావం

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



గత ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న ఆరాచక పాలనను అంతమొందించడానికే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం పూరిస్తున్నారని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. లోకేష్ పర్యటన సందర్భంగా సురంగిరాజా మైదానంలో ఏర్పాట్లును పర్యవేక్షించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ యువగళం పాదయాత్ర నిర్వహించని నియోజకవర్గాల్లో శంఖారావం పేరుతో పర్యటన కొనసాగుతుందని అన్నారు. ఇచ్ఛాపురం ఈశాన్యం సెంటిమెంటు కావడంతో ఇక్కడ నుంచే యాత్ర ప్రారంభమవుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్‌సిక్స్ ఆరు గ్యారెంటీల పథకాలను కార్యకర్తలకు సాధికార మిత్రలకు వివరించి ప్రజలకు చేరువ చేయడమే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## ప్రతిభను వెలికి తీసిన దాసిరెడ్డి ఫౌండేషన్

### -విజేతలుగా ముగ్గురు విద్యార్థులు

బూర్జ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండలంలోని మదనాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పెద్దపేట గ్రామానికి చెందిన దాసిరెడ్డి ఫౌండేషన్ వారి సౌజన్యంతో స్వర్గీయ దాశరెడ్డి జగన్నాథనాయుడు 91వ జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్రతిభా పరీక్షను శనివారం నిర్వహించారు. ఈ ప్రతిభా పరీక్షకు పెద్దపేట మదనాపురం, కొండపేట పాఠశాలలన ఉంచి 21 మంది విద్యార్థులు హాజరయ్యారు. మదనాపురం పాఠశాల నుంచి సిద్ధార్థపాడి, పెద్దపేట నుంచి పొడుగు ఇంద్రజ, కొండపేట నుంచి బి.భువనేశ్వరి అనే విద్యార్థులు విజేతలుగా నిలిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించారు. విజేతలకు మదనాపురం హెచ్ఎంఆర్ గోపాలరావు చేతుల మీదుగా బహుమతులను అందించారు. నిర్వాహకులు దాసిరెడ్డి చిరంజీవిరావు, రాసిరెడ్డి శ్రీనివాసరావు, దాసిరెడ్డి జ్యోత్స్న మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడమే ధ్యేయంగా మా ఈ ప్రయత్నం అన్నారు. ముఖ్యంగా నిరుపేద విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారని వారిలో ఉత్తమ విద్యార్థులను గుర్తించేందుకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నామని వారు స్పష్టం చేశారు. చదువుకు పేదరికం అడ్డు రాదని ఈ ఫౌండేషన్ నిరూపించిందని ప్రధానోపాధ్యాయులు ఆర్.గోపాలరావు, పి.మౌళి, రవి, ఉదార స్వభావం గల వారని అభినందించారు. ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లోకేష్ పర్యటన విజయవంతం చేయాలి

### -శ్రేణులకు రవికుమార్ పిలుపు

ఆముదాలవలస, పిబ్రవరి 10 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు జిల్లాలో ఈ నెల 11 నుంచి 12 వరకు మూడు రోజుల పాటు జరుపనున్న శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ మాజీ విప్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణం కోసం సూపర్‌సిక్స్ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో పర్యటించనున్నారని గుర్తు చేశారు. లోకేష్‌బాబు పాల్గొన్న సభల్లో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం జనసేన పార్టీల ఆధ్వర్యంలో అధికారం చేపట్టడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. అధికారం చేపట్టిన వెంటనే మహాశక్తి కార్యక్రమం ద్వారా తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంత మంది చదివితే వారందరికీ ఏడాదికి పదిహేను వేల రూపాయలు అందించనున్నట్లు చెప్పారు. ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అందిస్తామన్నారు. దీపం కనెక్షన్ ఉన్న వారందరికీ ఏడాదికి మూడు సిలెండర్లు ఉచితంగా అందిస్తామని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రంలో నిరుద్యోగాన్ని పారదోలేందుకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఇవ్వగలం నిధి నుంచి నిరుద్యోగులకు ప్రతి నెల 3వేలు రూపాయల నిరుద్యోగ భృతి అందిస్తామని ప్రతి రైతుకు పెట్టుబడి సాయం కింద ఏటా 20వేల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు చెప్పారు. బీసీలకు రక్షణ చట్టంను తెచ్చి అన్ని విధాల అండగా ఉంటామని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రతి ఇంటికి సురక్షితమైన నీటిని అందించేందుకు ఇంటి కుళాయిలు ఏర్పాటు చేస్తామని పూర్ టు రిచ్ కార్యక్రమం ద్వారా పేదలను సంపన్నులు చేసేందుకు పి-4 కార్యక్రమం ద్వారా ఐదేళ్లలో రెట్టింపు ఆదాయం చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. వీటితో పాటు రాష్ట్రం ప్రగతిబాటలో నడిచే విధంగా టీడీపీ జనసేన ప్రభుత్వం కృషి చేస్తాయని రవికుమార్ తెలిపారు.

## జగన్‌రెడ్డి ఆరాచకాలపై లోకేష్ పూరించిన నాధమే శంఖారావం

### -మాజీ శాసనసభ్యులు, ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ పరిశీలకులు మహంతి చిన్నంనాయుడు

నరసన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మాజీ శాసనసభ్యులు, ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి వైసీపీ నాయకుల ఆరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన నాధమే శంఖారావం. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్‌రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలిపారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టీడీపీ శంఖారావం అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటించనున్నారు. ఒక్కరోజుల్లో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుంది. శంఖారావం ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా నోట్ చేస్తారు. ఇప్పటికే యువగళం పాదయాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పట్టణాల్లో నారా లోకేష్ పర్యటించారు. జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై ఆరాచక పాలనపై గొంతెత్తిత ప్రజలకు మద్ధతుగా నిలిచారు. మహంతి చిన్నంనాయుడు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా నారా లోకేష్ భరోసా ఇచ్చారు. యువగళం పాయాత్రకు ఉత్తరాంధ్రలో కొనసాగించాలనుకున్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టతో అడ్డంకులు ఎదురయ్యాయి. శంఖారావం పార్టీ కార్యకర్తలు నారా లోకేష్ వైపు మరింత చేరువయ్యేలా చేస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు నేరుగా నారా లోకేష్‌తో తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి గొద్దు చిట్టిబాబు, రాష్ట్ర వాణిజ్య కార్యదర్శి జామి వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, సీనియర్ నాయకులు బైరి భాస్కరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు, బగ్గు గోవిందరావు, చిట్టి సింహాచలం, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యవసనాలకు బానిస కావద్దు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



విద్యార్థులు చెడు వ్యవసనాలకు బానిస కావద్దని సిఐ టి.ఇమ్మాన్యుయెల్ రాజు అన్నారు. స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థల డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థుల ఫేర్‌వెల్‌డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. డిగ్రీ టీనేజ్ దశలో మొబైల్ ఫోన్ వినియోగం పట్ల వ్యసనంగా మారకూడదని, సిగరెట్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. డిగ్రీతో మంచి భవిష్యత్తు ఉంటుందని ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాల్లో స్థిరపడాలని కోరారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాన్ రెడ్డి, ప్రిన్సిపాల్ సందీప్, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.







## విండీస్ యంగ్‌స్టార్‌కు ఐపిఎల్ ఆఫర్!

**బ్రిస్బేన్:** గబ్బా వేదికగా ఆసీస్‌తోముగిసిన టెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు తీసి 27 ఏళ్ల తర్వాత ఆసీస్ గడ్డపై విండీస్‌కు విజయం అందించిన యువ కిశోర్ షెమార్‌జోసెఫ్‌కు మరో‌క్రేజీ ఆఫర్ వచినచంది. ఈ కరీబియన్ కుర్రాడికి ఐపిఎల్ 2024లో ఛాన్స్ వచినచంది. వచ్చేసీజన్‌లో కెఎల్ రాహుల్ సారథ్యంలోని లక్నో సూపర్‌జెయింట్స్‌కు ఆడుతున్నట్లు లక్నో జట్టు యాజమాన్యం ప్రకటించింది. ఇంగ్లండ్ పేసర్ మార్క్‌వుడ్ స్థానంలో షెమారును తీసుకుంది. ఇందుకుగాను ఎల్ఎస్జీ యాజమాన్యం ఆతడికి మూడు కోట్లు చెల్లించనున్నది. షెమర్‌కు ఇదే తొలి ఐపిఎల్‌కావడం గమనార్హం. షెమర్‌ను జట్టులోకి తీసుకున్న లక్నో వుడ్‌ను ఎందుకు రీప్లేస్‌చేస్తున్నారనేదిమాత్రం చెప్పలేదు. 2022 సీజన్‌లో వుడ్‌ను ఏడు కోట్లకు కొనుగోలుచేసిన లక్నో జట్టు గత సీజన్‌లోనూ ఆతడి సేవలు కోల్పోయింది. ఏడాది ఆరంభంలో కొన్ని మానయచ్‌లు ఆడిన వుడ్ తర్వాత గాయంతో ఇంగ్లండ్‌కువెళ్లిపోయాడు. గబ్బాటెస్టులో మిచెల్‌స్టార్క్‌వేసిన యార్కర్‌కు కాలికి గాయమైనా నొప్పితోనే బౌలింగ్‌చేసి కంగారూలను పడగొట్టిన షెమర్‌ప్రస్తుతం వెస్టిండీస్‌లో ఉన్నాడు. గబ్బా మ్యాచ్ తర్వాత షెమర్‌కు ఆఫర్లు క్యూకడుతున్నాయి. ఇంటర్నేషనల్ లీగ్ టి20లో ఆతడు ఢిల్లీకి ఆడుతున్నాడు. పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లోకూడా ఆతడికి ఆఫర్‌వచినచంది. వరుసలీగ్స్‌లో ఆడుతున్న షెమర్‌ఐపిఎల్‌లో ఏంమ్యాజిక్‌చేస్తాడో చూడాలి.

## సీఎస్కేతో ఎతిహాద్ ఎయిర్‌వేస్ టైఅప్




**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్‌కు కొత్త స్పాన్సర్‌సంస్థ వచ్చింది. ఎతిహాద్ ఎయిర్‌వేస్‌తో సీఎస్కే యాజమాన్యం ఒప్పందం కుదుర్చుకుంది. ఈమేరకు సీఎస్కే కెప్టెన్ ఎంఎస్‌ధోనీ ఏడోనెంబరు జెర్సీని ఫ్రాంచైజీ విడుదలచేసింది. ధోనీ ఇప్పటికే తన ప్రాక్టీస్‌ప్రారంభించాడు. గత ఏడాది సీజన్ తర్వాత మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకున్న సంగతి తెలిసిందే. ఐదుసార్లు సీఎస్కేను ఛాంపియన్‌గా నిలిపిన ధోనీ ముంబయి మాజీ కెప్టెన్ రోహిత్‌తో సమంగా నిలిచాడు. ఇప్పటికేధోనీ ప్రాక్టీస్‌నుప్రారంభించాడు. మరో నెలన్నరోజుల్లో ఐపిఎల్ 2024 కూడా ప్రారంభం కానున్నది. ఇప్పటికే వేలంప్రక్రియ అన్నీ ముగిసి జట్లతో ఆయా ఫ్రాంచైజీలు సన్నద్ధం అవుతున్నాయి.

# శ్రేయాస్ అయ్యర్‌ను వెంటాడుతున్న వైఫల్యాలు



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో మిగిలి ఉన్న మూడు టెస్ట్ మ్యాచ్‌లకు బిసిసిఐ 17 మంది సభునయలతోకూడిన జట్టునుప్రకటించింది. ఈ జట్టులో మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను చేర్చకపోవడం చర్చనీయాంశంగా మారింది. వైజాగ్ టెస్టు సందర్భంలో మళ్లీ తనకు వెన్నునొప్పి బాధపెడుతున్నదని సెలక్టర్లకు అయ్యర్‌చెప్పినట్లు వార్తలువచ్చాయి. గాయం కారణంగానే అయ్యర్‌ను సెలక్టర్లు పక్కనపెట్టారని వినిపించినా అది నిజయం కాదట. టెస్టుల్లో అయ్యర్ వరుస వైఫల్యాలతో విసిగిపోయిన సెలక్టర్లు బిసిసిఐ ఎన్నిసార్లు చెప్పినా ఆతడిలో మార్పురాకపోవడంతో ఇంగ్లతండ్‌తో మిగిలిన మూడు టెస్టులకు వేటు వేసినట్లు తెలుస్తోంది. అంతేకాక ఇదే ఫామ్ కొనసాగిస్తే ఇకపై ఇండియాకు టెస్టుల్లో ఆడటంకూడా కష్టమేనని అయ్యర్‌కు తేల్చిచెప్పినట్లు తెలిసింది. బిసిసిఐ అధికారి ఒకరు మాట్లాడుతూ ఒకవేళ అయ్యర్‌కు గాయమైతే బిసిసిఐ మెడికల్ బులిటెన్ రిలీజ్‌చేస్తుందని ఆతడి గాయంపై అప్‌డేట్ ఇస్తుందని చెప్పారు. వైఫల్యం వల్లనే అయ్యర్‌పే వేటుపడిందని ఆయన అన్నారు. ఇంగ్లండ్ టెస్టుల్లో అయ్యర్ హైదరాబాద్ మ్యాచ్‌లో ఘోరంగా విఫలం అయానయడు. గడచిన రెండుటెస్టుల్లో ఆతడి స్కోర్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇప్పటివరకూ భారత్ తరపున 14 టెస్టులు ఆడినన రశేయస్ 36.86 సగటుతో 811 పరుగులుసాధించాడు. ఇందులో ఒక్క సెంచరీ, ఐదు అర్థసెంచరీలున్నాయి. గత 13 టెస్టు ఇన్నింగ్స్‌లలో అయ్యర్‌ప్రదర్శన దారుణంగా ఉంది. అయ్యర్‌కోసం సెలక్టర్లు అజింక్యా రహానేను డ్రాప్‌చేసి పదేపదేఛాన్స్‌లిచ్చినా కెకెఆర్‌సారథి మాత్రం వాటిని వినియోగించుకోలేక పోయాడని తెలుస్తోంది.

## ఇంగ్లండ్ సిరీస్‌లోమూడు టెస్టులకు టీమిండియా



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో మిగిలిన మూడు టెస్ట్‌మ్యాచ్‌లకు బిసిసిఐ సెలక్టర్లు జట్టునుప్రకటించారు. అనుకున్నట్లుగానే విరాట్‌కోహ్లీ సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. గాయం కారణంగా రెండోటెస్టుకు దూరం అయిన కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజాలు జట్టులోకి వచ్చారు. సిరాజ్‌కూడా మిగిలిన టెస్టులకు వచ్చేసాడు. కొత్తగా ఆకాశ్‌దీప్ టెస్టుల్లోకి ఎంపికయ్యాడు. రజత్‌సర్ఫరాజ్‌ఖాన్ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. గాయం కారణంగా శ్రేయస్‌ను ఎంపికచేయలేదు. ఇషాన్‌కిషన్, మహ్మద్‌షమీని పరిగణనలోనికి తీసుకోలేదు. రెండో టెస్టు స్క్వాడ్‌లో ఉన్న ఆవేశ్‌ఖాన్, సౌరభ్‌కుమార్‌ను సెలెక్టర్లు పక్కనపెట్టారు. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇపుడు భారత్ ఇంగ్లండ్‌లు సమంగా ఉన్నాయి. వ్యక్తిగత కారణాలతో టెస్టుసిరీస్‌కు దూరం అయిన కోహ్లీనిర్ణయాన్ని గౌరవిసానతమని బిసిసిఐ ప్రకటించింది. కెఎల్‌రాహుల్, జడేజాలపరంగా తొందరపాటు నిర్ణయాలు తీసుకోలేమని అన్నారు. మూడో టెస్టునాటికి ఫిట్‌నెస్ క్లియరెన్స్ వస్తేనే ఇద్దరిని తుదిజట్టులోఆడించే ఛాన్స్ ఉంటుందని తెలిపింది. బిసిసిఐ వైద్యబృందం నివేదికలు రావాలని చెప్పింది. మూడోటెస్ట్‌మ్యాచ్ రాజ్‌కోట్ వేదికగా 15నుంచి ప్రారంభం అవుతుంది. నాలుగో టెస్టు ఫినరబవరి 23నుంచి రాంచీలెఓ జరగుతుంది. ఐదోమ్యాచ్ మార్చి ఏడున ధర్మశాలలో మొదలవుతుంది. ఇక జట్టుపరంగాచూస్తే కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, వైస్‌గా జస్‌ప్రీత్‌బుమ్రా, యశస్విజైస్వాల్, శుభమన్‌గిల్, కెఎల్‌రాహుల్, రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్ జురేల్, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, సిరాజ్, ముకేష్‌కుమార్, ఆకాశ్‌దీప్‌లుంటారు.




## యశస్వితోనే ఇంగ్లండ్‌కు డేంజర్

### మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్

**న్యూఢిల్లీ:** భారతయువ ఓపెనర్ యశస్విజైస్వాల్‌పై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్‌మైఖేల్ వాన్‌ప్రశంసలు కురిపించాడు. భారత్‌లోజరుగుతున్న టెస్టు సిరీస్‌లో ఇంగ్లండ్‌కు జైస్వాల్‌నుంచేప్రమాదం పొంచి ఉందని అన్నాడు. గత ఏడాది ఐపిఎల్ సందర్భంగా ఆతడితో మాట్లాడిన విషయాలు గుర్తుచేసుకున్నాడు. యశస్వితో ఇంగ్లండ్‌కు సమస్య అని చెపుతాను ఆతడినినేను ముంబయిలో కలిసిన మరుసటిరోజు ఐపిఎల్‌లో సెంచరీ సాధించాడు. అద్భుతమైన ఆటగాడు. ప్రపంచంలో అత్యుత్తమ జట్టుపై ఇపుడు డబుల్ సెంచరీ సాధించాడు అని వాన్ అన్నాడు. గత ఏడాది వెస్టిండీస్ గడ్డపై అరంగేట్రమ్యాచ్‌లోసెంచరీ సాధించిన జైస్వాల్ భారత్‌లోనూ అదేజోరు కొనసాగించాడు. ఈనెల 3న జరిగిన రెండో టెస్టులో డబుల్‌సెంచరీచేసి ఈఫీట్‌సాధించిన మూడో అతిచిన్న వయసున్న భారతీయుడిగా నిలిచాడు. బానయటర్లు అందరూ విఫలం అయినా ఇంగ్లండ్ బౌలర్లను తట్టుకుని జైస్వాల్ 19 ఫోర్లు, ఏడు సిక్సర్లతో 209 పరుగులుచేసాడు. మొదటి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లోనూ 80 పరుగులుచేసిన జైస్వాల్ నాలుగు ఇన్నింగ్స్‌లోకలిపి 80 సగటుతో 321 పరుగులుసాధించాడు.

### భారత్ వేదికగా నిర్వహణకు

## ప్రత్యేక కారణాలేమీ లేవు

### విమర్శలకు చెక్‌పెట్టిన బిసిసిఐ మాజీ బాస్

**న్యూఢిల్లీ:** అండర్19 ప్రపంచకప్‌ను భారత్ వేదికగా నిర్వహించకపోవడానికిప్రత్యేక కారణాలు ఏమీ లేవని, ఇతర మెగా టోర్నీలన్నీ ఇక్కడ జరిగాయని, నాలుగేళ్లకోసారి వచ్చే సీనియర్ వరల్డ్‌కప్‌లకంటే అండర్19 కప్ జరగకపోతే నష్టమేమిటన్నది అంతుబట్టడంలేదని మాజీ బిసిసిఐచీఫ్ సౌరభ్ గంగూలీ అన్నాడు. మనదేశం కాకపోతే వేరేదేశాలకు నిర్వహించే ఛాన్స్ వస్తోందని, అపుడు క్రికెట్ విస్తరించేందుకు వీలుంటుందని, చాలా మంది ఈటోర్నీని నిర్వహించడం వల్ల బిసిసిఐకి ఆదాయం రాదనే కోణంలో విమర్శలుచేస్తున్నారని, సీనియర్‌జట్లు పాల్గొనే వరల్డ్‌కప్‌లవల్లకూడా కొన్నిసార్లు ఆదాయం ఉండదని, ఆలాగని నిర్వహించకుండా ఉండలేదని గుర్తుచేసారు. భవిష్యత్తులో తప్పకుండా అండర్19 ప్రపంచకప్ భారత్‌లోజరుగుతుందని భావిస్తున్నట్లు గంగూలీ చెప్పాడు. ప్రస్తుతం బెనోనిలో జరుగుతున్న అండర్19 ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య దక్షిణాఫ్రికాలోని బెనోని వేదికగా మ్యాచ్ జరుగుతుంది. అండర్19లో భారత్‌ఇప్పటివరకూ ఐదుసార్లు విజేతగా వచ్చింది. మహ్మద్‌కైఫ్ నాయకత్వంలో 2000వ ఎడిషన్ చాంపియన్‌గా వచ్చింది. 2008లో విరాట్‌కోహ్లీ, 2012లో ఉన్ముక్త్‌చంద్, 2018లో పృథ్వీషా, 2022లో యశ్‌ధుల్‌భారత్‌కు కప్ అందించారు. ఇపుడు డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన టీమిండియా ఫైనల్‌కు చేరింది.

# వాణిజ్యం

## యేడాదిలో 60 కంపెనీలకు రెట్టింపయిన నికరలాభాలు

### ఆర్థిక స్థిరత్వంతో 'బై' రేటింగ్ ఇచ్చిన ఈక్విటీస్

**ముంబై, ఫిబ్రవరి 10:** స్టాక్ ఎక్ఛేంజీల్లో జాబితా అయిన కనీసం 60సంస్థలు వరుసగా నాలుగు త్రైమాసికాల పాటు లాభాలను పెంచుకోగలిగాయి. మూడో త్రైమాసికంలో కూడా ఈ కంపెనీల లాభాలు ఆశాజనకంగా మెరుగయ్యాయి. విభిన్న రంగాలు అంటే ఫైనాన్స్, రైల్వేలు, ఐటి రంగాలకు చెందిన కంపెనీలు ఈజాబితాలో అధికలాభాలు పొందినవాటిలో ఉన్నాయి. దీనితో మార్కెట్‌నిపుణులు జొమాటో, టిటాఘర్ రైల్, ఐసిఐసిఐబ్యాంకు వంటి షేర్ల పట్ల సానుకూలంగా ఉన్నారు. డిసెంబరు త్రైమాసికం ఈ ఏడాదిలో ఈ కంపెనీలకు మంచి లాభాలను తీసుకువచ్చింది. అందువల్లనే ఈ 60 కంపెనీల లాభాలు భారీస్థాయిలో నమోదయినట్లు ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు. ఫైనాన్స్, ఆయిల్ అండ్ గ్యాస్, రైల్వేలు, ఐటి, ఫార్మా, సిమెంట్, ఫుడ్ డెలివరీ, టెక్స్‌టైల్స్ రంగాలకు చెందిన షేర్లు వేగంగా పెరుగుతూ వచ్చాయి. ఈ జాబితాలో ఐసిఐసిఐబ్యాంకు మరింత దూసుకు పోతోంది. కంపెనీ నికరలాభాలు 11,052.60 కోట్లుగా నమోదయ్యాయి. ప్రైవేటురంగంలోని ఈ బ్యాంకు అంతకుముందు త్రైమాసికంలో 10,896.13కోట్లుగా నమోదుచేసింది. అదే గత ఏడాది ఇదే త్రైమాసికంలో 8792 కోట్లుగా ఆర్జించింది. జులియస్‌బేర్ ఈక్విటీరీసెర్చి కంపెనీ ఐసిఐసిఐబ్యాంకు లాభాలు ఆర్థిక పరిపుష్టి దృష్ట్యా టార్గెట్‌ప్రైస్‌ను 1240గా నిర్ణయించింది. అంతకు ముందు 1180 మాత్రమే ఉంది. బ్యాంకు నిరంతరం ఆర్థికపరిపుష్టితో కొనసాగుతున్నట్లు జులియస్ ఈక్విటీ అంచనావేసింది. ఇక బజాజ్ ఫైనాన్స్, యూనియన్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, బజాజ్ హోల్డింగ్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్, ఐడిబిఐబ్యాంకు, బ్యాంక్‌ఆఫ్‌మహారాష్ట్ర, ఎల్‌అండ్‌టిఫైనాన్స్ హోల్డింగ్స్, మణప్పురం ఫైనాన్స్, ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్, కరూర్ వైశ్యాబ్యాంకు, ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్, ఈక్విటాస్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు, ఆప్టస్ వాల్యూ హౌసింగ్‌ఫైనాన్స్ ఇండియా సంస్థలు నికరలాభాల్లో పెరుగుదలను నమోదుచేసాయి. ఇవన్నీ కూడా గత నాలుగు త్రైమాసికాలుగా లాభాల్లోనే కొనసాగుతున్నాయి. ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్ మూడో త్రైమాసికంలో నిర్వహణ పనితీరు ఆరోగ్యకరంగా ఉంది. ఇతర కంపెనీలతో పోలిస్తే కంపెనీ ఆర్థికస్థిరత్వంతో ఉందని, రిటర్నుల తీరు కూడా మరింతగా మెరుగుపడిందని సిస్టెమాటిక్స్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ అంచనావేసింది. ఫైవ్‌స్టార్ బిజినెస్ సుమారుగా 44శాతం వార్షికవృద్ధిని నమోదుచేస్తూ నికరలాభం 216.76కోట్లు ఆర్జించింది. అలాగే ఎల్‌అండ్‌టి మైండ్‌ట్రీ కూడా స్థిరమైన వృద్ధితో ఉంది. రెల్‌అండ్‌టి టెక్నాలజీ సర్వీసెస్, కెపిఐటి టెక్నాలజీస్‌కు సమాంతరంగా వృద్ధి నమోదుచేస్తోంది. నికర లాభాలు 1168.90కోట్లుగా మూడవత్రైమాసికంలో ఆర్జించింది. ఇక హెల్త్ కేర్ రంగంలో లూపిన్, ఫైనాన్స్ పరంగా ఐఐఎఫ్‌ఎల్‌ఫైనాన్స్, జెకెసిమెంట్, బిర్లా సాఫ్ట్, పిసిబిఎల్, జొమాటో, స్పందనస్ఫూర్తి ఫైనాన్షియల్, ఫ్యూజన్ మైక్రో ఫైనాన్స్, హిమాద్రి స్పెషాలిటీ కెమికల్, ఎలెకాన్ ఇంజినీరింగ్‌కంపెనీ, కంప్యూటర్ ఏజ్‌మేనేజ్‌మెంట్ సేవలు, యాక్షన్ కన్‌స్ట్రక్షన్‌ఎక్విప్‌మెంట్‌కంపెనీ, సిఎంఎస్ ఇన్ఫోసిస్టమ్స్, వంటివి చెప్పుకోదగిన వృద్ధితో పని చేస్తున్నాయి.



## చిప్‌ల కోసం 7 లక్షల కోట్ల నిధుల వేట

**వాషింగ్టన్, ఫిబ్రవరి 10:** గ్లోబల్ సెమీ కండక్టర్ పరిశ్రమను పునర్నిర్మించడానికి ఓపెన్‌ఏఐ చీఫ్ సామ్ ఆల్ట్‌మాన్ లక్షల కోట్ల డాలర్ల నిధులను సేకరించే పనిలో ఉన్నారు. దీని కోసం తాజాగా యుఎఇ ప్రభుత్వం, ఇతర పెట్టుబడిదారులతో చర్చలు జరిపినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా విస్తరిస్తుంది. దీనికి ప్రధానంగా చిప్‌ల కొరత ఎక్కువగా ఉంది. చాట్‌జిపిటి వంటి పెద్ద భాషా మోడల్‌లకు శక్తినిచ్చే ఖరీదైన కంప్యూటర్ చిప్‌ల తయారీకి ఓపెన్‌ఏఐ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే చిప్‌ల కొరత వల్ల చాలా దేశాల్లో కంపెనీలు తమ ఉత్పత్తులను నెమ్మదిగా డెలివరీ చేస్తున్నాయి. ఏఐ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇంకా ఎక్కువ వేగవంతమైన చిప్‌ల తయారీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో చిప్‌ల కొరత ముఖ్యమైనది. అందుకే ఈ సమస్యను పరిష్కరించడానికి ఓపెన్‌ఏఐ చీఫ్ కొత్త ప్రాజెక్ట్‌ను చేపట్టాలని చూస్తున్నారు. నివేదికల ప్రకారం, ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం దాదాపు 7 లక్షల కోట్ల డాలర్ల వరకు ఉండవచ్చు. ఇది ప్రపంచంలోని రెండు అతిపెద్ద కంపెనీలు ఆపిల్, మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ కంటే దాదాపు లక్షల కోట్ల డాలర్లు ఎక్కువ. ప్రపంచ చిప్ పరిశ్రమలో ప్రస్తుతం తైవాన్ సెమీకండక్టర్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ, యుఎస్-ఆధారిత నివేదియాతో సహా కొన్ని సంస్థలు సెమీకండక్టర్ తయారీలో ప్రధానంగా ఉన్నాయి. ఆల్ట్‌మాన్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన సీనియర్ ప్రభుత్వ అధికారులతో పాటు సాఫ్ట్‌బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ మసయోషి సన్, టిఎస్ఎంసి ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినట్లు వెల్లడైంది. ఒకవేళ అతని చర్చలు ఫలించి ఆయన ప్రాజెక్ట్ కోసం నిధులు సమకూరినట్లయితే సెమీకండక్టర్ పరిశ్రమ తిరిగి పుంజు కునే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.



## 12 నుంచి గోల్డ్ బాండ్స్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** దేశీయంగా ఎంతో ఆదరణ చూరగొన్న పసిడి బాండ్లు మరోసారి సబ్‌స్క్రిప్షన్‌కు రానున్నాయి. ఫిబ్రవరి 12 సోమవారం నుంచి 16వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సబ్‌స్క్రిప్షన్ అందుబాటులో ఉంటుంది. ఒక్కో



గ్రాము ధరను రూ.6,263గా ఆర్‌బిఐ నిర్ణయించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వస్తున్న నాలుగో సిరీస్ ఇది. ఈయేడాది జూన్, సెప్టెంబర్, డిసెంబర్‌లో మూడు విడతలుగా బాండ్లను విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే వారికి గ్రాముకు రూ.50 డిస్కౌంట్ ఇస్తారు. అంటే ఒక్కో గ్రాము రూ.6,213కే లభిస్తుంది. దేశంలో బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో 2015నవంబర్‌లో ఈపథకాన్ని తీసుకొచ్చారు. సబ్‌స్క్రిప్షన్ ముందు వారం చివరి మూడు పనిదినాల్లో 999 స్వచ్ఛత కలిగిన బంగారా నికి ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ నిర్ణయించిన సగటు ధర ఆధారంగా గ్రామురేటును నిర్ణయిస్తారు. కనీసం ఒకగ్రాము ఒకయూనిట్ కింద కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుం బాలు గరిష్ఠంగా 4 కేజీల వరకు కొనుగోలు చేయొచ్చు. ట్రస్టులైతే 20కేజీల వరకు కొనొచ్చు. ఈ బాండ్ పీరియడ్ 8 యేళ్లు. గడువు ముగిశాక అప్పటి ధరను చెల్లిస్తారు. ఐదేళ్ల తర్వాత కావాలంటే వైదొలగవచ్చు. భౌతికబంగారం కొనుగోలుకు ఉన్న కెవైసి నిబంధనలే దీనికీ వర్తిస్తాయి. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, పోస్టాఫీసు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గుర్తింపుపొందిన స్టాక్ ఎక్ఛేంజీల ద్వారా ఎస్‌జిబి కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీనిపైవడ్డీ ఇష్యూతేదీ నుంచి ప్రారంభమవుతుంది. బాండ్ నామమాత్రపు విలువపైసంవత్సరానికి 2.50శాతం ఫిక్స్‌డ్ రేటుతో అర్థ సంవత్సరానికి ఒకసారి వడ్డీ చెల్లిస్తారు. బాండ్ల కాలవ్యవధి 8 యేళ్లు.

## ఎంఆర్‌ఎఫ్ లాభం 191శాతం జంప్

**ముంబై, ఫిబ్రవరి 10:** చెన్నై ప్రధాన కేంద్రంగా ఉన్నటువంటి ప్రముఖ టైర్ల తయారీ కంపెనీ ఎంఆర్‌ఎఫ్ లిమిటెడ్ తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ అక్టోబర్-డిసెంబరు 2023 త్రైమాసికంలో పన్ను తర్వాత లాభం రూ.509.71 కోట్లుగా ఉందని పేర్కొంది. ఇది గత యేడాది ఇదే త్రైమాసికంలో రూ.174.83 కోట్ల లాభాన్ని నమోదు చేయగా, ప్రస్తుతం ఇది 191 శాతంత పెరగడం విశేషం. అలాగే సమీక్ష కాలంలో కార్యకలాపాల ద్వారా మొత్తం ఆదాయం రూ.6,240.08 కోట్లకు పెరగ్గా, ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రూ.5,715.91 కోట్లకు చేరుకుం ది.




సమావేశ మైన కంపెనీ డైరెక్టర్ల బోర్డు మార్చి 31, 2024తో ముగిసే ఆర్థిక సంవత్సరానికి ఈక్విటీ షేర్‌కు రూ.3 చొప్పున రెండవ మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. రికార్డు తేదీని ఫిబ్రవరి 21, 2024గా నిర్ణయించారు. డివిడెండ్ చెల్లింపు మార్చి4, 2024 లేదా ఆ తర్వాత ఉంటుంది.

## భారీగా క్షీణించిన విప్రో మార్జిన్స్..

### వందలాది మందికి లేఆఫ్స్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** దేశీయ టెక్ ఇండస్ట్రీలో మరోసారి కలవరం మొదలైంది. విదేశాల్లోని క్లయింట్స్ ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తుండడం మన కంపెనీల వృద్ధికి విఘాతంగా మారింది. దీంతో మార్జిన్స్ పెంచుకునేందుకు ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించక తప్పని పరిస్థితి ఏర్పడింది. తాజాగా ప్రముఖ దిగ్గజ ప్లేయర్ విప్రో సిబ్బందికి ఉద్వాసన పలికేదిశగా అడుగులు వేస్తోంది. దాదాపు 245 బిలియన్ డాలర్ల విలువైన భారతీయ ఐటి పరిశ్రమలో తొలగింపుల సీజన్ ప్రారంభమైనట్లు కొన్ని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఐటి మేజర్ విప్రో వందలాదిమంది ఉద్యోగులను ఇంటికి పంపించాలని చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. మార్జిన్ లను మెరుగుపరుచుకోవాలని చూస్తున్నందున ఆన్‌సైట్‌లో పనిచేస్తున్న మిడ్-లెవల్ సిబ్బందిపై ఈ నిర్ణయం ప్రభావం ఎక్కువగా ఉండనున్నట్లు తెలిసింది. విశ్లేషణల ప్రకారం విప్రో ఆఫ్‌షోర్, ఆన్‌సైట్ నిష్పత్తి దాదాపు 80:20గా ఉంది. ఆదాయం విషయానికి వస్తే విభజన 55:45గా చెప్పుకోవచ్చు. స్థానిక ఉద్యోగుల తో పోలిస్తే ఆన్‌సైట్ సిబ్బంది జీతం ఖర్చులు గణనీయం గా ఎక్కువగా ఉంటాయి. తద్వారా వారిని తొలగించి ఖర్చులు మిగుల్చుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. మారుతున్న మార్కెట్ వాతావరణానికి అనుగుణంగా తమ వ్యాపారాన్ని, ప్రతిభను సమం చేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. దేశంలోని నాలుగు అతి పెద్ద ఐటి సంస్థల్లో విప్రో అతి తక్కువ మార్జిన్ ను కలిగి ఉంది. డిసెంబర్ త్రైమాసికంలో కేవలం ఇది 16శాతంగా నమోదైంది. టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్ కంటే తక్కువగా ఉంది. గతేడాదిగా డిమాండ్ తగ్గుముఖం పట్టడంతో ఐటి కంపెనీలు తీవ్ర




ఒత్తిడికి గురవుతున్నా యి. ఇదే ధోరణి కొనసాగితే ఖర్చులను మేనేజ్‌చేసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.